
# మన్యప్రాంత చైతన్యయాత్ర

## మన్యప్రజల ప్రత్యేక సంచిక - 1

1991 ఫిబ్రవరి 14 నుండి ప్రారంభమై విజయనగరం, శ్రీకాకుళం, కోరాపుట్, విశాఖ, తూర్పు గోదావరి, ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాలలో స్వచ్ఛంద సంస్థల పాదయాత్ర. ఏప్రిల్ 6న పశ్చిమ గోదావరి పోలవరంతో ముగుస్తుంది.



# పాల్గొనే స్వచ్ఛంద సంస్థలు

శ్రీకాకుళం జిల్లా :

సామాజిక వికాస కేంద్రం - పారవకోట, కాంప్రహెన్సివ్ సోషల్ సర్వీస్ సొసైటి-పాతపట్నం, గిరిజన సేవా సంస్థ-మానాపురం, జనచేతన-గొంది, BREDS - దిమిలి, పూర్ పీపుల్స్ సర్వీస్ సొసైటి-కాట్రగడ్డ, ఆర్టిక్ - కొత్తూరు, WORLD - నేరడి, గ్రామీణ పునర్నిర్మాణ సంస్థ - టెక్కలి.

విజయనగరం జిల్లా :

కమ్యూనిటి డెవలప్‌మెంట్ సెంటర్ - రామభద్రపురం, SETAD - విజయనగరం.

విశాఖ జిల్లా :

వికాస నికేతన్ - పెదబయలు, విశాఖ జిల్లా నవ నిర్మాణ సమితి - నర్సీపట్నం, చైతన్య స్రవంతి - గూడెం, వికాస - చోడవరం, శారదావాలీ డెవలప్‌మెంట్ సొసైటి - తుమ్మపాల, ORRC (ఆర్క్)- యలమంచిలి, సెంటర్ ఫర్ ప్రొఫెషనల్ సోషల్ వర్కర్స్ - విశాఖ, సంఘమిత్ర సోషల్ సర్వీస్ సొసైటి - పాడేరు, దేవరపల్లి S P W D ప్రొటెక్షన్ ఆఫ్ వేస్ట్‌లాండ్ సొసైటి - ఉపాబాల, విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటి - గోపాలపట్నం, శ్రీవిద్యా ట్రస్టు - దేవీపురం, త్రివేణి యువజన సంఘం - రోలుగుంట.

తూర్పుగోదావరి: శక్తి-రంపచోడవరం; లయ. గిరిజనదీపిక-అడ్డతీగల. సమత - పెదమల్లాపురం, ఖమ్మం; గిరిజనప్రజల సంఘం-పట్టి; గిరిజనసేవ సంక్షేమ సంఘం-చింతూరు; చూడ్డు-పంద్రుగొండ; వ్యవసాయ సంస్థ సంఘం శ్రీరామగిరి; పశ్చిమగోదావరి: ఏకలవ్య-జంగారెడ్డిగూడెం

కోరాపుట్ WIDA - పిమిలిగూడ. ప్రకృతి - కోరాపుట్ FARR

ఇంకా ఇవిపై సంస్థలు అన్నిజిల్లాల జాతీయ సేవాపథకాల కార్యకర్తలు.

సంచిక ప్రచురణ : శక్తి

రంపచోడవరం **533 288**

# ఇందులో

పేజీ నెం.


1. గిరిజన ప్రాంతాల్లో అడవుల పెంపకం నిర్వహణ 1
2. కట్టెలు కొట్టేవారు ప్రణాళికల్లో మొదటి లబ్ధిదారు కావాలి 9
3. మన్యాన్ని పంట కలపకండి 12
4. పశ్చిమ గోదావరి ప్రాంతాల్లోకి గిరిజనుల వలస 18
5. అడవిలో అభివృద్ధిచెందే మండల కేంద్రం మారేడుమిల్లి 27
6. అడవుల అన్యాక్రాంతం 32
7. అటవీ సంరక్షణ (చట్టం) ఒక అనాధ 38
8. దగాపడ్డ తమ్ముళ్ళు రైవాడ నిర్వాసితులు 48
9. అడవి రిజర్వుగా చేసిన రోజుల్లో గిరిజనుల అనుభవాలు 55
10. పరిశ్రమల ముడిసరుకు సరఫరాకు అటవీశాఖ 58
11. ఆంధ్రప్రదేశ్‌లో కొండపోడు చేసే జాతుల సమస్యలు 61
12. విశాఖ నగరం పెరుగుతోంది కాని గ్రామాల పరిస్థితి ఎలా బాగౌతుంది 66
13. భద్రాచలం రెవిన్యూ భూముల వివరాలు 70
14. గోదావరి ప్లైవుడ్ ఫ్యాక్టరీపై గిరిజనుల పోరాటం 74
15. మామిడి నరుకుట ఆపొద్దు, మా పొట్టలు కొట్టొద్దు 78
16. మామిళ్ళు కొట్టొద్దు 83
17. చెక్ డామ్ — చైతన్య స్రవంతి 85
18. పోడు వ్యవసాయదారుల పునరావాసంలో గిరిజనుల అనుభవాలు, ఖమ్మం జిల్లా 87
19. ఈ నిర్వాసితుల గతి ఏమౌతుంది ? 90
20. వస్తు మార్పిడి నుండి — క్రెడిట్ కార్డుదాకా 91
21. మామిళ్ళ విషయంలో [illegible]టాడని ప్ర[illegible]వం 99
22. ఒరిస్సా గిరిజనుల [illegible] స్థానిక గిరిజనుల అనుభవాలు 101

పేజీ నెం.


23. చెరకు తోటల కోసం గిరిజనుల తరిమి వేసిన అటవీశాఖ ప్రతాపం 103

24. భూమి తగవుల్లో మడత పేచీలు 110

25. హక్కులు కోల్పోతున్న గిరిజనులు 114

26. జల విద్యుత్ పథకాలు పర్యావరణానికి తెస్తున్న ప్రమాదాలు 122

27. మారుతున్న సమాజం అడిగే ప్రశ్నలు 126

28. గిరిజనులను చీలదీస్తున్న మండలాలు 134

29. అవినీతిపై జనచేతన పోరాటం 138

30. ఒరిస్సా రాష్ట్రంలో క్షీణిస్తున్న అడవి 141

31. వదులుతున్న కాలుష్యం - పెరుగుతున్న పూడిక 142

32. ఒక కొండను తవ్వడం - ఒక జాతిని సమాధి చెయ్యటం 143

33. విశాఖ జిల్లా చింతపల్లి అడవులలో అల్యూమినా ఫ్యాక్టరీ ప్రతిపాదనలు 149

34. సాగరాల శ్రీకాకుళంలో త్రాగు నీటికి కటకట 153

35. కమ్ముతున్న ఎడారులు — ముంచుకొస్తున్న వరదలు 157

36. విజయనగరం జిల్లా షెడ్యూల్డు గ్రామాల్లో భూమి వివరాలు 159

# గిరిజన ప్రాంతాలలో అడవుల పెంపకం - నిర్వహణ

డా॥ శ్రీ బి. డి. శర్మ
కమీషనర్ ; షెడ్యూల్డు జాతులు మరియు
షెడ్యూల్డు తెగలు, భారత ప్రభుత్వము,

అడవి అంటే చెట్లు, పొదలు, గడ్డి, వాటిని ఆశ్రయించి బతికే పెద్ద చిన్న జంతువులు, వాటిమధ్య సంబంధాలు, చావు పుట్టుకలు వగైరా. కాని ప్రభుత్వం దృష్టిలో చెట్లు వుండవచ్చు, లేకపోవచ్చు అటవీశాఖ ఆధీనంలో ఉన్న భూమి అంతా అడవి కిందనే లెక్క. చాలా చోట్ల రిజర్వ్ అడవులు, లేక రక్షిత (Protected) అడవులలో చెట్లు లేవు. అలాగే రిజర్వ్‌కాని భూములలో సహజంగా చక్కని అడవి పెరిగినప్పటికీ, అటవీశాఖకు పట్టదు. అటువంటి అడవి ఎవరో ఒకరి స్వంతానికి కాక గ్రామ ప్రజలకు ఉమ్మడి ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూన్నప్పటికీ, దాన్ని అటవీశాఖ పట్టించుకోదు. హిమాలయ పర్వతాల పశ్చిమ భాగంలో ఒక గ్రామంలో ప్రజలు, మొక్క మోడులేని ఒక పరభూమిలో, మొక్కలు నాటుకున్నారు. మూడు ఏండ్ల తరువాత అటవీశాఖ అది రిజర్వ్ అడవిలోని ఆక్రమణలుగా భావించి ఆ మొక్కలు నరికేశారు. కొంతకాలం పోయాక ఆ భూమి గ్రామస్తులు తమదేనంటారేమోనని అటవీశాఖ వారి భయం.

ఇంత వివరంగా చెప్పడం ఎందుకంటే రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో అటవీ భూములపై యాజమాన్యం, దానిలో చెట్లు దీని మీద గందరగోళం తగ్గాలి. ఈ రెండు వేర్వేరు విషయా

బగా పరిశీలించాలి. ముందు అటవీ భూములంతటా చెట్లు కలిగి ఉండడం, ఆ విధంగా పర్యావరణం క్షీణించడాన్ని అరికట్టడం ఈ సమస్యను ముందు మనం ఎదుర్కోవాలి. ఈ చెట్లు ప్రభుత్వము (అటవీ శాఖ) కాంట్రాక్టరు ఎవరు అనుభవించాలి అనేది తరువాత ప్రశ్న. దానిమీద హక్కు ఎవరిది, లాభం ఎవరిదీ, అని తర్జనభర్జన పడడానికి ముందు అసలు అక్కడ చెట్లుండాలి కదా.

మనుష్యులు-అడవులు :-

మొదట అడవులున్నాయి. క్రమంగా జనాభా పెరిగింది. కేవలం ఆహారం సేకరించుకుంటూ బతికేరోజుల్లో ఒక కి॥మీ॥ భూమిలో ఫలసాయం ఒక మనిషికి సరిపోయేది. ఈ పద్ధతిలో కేవలం పండ్లు, దుంపలు, జంతువులను మాత్రమే పరిమితంగా ఉపయోగించుకునేవాడు. అడవి అలాగే ఉండేది. తరువాత కొన్నింటిని పెంపుడు జంతువులుగా మచ్చికచేయడం, కొన్ని మొక్కలను శ్రద్ధగా పెంచడం క్రమంగా అలవాటైంది. అక్కడినుండి "పోడు" వ్యవసాయం మొదలు పెట్టారు. పోడు వ్యవసాయం ద్వారా 5-10 ఎకరాల భూమిలో ఒక మనిషి బతకగలిగేవాడు. ప్రకృతి వనరులను ఉపయోగించుకోవడంతో పోడు వ్యవసాయం మేలైన పద్ధతిగా అప్పట్లో భావించారు. పల్లెల్లో నాగలి వ్యవసాయం మూడవ దశ. ఈ పద్ధతిలో ఒక కుటుంబానికి ఒక ఎకరం నేల సరిపోతుంది.

ఈ మూడవ తరగతికి చెందిన వ్యవసాయం లేదా పారిశ్రామిక దశలో పర్యావరణ సమస్యలు మొదలైనాయి. అడవులకు బయట సమాజాలన్నీ ఈ విధంగానే జీవిస్తున్నాయి. ఇప్పుడు అడవులలో నివసించే జాతులుకూడా భూమి విలువ తెలుసుకుని అందరిలాగే ముందుకు పోదామనుకుంటున్నాయి. ఇవేళ వారంతా ఒక న్యాయ

బద్ధమైన ప్రశ్న అడుగుతున్నారు. మిగతా జాతులు, వారి తాత తండ్రులు, తమ అభివృద్ధికోసం తమ చుట్టూఉన్న అడవులను నరికి వేసుకున్నారు. బయలుచేసుకుని భూములుగా మార్చుకున్నారు. అంత స్తులకొద్దీ మేడలు కట్టుకున్నారు. ఇప్పుడు వారికి అడవుల విలువ తెలి సింది. అడవులగూర్చి చాలా ఆందోళన పడుతున్నారు. గిరిజనులను విమర్శిస్తున్నారు. వారు అడవి నరకకూడదు అంటున్నారు.

మధ్యప్రదేశ్‌లో నేను గిరిజన సంక్షేమశాఖ కమీషనర్‌గా ఉన్నప్పుడు, గిరిజన శాసన సభ్యుల సలహాసంఘంలో ఒక సభ్యురాలు శ్రీమతి జగబాదేవి ఈ ధోరణిని చాలా తీవ్రంగా విమర్శించింది.

ఆ సమావేశంలో సభ్యులు నేను ఇతర అధికారులు కుర్చీలలో కూర్చుని ఉన్నాం. ఆ బల్లలను కుర్చీలను చూపిస్తూ, శ్రీమతి జగబా దేవి, మీరు మీ ఆఫీసులు, ఈ కుర్చీలు బల్లలు-పెద్ద పెద్ద బంగళాలు సీటికోసం కావలసిన కలపకోసం మీరు అడవులు రిజర్వ్ చేస్తున్నారు. మీకు కావలసిన ధాన్యం ఎక్కడో వరి పొలాలనుండి వస్తుంది. కాని మేం ఆకలితో చస్తున్నాం. మేం ఆహారపు గింజల పండించుకోడానికి భూమి కావాలి. మీకు కలప, లేదా మాకు తిండి, ఏది ముఖ్యమో తేల్చండి అని జగబాదేవి గర్జించింది. ఈ ప్రశ్నలకు ఇంతవరకు సమా ధానం చెప్పలేకపోయాం. అడవులలో మిగిలిపోయిన మన గిరిజనుల ఈ సమస్యలను మనం వివేకంతో అర్థంచేసుకోవాలి.

అడవి ఎవరిది ?

ఈ తరుణంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు కొంతవరకు మనకు ఆదుకుంటాయి. గిరిజనులు అనుకున్నట్లు తిండిగింజల కోసం అడవులన్నింటిని మనం వ్యవసాయ భూములుగా మార్చనక్కర లేదు. అలాగే అడవులన్నీ ప్రభుత్వం పెత్తనంలోనే ఉండాలనే వాదననీ

మనం అంగీకరించనక్కరలేదు. అడవులు ప్రభుత్వం పెత్తనంలోకి రావడం ఇటీవలి సంఘటన. 1878లో భారత అటవీచట్టం అమలులోకి వచ్చింది. అప్పటినుండి ప్రభుత్వం అడవులపై అధికారం చెలాయించ సాగింది. అడవులపై అధికారం : ఇదే గిరిజన ప్రాంతంలో సంరక్షణ లకు మూలమైన సమస్య. దీనికి మూలం గిరిజన సమాజాల సాంఘిక, రాజకీయాల పరిధినుండే అన్వేషించాలి.

ఒకటి. గిరిజన సమాజం అంటే ఏమిటి? గ్రంథాల నిర్వచనాలు కాక-సాదాగా చెప్పాలంటే గిరిజనులలో ప్రతి తెగకు ఒక ప్రత్యేకమైన ప్రాంతం ఉంది. వాటిని అనుభవించడంలో వారికి ఎదురు లేదు. రెండు : గిరిజనుల సమాజం, వ్యక్తి ప్రధానమైనది కాదు. కుటుంబ ప్రధానమైనది, దీన్ని 1878 చట్టంద్వారా అడ్డగించేసరికి రుగుబాటు మొదలైంది.

ఈ సంఘర్షణ ఇప్పటికీ కొనసాగుతుంది. మీరు పర్యటనకు వెళ్ళినప్పుడు ఈ అడవులు ఎవరివి? అని అడగండి. ఇవి మావి అని ఎటువంటి తటపటాయింపు లేకుండా గిరిజనులు సమాధానం చెపుతారు. ఈ భావాన్ని అంగీకరించని బలవంతులైన ప్రజలను, ప్రభుత్వాన్ని ఒక శతాబ్దంగా వారు ఎదుర్కోవలసి వస్తున్నది. వారు వీళ్ళను తట్టుకోలేక పోతున్నారు. గత రెండు వందల సంవత్సరాలుగా అడవి, భూమి ఇదే గిరిజనుల ప్రధాన సమస్య. బీర్సాముండ, ఛోటా నాగపూర్ తిరుగుబాటు దగ్గర నుండి 1910లో బస్తర్ తిరుగుబాటు వరకు ఇంకా తరువాత అలజడులకు కారణం ఇవే సమస్యలు.

ప్రజల దృక్పథం :-

ఛోటానాగపూర్‌లో ఇటీవలి ఆందోళనకూడా ఈ విషయాన్నే నొక్కి చెపుతుంది. బుంట ప్రాంతంలో ముండా జాతి గిరిజనులు

అక్కడి అడవులు తమవి అంటున్నారు. అక్కడో సామెత ఉంది. "సాల్ గిరిజనులకోసం, టేకు పాట్నాకు (బీహార్ రాష్ట్రం రాజధాని) యూకలిప్టస్ ఢిల్లీకి" ఈ మాటలలో గిరిజనులు అడవి మూడు రకాలుగా చూడడం స్పష్టమవుతుంది.

సహజమైన అడవులతో ఉండే సాల్ చెట్లు గిరిజనుల అవసరాన్ని తీరుస్తుంది. టేకు అడవులవల్ల వారికే ఉపయోగం లేదు. కనీసం అవి వారికి నీడ కూడా ఇవ్వవు. మధ్యప్రదేశ్ లోని సాగర్ లో నేను అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేశాను. సాగర్ టేకు అంటే ప్రపంచమంతా పేరు. అంటే ఆ తోటలలో నడుస్తుంటే కనీసం ఒక క్షణం కూర్చుందామంటే నీడ కనిపించదు. ఆ తోటలన్నీ తొలకరి కోసం ఎదురుచూస్తు మోడువారిపోయి ఉంటాయి. సహజమైన అడవులను టేకు తోటలుగా మార్చడానికి వెనుకాడరు. అటవీశాఖ వేసిన అ టేకు తోటల్లో గిరిజనులు కర్రపుల్లలు తెచ్చుకోడానికి వీల్లేదు. ఇక దేవదారు, యూకలిప్టస్ తోటలు మరీ పనికిరావు. వాటి కింద గడ్డికూడా పెరగదు.

కేంద్రం-రాష్ట్రాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలని తరచు చర్చిస్తుంటాం, ప్రజలు-ప్రభుత్వం మధ్య సంబంధం ఎలా ఉండాలని ఈ చర్చను నేను ఇంకాస్త ముందుకు తీసుకుపోదలిచాను. ఈ సందర్భంలో భూమిగూర్చి ప్రభుత్వం అవగాహన మనం గమనిద్దాం. భూమిమీద ప్రజల హక్కును, ఆచరణలో ఎలా ఉన్నా మొత్తానికి ప్రభుత్వం గుర్తించింది. ప్రతి రాజకీయ పార్టీ దున్నేవాడిదే భూమి అంటున్నది. త్రిపుర రాష్ట్రం ఈ భావాన్ని అడవిలో తోటలకు కూడా వ్యాపింపచేస్తున్నది. దీన్ని అందరం అంగీకరించి అమలు పరచాలి. భూమి ప్రజలది దున్నేవాడిది, అన్నప్పుడు అడవి గిరిజనుడిది

అనడానికి అభ్యంతరం ఏమిటి? అడవిని కాదంటే గిరిజనుడి కేది దారి? అడవిలో చెట్లున్నంతసేపు గిరిజనుడిని ప్రవేశించనివ్వరు. చెట్లు నరికే సిన తరువాత అతడు హక్కును పొందితే పొందవచ్చు. అలా వుంది మన పరిపాలనా విధానం.

సాధారణంగా మానవుడు ఆందోళన పడేది రెండు విషయాల గూర్చి. ఉండటానికి గూడు, బ్రతకడానికి భూమి. గిరిజనుడికి కూడా ఇవే కావాలి. అతడు అడవులలో చరిత్రకు అందని కాలం నుండి ఉంటు న్నాడు. అడవి అతని అవసరాలన్నీ తీరుస్తుంది. అతడిని అక్కడి నుండి తొలగించగానే అతనికి ఆసరా పోయింది. ఇక అతని దారి వ్యవసాయ దారుడు కావడమే.

చుట్టూ ఉన్న మనను చూస్తే అర్థమయ్యేదేమంటే భూమి చేసుకున్నవాడికే స్వంతం. అడవిలాగా ఊరుమ్మడిది కాదు. ఈ పరిస్థి తులలో ఏది సమంజసం.

మనమంతాపోయి మేము నీ అభివృద్ధికి అద్భుతమైన కార్య క్రమం తయారుచేశాం. ఫారెస్టు, కార్పొరేషన్‌లో, కూపుల్లో కూలీగా పనిచూపిస్తాం. ఇంతకంటే మంచి అవకాశం దొరకదు. దీన్ని సగ ర్వంగా అంగీకరించాలి అంటూ ప్రచారం చేస్తాం.

సరే, ఈ పనిచూపించడం తమాషా ఏమిటో చూద్దాం. అటవీ శాఖవారికి ఏమన్నా పని ఉంటే ఆ పూట పని ఇస్తారు. లేకపోతే వాడి ఖర్మ వాడిది. సంవత్సరానికి 200/300 రోజులు పని కల్పిస్తు న్నాం అనే హామీ అర్థం ఇదే. పనిలేని రోజున ఈ హామీలు కడుపునింపవు. గిరిజనుడికి కావలసింది ఈ పనులు-హామీలు కావు. అతనికి భద్రత కావాలి. రేపటి గూర్చి ఆందోళన లేకుండా తాను

బతకాలి. దానికి అతడు ఎంచుకున్నదారి చెట్లు నరకడం, అతనికి తెలిసింది అదొక్కటే. అంతేకాదు అతనికి మరొక్కటికూడా బాగా తెలుసు. ఐదేళ్ళకోసారి అతని ఊరికి వచ్చేవాళ్ళను అతను నిలదీయగలడు. అడవిలో తను నరుకుకున్న భూములను అడవులనుండి మినహాయించి పట్టాలిస్తామనే హామీ పొందగలడు.

కాబట్టి అడవులు-గిరిజనుల పట్ల మన విధానాలు మార్చుకోవాలి. అడవిని పణంగా పెట్టి మనం ఇలాగే యుక్తులు చెప్పడం ప్రణాళికలు వేయడం క్షేమంకాదు. చెట్లమీద ఆదివాసులకున్న సహజసిద్ధమైన అధికారం గుర్తించడం-అడవులను నిర్వహించడంలో, వాటి ఫలసాయం అనుభవించడంలో అతనికి హక్కు కల్పించడమే సరియైన మార్గం. అప్పుడే అతడు చెట్లను పెరగనిస్తాడు, పెంచుతాడు. అవి తన జీవనానికి ఆధారమైన పెట్టుబడిగా భావిస్తాడు. ఆ పెట్టుబడిని తినేస్తే తన మనుగడకే ముప్పు అని గుర్తిస్తాడు. దాన్ని పెంచి లాభం పొందడానికి ప్రయత్నిస్తాడు.

ఈ ఆలోచన దృష్టిలో పెట్టుకునే త్రిపుర రాష్ట్రంలో రబ్బర్ ప్లాంటేషన్లు గిరిజనుల కివ్వాలని సంకల్పించడం జరిగింది. ఈ విధానం అన్ని అటవి సంపదల ఫలసాయాలకు ముందు ముందు వర్తింపచేయడం జరుగుతుంది.

మహారాష్ట్రలో చెఱకు రైతులందరు సహకార సంఘంగా ఏర్పడి పంచదార మిల్లులు ఏర్పరచుకున్నారు. అక్కడి రాజకీయాల్లో ఈ 'చక్కెర' వర్గాలు చాలా కీలకపాత్ర వహిస్తున్నాయి. అదేతరహాలో గిరిజనులే సహకార సంఘాలు లేదా జట్లుగా ఏర్పడి అడవిలో వెదురును పేపరు మిల్లులకు అమ్మవచ్చుననేది ఒక సూచన. వెదురు

ఒక్కసారి నరికితే పోయేదికాదు కాబట్టి తన మనుగడకోసం వెదురును కాపాడుకుంటాడు.

కేరళలో వుల్లలు అమ్ముకొనేవారు పట్టణాలలో పుల్ల అడితీదారులకు తక్కువ రేటుకు అమ్మవలసి వచ్చేది. అటవీశాఖ ఉద్యోగులకు లంచాలు తప్పేదికాదు. ఇవన్నీ పోగా తమకు సరిపడా కూలి రావాలంటే వారు ఎక్కువ అడవి నరకవలసి వచ్చేది. అటవీశాఖ ప్రతిఘటిస్తున్నప్పటికీ లెక్క చేయకుండా కొందరు అధికారులు ఈ పుల్లలు కొట్టుకొనేవారిని సంఘటితపరచి వారికి ఎక్కువ రేటు వచ్చేటట్టు చేసారు. వారిచేత చెట్ల పెంపకం ప్రారంభించారు

అలాగే అధిక ఉత్పత్తి పేరిట వనరులు కేంద్రీకృతం కాకుండా తొలిదశలోనే పంపకం ఎడల శ్రద్ధ వహించాలి అంటూ శ్రీ శర్మ బస్తరు జిల్లా కలెక్టరుగా ఉన్నప్పుడు తన అనుభవం ప్రస్తావించారు. ఒక మాజీ సైనికాధికారి పాడి పరిశ్రమకోసం కావలసిన పశువులకు గడ్డి పెంచడానికి ఐదువేల హెక్టార్ల ప్రభుత్వ భూమి కేటాయించవలసినదిగా కోరాడు. ఆయన ప్రతిపాదనలను ప్రశంసించి పశుసంవర్ధక శాఖ కలక్టరుకు పంపింది. ఒక వ్యక్తికి ఇంత భూమి ఇవ్వడం కంటే రెండు మూడు వందల కుటుంబాలకు ఈ భూమి ఇచ్చి వారి ద్వారా ఈ పాడి పరిశ్రమ అభివృద్ధి చేయడం మంచిదని ఈ ప్రతిపాదనలను శ్రీ శర్మ తిరస్కరించారు. (కాని ప్రభుత్వాలు ఇటువంటి నిర్ణయాలు మరింత ఎక్కువగా ఈనాడు తీసుకుంటున్నాయి. కర్నాటకలో హరిహర్ పాలిఫైబర్స్ అనే బిర్లా కంపెనీకి కావలసిన ముడిసరుకు యూకలిప్టస్ పెంచడం కోసం 70,000 ఎకరాల ప్రభుత్వభూమిని కేటాయించారు.)

# కట్టెలు కొట్టేవారు ప్రకాళికల్లో మొదటి లబ్ధిదారు కావాలి

మన అభివృద్ధి పథకాల లక్ష్యాన్ని గూర్చి ఏదైనా సందేహం కలిగితే, పథకం యొక్క క్రమంలో ఆఖరి మనిషిని నీ మనస్సులో ఉంచుకొని ఇది అతనికి లాభిస్తుందో లేదో ఆలోచించు, నీ సందేహాన్ని నీవే పరిష్కరించుకోవచ్చు అని గాంధీజీ అనేవారు. మన చిన్న చిన్న పట్టణాల కనతల దూరం నుండి సాయంత్రం వేళ కట్టెలు మోపు కొట్టుకొని, అవి అమ్మకొంటే తనకు ఒక పూటన్నా పొట్ట నిండుతుందేమో ననే ఆశతో వచ్చు కట్టెలమ్ముకునే వాళ్ళనే నిజంగా మనం లెక్కలోకి తీసుకురావాలి. బతికే దారిలేకనే వాళ్లు అడవుల మీద పడ్డారు. మధ్యప్రదేశ్ లోని జాభువా జిల్లాలో దాహోడ్ పట్టణం చేరే అన్ని పాసింజరు రైలుబండ్లు, భిల్లు తెగకు చెందిన ఆదివాసులు కట్టెల మోపులతో నిండి ఉంటారు. అటవీశాఖ ఉద్యోగి వీళ్ళను ఎదిరించలేడు. ఎందుకంటే ఈ భిల్లులు తన బతుకు తెరువు కోసం ప్రాణాలైనా ఇచ్చి పోరాడతారు. మేం కేరళలో పుల్లలమ్ముకునేవాళ్ళ సహకార సంఘాలు ఏర్పరచడానికి ప్రయత్నించాము. వీళ్ళు రెండు రకాల దోపిడీలకు గురౌతున్నారు, ఒకటి అడవిలోకి ప్రవేశించడం చట్ట విరుద్ధం కాబట్టి అతడు తెచ్చుకున్న పుల్లలు దొంగసొత్తు ఎవరికంట, ముఖ్యంగా అటవీశాఖ కంటపడకుండా జాగ్రత్తగా అమ్ముకోవాలి. బహిరంగముగా అమ్ముకోలేడు. కాబట్టి ఇతని సొత్తుకు సరియైన ధర ఆఖరుకు రోజుకూలీ కూడా రాదు. ఈ పరిస్థితిలో అతడికి జీవనం గడవాలంటే ఇంకా ఎక్కువగా కట్టెలు తెచ్చి అమ్ముకుంటే గాని గిట్టుబాటుకాదు. పొట్ట నిండదు, కాబట్టి అతడు అటవీశాఖ చిన్న ఉద్యోగుల, ఇటు చిన్నచిన్న పుల్ల వ్యాపారుల ఇద్దరి చేతిలో నలిగి నష్టపోతున్నాడు. ఈ ముగ్గురి మధ్య అడవి క్షీణించి పోతున్నది.

మొదట్లో ఈ పుల్లలమ్ముకొనే వారి సహకార సంఘం ప్రతిపాదనకు అటవీశాఖ ఒప్పుకోలేదు. వాళ్ల అక్రమమైన, అవాంఛనీయమైన కార్యక్రమాన్ని చట్టబద్ధంగా అంగీకరించి మరింత ప్రోత్సాహపరచినట్లవుతుంది అని వారు అడ్డుచెప్పారు. మరోదారి లేనంతవరకు మనం వారిని ఆపలేమని మంచిధర దొరికితే వాళ్ళు మరీ ఎక్కువ నరకడం తగ్గిస్తారని నచ్చచెప్పాము. ఈ సంఘం ఏర్పడి అటవీశాఖ వేధింపు తగ్గి తమకు ఒక అండ ఏర్పడేసరికి ఈ కట్టెలు కొట్టుకునేవాళ్ళు పుల్లవ్యాపారులు వాళ్ల మనుష్యులు బండ్లకొద్దీ దోచుకోకుండా అడ్డుకోవడం, అడవిని కాపాడుకోవడం ప్రారంభించారు. అడవిలోకి వెళ్లడానికి అనుమతిగా వీళ్లకు బాడ్జీలు ఇచ్చేవారు. పట్టణంలో కూడా వారు సహకార సంఘంలోగాని బయటగాని, ఎక్కడ ఎక్కువ రేటు ఎక్కడ దొరికితే అక్కడ అమ్ముకోవచ్చు.

ఇంతటితో ఊరుకోకుండా ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం కూడా అమలు పరచనారంభించాము. 5 - 7 సంవత్సరాలలో త్వరగా పెరిగే వృక్షజాతులను కొంత అడవిభూమి ఇచ్చి నాటించాము. మూడేండ్లకు పీలగా ఉన్న చెట్లు తీసేయడంద్వారా (థిన్నింగ్) కొంత కర్రలభిస్తుంది. దాన్ని అమ్ముకోవచ్చు. 5, 6, 7 ఏళ్ళలో ఈ చెట్లు పూర్తిగా పెరుగుతాయి. వాటిని నరికి మళ్ళినాటుకోవచ్చు. ఒకప్పుడు చెట్లు నరికేవారే ఇప్పుడు చెట్లు పెంచేవారు; చెట్లు కాపాడేవారు అయినారు.

నేను కేంద్ర హోంశాఖలో ఉన్నప్పుడు ఇదే మొత్తుకునేవాడిని. అడవిలో మన కార్యక్రమాలు కట్టెలు కొట్టేవాళ్ళతో ప్రారంభించాలి. మన గ్రంధాలలో, సత్యనారాయణవ్రతంలో కట్టెలు కొట్టేవాడితోనే కథ మొదలౌతుంది. గాంధీజీ చెప్పినట్లు ఈ కడపటివాడి కోసం

మనం ఊహించుకోనక్కర్లేదు ఏ సాయంత్రమైనాసరే నెత్తి మీద మోపుతో, భయంతో బిక్కు బిక్కుమంటూ ఏ ఊరి చివరైనా వీళ్ళు కనిపిస్తారు అతని కలుపుకోవడం ద్వారా మన అడవి కార్యక్రమాలు ప్రారంభిద్దాం. ఇలా కడపటివారి సంక్షేమమే మన అభివృద్ధికి గీటురాయి మన వనరులకు శ్రీరామరక్ష.

KEY NOTE ADDRESS DELIVERED IN THE SEMINAR ON "FOREST POLICY AND TRIBAL DEVELOPMENT" ORGANISED BY TRIBAL CULTURAL RESEARCH AND TRAINING INSTITUTE, A. P., HYD., Dated 10—1—1987.



# మన్యాన్ని మంటకలపకండి

మమతలకు, అనుబంధాలకు, అతీతమైన వ్యక్తిత్వం గల కీర్తిశేషులు అల్లూరి సీతారామరాజు, కట్టుబానిసలకన్నా హీనంగా బ్రతుకుతున్న గిరిజనులను పరిపూర్ణమైన మనుషులుగా తీర్చిదిద్దడంలోనూ, పరిపాలనకంటే స్వపరిపాలన మంచిదని భావించి వ్యక్తి స్వార్థంకన్నా ప్రజాశ్రేయస్సే ముఖ్యమనే సిద్ధాంతాన్ని తుదకంటా నమ్మి, ఆత్మబలిదానం చేసుకున్న ఆయనకు ఈ ప్రథమ చిరుముద్రితను ఉడతా భక్తిగా అంకితమిస్తున్నాము.

ఏ మన్యప్రాంత గిరిజనుల సంక్షేమం కోసం ఆయన ఆత్మబలిదానం చేశారో అదే గిరిజనుల సంక్షేమం కార్యక్రమాలపై పాడేరు ప్రత్యేక ప్రచార విభాగం ప్రచురిస్తున్న ఈ మొదటి ముద్రితను ఆయనకు అంకితం ఇవ్వడం సమంజసమని, ఈ విధంగా చేయవలసిన అవసరం, ఆవశ్యకత వుందని మేము ప్రగాఢంగా నమ్ముతున్నాము.

## "పోడు" వ్యవసాయం, దాని పుట్టుపూర్వోత్తరాలు

మన్యం మనుగడకే సవాలుగా పరిణమించిన ఈ "పోడు" వ్యవసాయానికి ఏజన్సీలో ప్రధానంగా సుదూర పర్వత శ్రేణిలో నివసిస్తున్న ఆదిమవాసులుగా మిగిలిపోయిన కోదులు, సామంతులు, నూకదొరలు, గదబ, కొండదొరలు, పోర్జ తెగలకు చెందిన గిరిజనులను వారసులుగాను, ప్రారంభకులుగాను పేర్కొనవచ్చు.

## "పోడు" వ్యవసాయాన్ని అనుసరించడానికి గల చారిత్రిక కారణాలు

అటువంటి పెట్టుబడి, శ్రమ లేకుండా అతి సులభంగా పోడు వ్యవసాయం చేయడం సాధ్యం కావడం ఒక కారణం. 'నరికి – తగుల

పెట్టి' చేసే వ్యవసాయమే "పోడు" గా రూపాంతరం చెందింది. దుర్భేద్యమైన కొండ ప్రాంతాలలో నివసించే ఈ తెగల వారికి వేరే ఆదాయ వనరులు లేకపోవడంతో ఏడాది పొడుగునా ఆదాయాన్నిచ్చే పోడును గిరిజనులు అనుసరిస్తున్నారు. 1950 నుంచి ఈ పోడు వ్యవసాయం ప్రారంభం అయినట్లు వివిధ సంస్థలు, ప్రభుత్వ శాఖలు నిర్వహించిన సమగ్రమైన సర్వేలలో వెల్లడైనది. 1950 - 60 సంవత్సరాల మధ్య నిర్మాణం ప్రారంభం అయిన మాచ్‌ఖండ్, బలిమెల, సీలేరు జలవిద్యుత్ కేంద్రాలకు చెందిన జలాశయాలలో (రిజర్వాయర్లు) ఈ ప్రాంతానికి చెందిన గిరిజనులు భూములు, ఇతర జీవనాధారాలు మునిగిపోవడం జరిగింది.

భూములు, ఇతర ఆస్తులుపై ప్రాజెక్టుల జలాశయాలలో మునిగి పోవడంతో నిరాశ్రయులైన గిరిజనులకు అటు ఒరిస్సా ఇటు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు సకాలంలో పటిష్టమైన ప్రత్యామ్నాయ పునరావాస కార్యక్రమాలను చేపట్టకపోవడంతో ప్రస్తుతం మన్యాన్ని పాడు చేస్తున్న పోడు వ్యవసాయానికి నాంది ప్రస్తావన జరిగింది. ఆయా స్థానిక గిరిజనులను ప్రాజెక్టులకు సంబంధించిన మట్టిపనులకు, ఇతర నైపుణ్యతలేని కూలీ పనులకు వినియోగించుకోవడం జరిగింది. ఈ నేపథ్యములో పైమూడు జలవిద్యుత్ కేంద్రాల నిర్మాణం పూర్తి కావడంతో అప్పటివరకు లభ్యమవుతున్న నామమాత్రపు ఉపాధి దొరకడం ఆగిపోయింది.

సర్వస్వం కోల్పోయిన ఈ ప్రాంత గిరిజనులు వేరే గత్యంతరములేక సుదూర కొండ ప్రాంతాలకు వలసపోయి బ్రతుకుతెరువు 'పోడు' వ్యవసాయానికి అంకురార్పణ జరిపారు. ఈ కొండలలోనే పోడు అనేమాట తొలిగా ఆవిర్భవించింది. రిజర్వు అడవులను నరికి, తగులబెడుతున్న ఈ గిరిజనులను అటవీశాఖ అక్రమదారులుగా పగరి

ణించి కేసులు పెట్టడంతో పాటు శిక్షలు వేసింది. అసలు సమస్యను గుర్తించిన అటవీశాఖ ఆ తరువాత తాను చేపట్టిన కాఫీ తోటల పెంపకం కార్యక్రమాలలో వీరిని కూలీలుగా వినియోగించుకోవడం జరిగింది.

పై మూడు ప్రాజెక్టుల నిర్మాణం పూర్తియిన తర్వాత అధికారులు కొంతమంది గిరిజనులను నర్సీపట్నం, సీలేరు, బలిమెల, చిత్రకొండల మధ్య రహదారులను నిర్మించడానికి ఉపయోగించుకున్నారు. అయితే అధికారులు గిరిజనులకు ఈ సందర్భంగాఏర్పాటు చేసిన కాలనీలలో కనీస సౌకర్యాలు కొరవవడంతో వీరు కూడా క్రమంగా కొండలలోనికి వలస వెళ్లడం ప్రారంభించారు.

మాలీస్, కోదులు, సామంతులు, పోర్జ తెగలకు చెందిన గిరిజనులు ఒరిస్సా రాష్ట్రములోని ఏజన్సీ ప్రాంతమైన కోరాపుట్ జిల్లాలకు వలస వెళ్లారు. ఒరిస్సా ప్రభుత్వం ఈ జిల్లాలో చేపట్టిన విస్తృత పారిశ్రామికీకరణ సందర్భంగా వలస వచ్చిన గిరిజనులకు సరైన పునరావాస సౌకర్యాలను కల్పించడం జరగలేదు. ఉదా :- జాతీయ అల్యూమినియం సముదాయాన్ని, ఇతర భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసినప్పుడు ఈ జిల్లాకు వలస వెళ్ళినవారు పెద్ద సంఖ్యలో నిరాశ్రయులయ్యారు.

ఒరిస్సా ప్రభుత్వం గిరిజనుల భూమి పరిరక్షణ హక్కుల నిబంధనలను సక్రమంగా అమలు చేయకపోవడంతో విసుగెత్తిపోయిన గిరిజనులు తమ భూములను గిరిజనేతరులకు తెగనమ్ముకొని పొట్టచేత పట్టుకొని మన రాష్ట్రంలోని ఏజన్సీ రాష్ట్రాంతంలోకి వలస రావటం జరిగింది. కోరాపుట్ జిల్లాలో జరిగిన విస్తృత పారిశ్రామికీకరణ కార్యక్రమం వల్ల నాగరికతలో వచ్చిన విపరీతమైన మార్పులవల్ల తమ సాంప్ర

డాయ సిద్ధమైన సంస్కృతి నశించిపోతుందని భయపడిన మరికొందరు గిరిజనులు ఆంధ్రప్రదేశ్ లోకి వలస ప్రారంభించారు.

ఇది ఇలావుండగా బంగ్లాదేశ్, శరణార్ధులకు దండకారణ్యములో పునరావాసం యేర్పాటు చేయడం గిరిజనులలో మరింత అసంతృప్తి చెలరేగడానికి దోహదపడింది. చిత్రకొండ నుండి గిరిజనులు ఒరిస్సా సరిహద్దులు దాటి మన రాష్ట్రంలో ప్రవేశించడంతో పోడు వ్యవసాయం పరాకాష్ఠకు చేరుకున్నది. వలస వచ్చే గిరిజన కుటుంబాల సంఖ్య, జనాభా పెరగడంతో పోడు వ్యవసాయం కూడా ఆ మేరకు కొత్త ప్రాంతాలకు విస్తరిస్తున్నది.

ప్రారంభంలో మన రాష్ట్రంలో వలస వచ్చిన గిరిజన బంధువులు కూడా ఇటీవల కాలములో మన రాష్ట్రానికి వచ్చి స్థిరపడటంతో పోడు వ్యవసాయం సర్వ ధారణం అయిపోయి మొత్తం మన్య ప్రాంతమే వల్లకాడుగా మారే ప్రమాదం ఉత్పన్నమైంది.

కోదులు, సామంతులు, జాటపూస్, ఈ మూడు తెగలు ఒకే జాతికి చెందిన వారని పరిశోధనలో వెల్లడికావడం అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. అందువల్ల 1970 లో నిర్వహించిన భూముల సర్వే. పట్టాల పంపిణీ సందర్భంగా పై మూడు తెగలలో ఎవరికి భూమి పట్టాలు ఇవ్వటం జరగలేదు. ఈ మూడు తెగలవారు 15 వేల ఎకరాలలో పోడు వ్యవసాయం చేస్తున్నారు. పట్టాలు లేకపోవడంతో ఆర్థిక సహాయ సంస్థనుండి రుణాలు లభించక, వీరు పోడును కొనసాగిస్తున్నారు. మొత్తం పోడు వ్యవసాయ భూమిలో 50 శాతం సామంత తెగకు చెందిన వారి అధీనంలో వుండటం విశేషం.

"పోడు" వ్యవసాయ పద్ధతిని అరికట్టడానికి
వ్యూహాలు - ఎత్తుగడలు.

ఈ పోడు వ్యవసాయదారులకు పట్టాలు ఇవ్వడంలో అనుసరించిన విధానాలువల్ల ఏర్పడిన గజిబిజిని, గందరగోళ పరిస్థితిని ఆసరగా తీసుకొని తీవ్రవాదులు (నక్సలైట్లు) గిరిజనులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొట్టడం ప్రారంభించారు. తీవ్రవాద ఉద్యమాన్ని సమర్ధించే వారిలో సామంతులు అగ్రగాములుగా ఉండటం ఈ సందర్భముగా గుర్తించవలసిన విషయం. సామంతులను తీవ్రవాదుల ప్రభావం నుంచి తప్పించి "మార్పుదిశగా" ప్రగతి పథంలో పయనింపచేయటం స్థానిక అధికారులకు ఒక సవాలుగా నిలిచింది. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో పాడేరులో గల సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ సామంతులకు శాశ్వతముగా ఆదాయాన్ని సమకూర్చిపెట్టే వివిధ పథకాలను, కార్యక్రమాలను రూపొందించి అమలు చేయడం ప్రారంభించింది. చర వ్యవసాయ పద్ధతులను (పోడు) అవలంభిస్తున్న వీరిచే స్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరింపచేయటానికి, వారి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, సాంప్రదాయాలను పరిగణంలోనికి తీసుకొని వీటికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పరికరాలను, పనిముట్లను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, పెద్ద ఎత్తున అందచేయడం ప్రారంభం అయింది.

ప్రారంభంలో అటవీశాఖ చేపట్టిన కాఫీ తోటల పెంపకం కార్యక్రమాలలో గిరిజనులు నేరుగా పాల్గొనకపోవడం, వారికి యాజమాన్యపు హక్కుల విషయంపై హామీ లేకపోవడంతో పై పథకాలు ఆచరణలో విఫలమయ్యాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని సమగ్ర గిరిజనులను భాగస్వాములుగా చేయటంతో పాటు వారికి యాజమాన్యపు హక్కులు కలిగించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నది.

1979-80లో అసిస్టెంటు కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ చేపట్టిన సర్వే ప్రకారం ఒక్క చింతపల్లి తాలూకాలోనే 13 రిజర్వు అడవులలో 28 వేల ఎకరములలో పోడు వ్యవసాయం కొనసాగుచున్నట్టు తేలింది. ఈ సర్వే 1896 నాటి తాలూకా పటం ప్రాతిపదికగా తీసుకొని పోడు ప్రాంతాలను గుర్తించారు. దశలవారీగా కాఫీ తోటలను పెంచడం ద్వారా పోడు వ్యవసాయాన్ని అనుసరిస్తున్న వివిధ గిరిజనులకు, తెగలకు చెందిన 557 కుటుంబాలకు ప్రధమంగా గుర్తించి 17 పునరావాస కేంద్రాలను ఎంపిక చేయడం జరిగింది.

గిరిజనులను పోడు వ్యవసాయం నుంచి పల్లవు స్థిర సాగు వ్యవసాయానికి అలవాటు చేయడానికి పాడేరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులు చేపట్టిన ఈ మహా యజ్ఞానికి అనధికారులైన ఈ ప్రాంత సర్పంచులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, మేధావులు చేయూత నిస్తారని ఆశిస్తున్నాం.

రచన

శ్రీ కె. రాజు, ఐ. ఎ. ఎస్.,

ప్రాజెక్టు ఆఫీసరు.

---

"పోడు వ్యవసాయాన్ని అరికట్టని పక్షంలో సీలేరు, బలిమెల, మాచ్‌ఖండ్ ప్రాజెక్టుల జలాలయాలకు అవసరమైన వర్షాలు పడక వాటి మనుగడకే సవాలు ఏర్పడుతుంది.

1987 లో రిజర్వ్ ఫారెస్టులోని సుమారు 600 సామంతుల ఇండ్లను పోలీసులు తగులబెట్టారు.

---

# పశ్చిమ గోదావరి గిరిజన ప్రాంతాలోకి గిరిజనేతరుల వలస

ఆచార్య శ్రీ యం. ఎస్. రావు (స్వర్గీయ)
సోషియాలజీశాఖ ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్,
ఢిల్లీ విశ్వవిద్యాలయం.
(SOCIAL ACTION) పత్రిక
వాల్యూం 35 జూలై, సెప్టెంబరు 1983.

గిరిజన ప్రాంతాల్లో వనరులు భూమి అడవి వగైరా బ్రిటిష్ హయాంలో అన్యాక్రాంతమైనాయి. స్వతంత్రం వచ్చిన తరువాత ఈ సమస్య తీరకపోగా ఇంకా మరిన్ని చిక్కుముళ్ళు పడుతున్నవి. గిరిజనేతర రైతాంగం వలసల తీరుతెన్నుల గూర్చి ఈ వ్యాసం వివరిస్తుంది.

1971 జనాభా లెక్క ప్రకారం రాష్ట్ర జనాభాలో గిరిజనులు 3.83 శాతం. పశ్చిమ గోదావరి జిల్లా డెల్టా మెట్టప్రాంతాలున్నాయి. 1960 లో మెట్టప్రాంతంలోని పోలవరం తాలూకాలో తేలిక భూములు వర్జీనియా పొగాకుకు అనువైందని తెలిసింది. ఈ రకం పొగాకు విదేశ ఎగుమతికి గిరాకీ ఉంది.

పోలవరం తాలూకాలోని 135 గ్రామాల్లో 102 గ్రామాలు ఏజన్సీలోవి. కోయలు ప్రధాన తెగ. వారి జనభా 55.1 శాతం, మిగిలిన 44.9 శాతం షెడ్యూల్డు కులాల్లో సగం మంది మతం మారారు గిరిజనేతరులలో కాపు, కమ్మ, రాజు, కోమటి, శెట్టిబలిజ, గొల్ల ప్రధాన జాతులు.

ఈ జాతుల వలసను మూడు దశలుగా వర్గీకరించవచ్చు.
గిరిజన జమీందారుల (ముఠాదారుల) కాలంలో

| | |
|---|---|
| వలసలు | 1765—1828 |
| గిరిజనేతరుల వలస మొదటి దశ | 1828—1947 |
| రెండవ దశ | 1947— |

**1764 - 1828 :-** బ్రిటిష్‌వారు ఉత్తర సర్కారులను ఆక్రమిస్తున్న తరుణంలో ఢిల్లీలోని ఔరంగజేబు మరణం తరువాత పరిపాలన బలహీనంగా సాగింది. బ్రిటిషువారు, వంశపారంపర్యంగా జమిందారీ అనుభవించే సామంతులుగా ఈ జమిందారులను పరిశీలించగా, మహమ్మదీయ పాలనలో వీరికి అటువంటిస్థానం లేదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ జమిందార్లను తొలగించి ఇంకొకరికివ్వవచ్చు. (గోదావరీ గెజిటీర్ 1878.245)

1780 నాటికి గోదావరి జిల్లాలో 17 పురాతన జమిందారీలు 26 ప్రొప్రైటర్ హక్కుగల ఎస్టేట్లు ఉండేవి. ఆ కాలంలో పోలవరం తాలూకాలో (1) పోలవరం (2) గూటాల పురాతన జమిందారీలు. ఈ జమిందారు లిద్దరు కొండరెడ్ల తెగకు చెందిన వారుగా ఒరిస్సాకు చెందిన గజపతులచేత మన్నన పొందారు. తూర్పు గోదావరి జిల్లాలో కొత్తపల్లి జమిందారు కూడా ఈ వంశానికి చెందినవాడే. ఆయన జమిందారీ వీటికంటే పెద్దది కూడా, కాని ఈయన తన జమీని ముస్లీంలతో పోరాడి పోగొట్టుకున్నారు.

వారసత్వ తగాదాలు జమీందార్‌లలో సర్వసామాన్యం. కాని ఈస్ట్ ఇండియా కంపెనీ జోక్యంతో ఈ తగాదాలు మరీ చిక్కుముడులు పడసాగింది. కంపెనీకి ఎవరు క్రమం తప్పకుండా పన్ను కడ

తాడో వాడు కావాలి. అంతేకాని ఎవరు వారసుడు ఈ తగాదాలు వారికి అంత ముఖ్యంకాదు. దీనికోసం, ఎస్టేట్లను కలుపుతూ విడదీస్తూ చిత్తం వచ్చినట్లు, చేస్తూండేవారు.

1770 లో మంగపతిదేవ్‌ను గూటాల వ్యవహారాలు చూడడానికి నియమించారు. అతని సవతి తల్లి దీన్ని వ్యతిరేకించి తిరుగుబాటు చేసింది. కంపెనీ రెండు మిలటరీ దళాలను పంపి ఈ తిరుగుబాట్లను అణచి వేసింది. మచిలీపట్నం కలెక్టరు బి. బ్రాన్‌ఫిలే మంగపతిదేవును. గూటాల జమీందారుగా నియమిస్తూ ఉత్తర్వు జారీచేశారు. ఈ సవతితల్లిది ఈ ప్రాంతములో బ్రిటిష్ వారిమీద గిరిజనులు చేసిన మొదటి తిరుగుబాటు.

జమీందార్లలో రేగిన మరో అశాంతికి కారణం కప్పం అధికం చేయడం. జమీందారు తమకు కడుతున్నదానికంటే చాలా రెట్లు వసూలు చేస్తున్నారని బ్రిటీషువారు గమనించారు. వారు ఎక్కువ కప్పం కట్టమని వత్తిడి చేసినప్పుడు జమీందారు, అడవుల్లోకి (తెలంగాణా) పారిపోయి సైన్యం సమకూర్చుకొని పోలీసు స్టేషన్ల మీద దాడి చేస్తూండేవారు.

కొత్తపల్లి, గూటాల, పోలవరం మూడు ఎస్టేట్లను జమీందారైన మంగపతిదేవు సాధారణంగా సక్రమంగా కప్పంచెల్లించేవాడేకాని క్రమంగా బాకీపడిపోయాడు. తిరగబడ్డాడు. తన సోదరులు ఇద్దరు లొంగినప్పటికీ తాను దొరకలేదు. 1802 లో పర్మినెంటు సెటిల్మెంటు కింద ఈ మూడు ఎస్టేట్లు మంగపతిదేవు తమ్ముడి కొడుకుకు ఇచ్చారు.

ఈమూడు ఎస్టేట్లలో 128 గ్రామాలు ఉండేవి. పేష్కష్ రు, 105, 700 వాళ్ళ బాకీలోపడి తేలానికి వచ్చాయి. 1820 లో

గూటాల ఎస్టేటు ఒక గిరిజనేతర ధనవంతుడు కొన్నాడు. దీనితో గిరిజనుల పెత్తనం అంతరించింది. దిగువవారి వలస అధికంగా సాగింది.

ఇది రెండవదశలో మొదటి అధ్యాయం.

గిరిజనేతరుల వలసలు (1823-1947)

రెండవ దశలో పోలవరం తాలూకాలో గిరిజనుల సాంఘిక ఆర్థిక పరిస్థితులకు ప్రధానంగా మార్చినవి నాలుగు 1) పర్మినెంటు సెటిల్మెంటు ఫలితంగా జమీందారీ విధానం: ఫలితంగా గిరిజనేతరులు వలస. 2) పరిపాలన అంటే అడవి. అబ్కారీ, సివిల్, క్రిమినల్ చట్టాల పలుబడి 3) పరిపాలనకు వ్యతిరేకంగా గిరిజన తిరుగుబాట్లు 4) పర్మినెంటు సెటిల్మెంటు విఫలమైన ఫలితంగా రైత్వారీ సెటిల్మెంటు, ఈఅన్ని పరిస్థితులు గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతాలలో వలస వెళ్ళడానికి కారణమైనాయి.

1820 లో అప్పుల పాలైన చాలా జమీందారీలు వేలానికి వచ్చినప్పుడు ఎక్కువ సొమ్ముకు పాడినవారు ఈ జనులను ముక్కముక్కలుగా హస్తగతం చేసుకున్నారు. గూటాల జమీందారీ ఈవిధంగా ఫ్రెంచి యానాం (తూర్పు గోదావరిజిల్లా) కు చెందిన వైశ్యుడు (రాజా) వెంకటరత్నం కొనుకున్నాడు. మొదట కాకినాడ తరువాత రాజమండ్రిలో ఆయన స్థిరపడ్డాడు. రాజమండ్రి ఏలూరుకు చెందిన కాపులతో తన జమీందారీ గ్రామాలలో స్థిరపడడానికి ప్రోత్సహించాడు. చిట్టడవులను భూములను వారివశంచేసి సాగుచేయించాడు. ఆ అడవులలో పోడుచేసుకుంటున్న కోయలు వాటిని వదిలిపెట్టక తప్పలేదు. కాపులు ఇతరవృత్తులవారిని, కూలీ జనాన్ని తమతో తీసుకుపోయారు దానితో వారి గ్రామాలు వెలిశాయి.

1882 అటవీ రిజర్వ్ చట్టం 1884లో అబ్కారీ చట్టం వచ్చాయి. గోదావరీ జిల్లాలో ఆదాయం 1874 - 82 లలో రు. 21000 నుండి 1904 - 1905 లో రెండు లక్షల రూపాయలకు పెరిగింది. కాని కోయల పరిస్థితి తలక్రిందులైంది. వారు పోడు చేసుకున్నందుకు పన్ను కట్టాలి. కల్లుగీత నిర్బంధాలు పెరిగాయి అబ్కారీ చట్టంవల్ల సెట్టిబలిజ వారు లైసెన్సు సంపాదించి భారీగా సారా అమ్మకాలు, కల్లుగీత మీద పన్నులు వసూలు మొదలెట్టారు. సారాపోసి అప్పులపాల్జేసి వారు భూములు గుంజుకున్నారు.

గిరిజనేతర జమిందార్లు భూములు ఇలా కంపగుత్తకివ్వడం గిరిజనులను రెచ్చగొట్టింది. పోలవరం ఏజన్సీ వెలుపల, గోదావరి ఏజన్సీలో రెండు తిరుగుబాటులు రంప, రామరాజు, పితూరీలు చెలరేగాయి. కేవలం మిలిటరీ బలగాలను దించి మాత్రమే బ్రిటిష్ ప్రభుత్వం ఈ ఉద్యమాలను అణచగలిగింది.

బ్రిటిష్ ప్రభుత్వం అటవీ చట్టాన్ని, అబ్కారీ చట్టాన్ని కొంత సడలించారు. 1917 భూ బదలాయింపు నిరోధక చట్టం తెచ్చారు.

1802 - 3 లలో పర్మినెంట్ విధానం విఫలమై జమిందార్లు మళ్ళీ అప్పుల పాలయ్యారు. చిన్న చిన్న ముక్కలుగా చేసి అమ్మినన్ని అమ్మేశారు, మిగిలిన వాటిల్లో తామే రైత్వారీ సెటిల్‌మెంట్ 1899 లో మళ్ళీ 1938 లో జరిపించారు. కరణం మునసబు తలారీల ద్వారా భూమిశిస్తు, వసూలు చేసేశారు. భూస్వాములకు, వ్యాపారులకు ప్రభుత్వంలో పలుకుబడి ఉంటుంది కాబట్టి పర్మిషన్ తెచ్చుకొని, లేదా తెచ్చుకున్నామని దబాయించి గిరిజనుల భూములు కొనసాగారు. పశువుల మేతకోసం దిగువ జమిందార్లు వేలాది ఎకరాల అడవీ భూములను కొనేవారు, ఇలా ఇజారాలు, జమీదార్లు గ్రామాలలోకి వలసలు ఎక్కువైనాయి.

గిరిజనేతరుల వలసలో అమరి 1948 దశ :-

స్వతంత్రం వచ్చాక ఎస్టేట్లు రద్దు అయ్యాయి, దీని ఫలితంగా వేలాది ఎకరాల భూములను మార్కెట్‌లో అమ్మకానికి వచ్చాయి. భూపరిమితి చట్టం వస్తుందనే భయంతో చాలా మంది గిరిజనేతర భూస్వాములు తమ భూములు అమ్మకం మొదలెట్టారు. ఇలా భూములు కొనేవారు ప్రధానంగా డెల్టా ప్రాంతాలనుండి వచ్చిన కమ్మవారు. గిరిజనుల భూములను కూడా వారు భారీగా కలుపుకున్నారు.

ఇంతకు ముందు వచ్చిన గిరిజనేతరుల కంటే 1930 తరువాత రావడం ప్రారంభించిన కమ్మవారి వలస ఏజన్సీలో తీవ్రమైన మార్పులు తెచ్చింది. ఇంతకు మునుపు వచ్చినవారు కేవలం పొట్ట కోసం రాగా, ఇప్పుడు వచ్చిన కమ్మవారికి, పెట్టుబడి, నేర్పు, వ్యవసాయాన్ని వేగంగా అభివృద్ధి చేయగల దక్షత ఉన్నాయి. వాళ్ళు ఒక క్షణం ఒక్క అంగుళం వృథా చేయలేదు. రాళ్ళు, రప్ప మొద్దు కూడా తీశారు, మలేరియాకు తట్టుకున్నారు. పురుగు పుట్ర భయాలను ఓర్చుకున్నారు. ఆయిల్ పంపుల్ బిగించారు. నీరు తోడారు. ఇది మునుపటి రాజులు, వైశ్యులు కాపులు వల్ల కాలేదు.

ఇటువంటి వ్యవసాయం ఎంతో శ్రమతో కూడిందే, అయినా భూమి కారుచౌక దిగువన ఒక్క ఎకరంతో, పది ఎకరాలు కొనుక్కోవచ్చు - అభివృద్ధి పరచుకోవచ్చు అనే ఆశతోనే ఇంత కష్టానికి సిద్ధమైనారు.

ఈ మార్పు ఉధృతానికి ఉదాహరణగా పోలవరం తాలూకా బుట్టాయిగూడెం సమితిలోని కనకపల్లి గ్రామాన్ని తీసుకోవచ్చు. కనకపల్లి రెండు కాలవల మధ్యగల ఒక ఇజారా (ప్రభుత్వ) గ్రామం. ఈ కాలవలవల్ల వర్షాకాలమంతా ఈ వూళ్లో ప్రవేశించడం కష్టం.

కాని ఈ కాలవలే ఎత్తిపోతల (లిఫ్ట్ ఇరిగేషన్) కు మంచి అవకాశ ఇచ్చాయి. ఈ గ్రామం ఆరు భాగాలుగా ఉంది. మొత్తం జనాభ 2383.708 ఇళ్లు, ఇళ్ల సంఖ్యనుబట్టి 73.4 శాతం ఇళ్లు రాజు, సెట్టి బలిజ, ఈడిగ, గొల్ల కాపు ఇతర వృత్తులవారిని.

జనాభాను బట్టి ఇది గిరిజన గ్రామమే. కాని వనరులు మీాఢ పెత్తనాన్ని బట్టి ఇది పొరబాటు. కోయల చేతిలో ఉన్న భూమి 2970 ఎకరాలలో 17.4 శాతం మాత్రమే. కమ్మవారి చేతిలో 40 శాతం భూమి ఉంది. మిగిలినది మిగిలిన కులాలది.

1899 లో రైత్వారీ సెటిల్మెంట్ చేశారు. కోయలు నాయక పోడులకే ఆ సెటిల్మెంట్‌లో భూమి అధికంగా ఉంది. 1920 లో డెల్టాకు చెందిన ఒక జమిందారు వెయ్యి ఎకరాలు పశువులమేత కోసం కొన్నారు, డెల్టాలో ప్రతి అంగుళం వరి పంటతో నిండి ఉంటే జూలై–నవంబర్ నెలలో అక్కడి పశువులు ఇక్కడికి మేతకొచ్చేవి.

1930 లో ఈ డెల్టా జమిందారు నుండి నలుగురు రాజులు వంద ఎకరాలు కొన్నారు. 1949-50లో డెల్టాలోని చిట్యాల గ్రామం నుండి 13 కమ్మకుటుంబాలు ఈ మిగిలిన 900 ఎకరాలను కొన్నారు. డెల్టా జమీాందారు సీలింగ్ చట్టం వస్తుందనే భయంతో ఈభూములు త్వర త్వరగా అమ్మేశాడు. ఇది కమ్మవారివలసలో మొదటిఘట్టం. ఈ తొలిజట్టు స్థిరపడ్డాక, ఇంకొక జట్టువచ్చి కొత్త గ్రామంగా ఏర్పడ్డారు.

34 కమ్మ కుటుంబాలు ఒక కాలనీగా ఏర్పడ్డాయి. వ్యవసాయం కోసం తమతో వాటాగా మాదిగ వానిని తెచ్చుకున్నారు. వారు గిరిజనులతో కలసి ఉండసాగారు.

కమ్మవారు వ్యవసాయపు పెట్టుబడి కోసం 1961 లో కనకదుర్గ వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పరచుకున్నారు. అయితే ఇంజన్లు గొట్టపు బావులు, ట్రాక్టర్లు అధిక దిగుబడి విత్తనాలు,రసాయనిక ఎరువులు. పురుగుమందులు ప్రవేశపెట్టారు. ఈ విధంగా కమ్మవారు వ్యవసాయంతో కనకపల్లిలో గణనీయమైన మార్పు తెచ్చారు. 1960 లో ఇండియన్ లీఫ్ టుబాకో కంపెనీ (ఐ. ఎల్. టి. డి.) తేలిక నేలల్లో, పండించే వర్జీనియా పొగాకు ప్రవేశపెట్టినపుడు కమ్మవారు వెంటనే దాన్ని చేబట్టి లాభం పొందసాగారు.

పొ గా కు వ ల స లు :

ఈ పొగాకు ప్రవేశంతో మరో విడత వలస వచ్చారు గిరిజనేతరులు (కమ్మవారు). భూమి నీరు ఈ పొగాకుకు అనువైనవి. ఈ పొగాకు భూమికి డిమాండ్ పెంచింది. కాని 1959 చట్టం భూములు కొనడాన్ని నిరోధిస్తుంది. కాబట్టి భూములు గిరిజనుల నుండి కౌలుకు తీసుకోవడం మొదలు పెట్టారు. పొగాకు సాగుతరుణం. కల్లుపారు (డిసెంబర్–ఏప్రిల్)కు అడ్డురావడంతో గిరిజనులు ఈ బేరన్ పొగాకు మీద ఉత్సాహంచూపేవారుకాదు, కౌలు కిచ్చినందువల్ల ఎకరానికి 300 నుండి 600 రూపాయలు వరకు వస్తుంది. గిరిజనేతరుడు ఒక బేరన్‌కు సుమారు 4500/-సంపాదించేవాడు.

ఈ పొగాకుసాగు కోసం వచ్చిపడుతున్న రైతులు కొందరు ఈ నాలుగు నెలలు మకాం ఉండేవారు. వారు కౌలుదారైనప్పటికి భూమి, పెట్టుబడులు పెంచి వ్యవసాయం గిరిజనుడికి అందుబాటులో లేకుండా చేశారు.

ఉత్పత్తి సంబంధాలను బట్టి చెప్పాలంటే కౌలువారైనప్పటికీ వీళ్ళే నిజమైన దోపిడీదార్లు, భూమిగల కోయలు దగాపడ్డతమ్ముళ్ళు.

ఇలా గిరిజనేతరుల వలసలు, బ్రిటిష్ పరిపాలన హద్దులు విస్తరించడం. స్వతంత్రం తరువాత పరిపాలనలో లోపాలు క్రమంగా గిరిజ

నులను వనరులకు భూమికి దూరం చేశాయి. మొత్తం 102 గ్రామాల పూర్తి సమాచారం లేదుకాని అంతటా ఇదేకథ. ఇది భూమి రికార్డులలో దొరికేదికాదు. 19 గ్రామాలలో నేడు చేసిన సర్వేబట్టి 40 శాతం భూమి గిరిజనేతరుల చేతిలో ఉంది. ఈ భూమి గిరిజనుల భూమికన్నా సారవంతమైనది.

భూమి కోసం ఆరాటపడే కమ్మవారి దృష్టిలో ఇంకా రెండు వేల ఎకరాల భూమి అన్‌రిజర్వ్‌గా ఉంది కాని, దాన్ని బంగారంలాగా తయారుచేయువచ్చుగాని చట్టాలు అడ్డం వస్తున్నాయి. ఉన్న భూమి వదిలిపెట్టమని అధికారులంటున్నారు. అని వీరు తటపటాయిస్తున్నారు.

జూలై 1977 నుండి ఏప్రిల్ 1978 వరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 2400 ఎకరాలకు చెందిన 500 కేసులు విచారించినట్లు 1251 ఎకరాల భూమి 126 మంది గిరిజనులకు అప్పగించినట్లు చెప్పారు.

2/69 రైత్వారీ చట్టం ప్రకారం 29 జమీందారీ గ్రామాలు సర్వేచేసి పట్టాలిచ్చారు. అభివృద్ధి పథకాల ప్రభావం వల్ల ఈ నాడు బుట్టాయిగూడెం సమితిలో 900 బేరన్లతో 41 బేరన్లు గిరిజనులవి.

ఈ మార్పులవల్ల గిరిజనులు కొత్తఅలవాట్లు అలవర్చుకున్నారు. కోయలలో 3 వ వంతు మంది రోజు కూలీలుగానో పాలేర్లుగానో ఉంటున్నారు. పొగాకు, వరి పండించడం నేర్చుకుంటున్నారు. పనులు వెతుక్కుంటూ వారు కూడా ఏజెన్సీబయటకు పోతున్నారు.

1978 లో పైన చెప్పిన భూముల అప్పగింత అనేక లిటిగేషన్లతో నీరుగారి పోయింది. పైగా గిరిజనేతరులకు ప్రభుత్వం అండంగా ఉంది. వాళ్ళు గిరిజనులమని చెప్పుకోడానికి భూములు నిలబెట్టుకోడానికి వక్ర మార్గాలు తొక్కుతున్నారు. ఘర్షణలు పెరిగి ఉగ్రవాదం బలపడుతున్నది.

# అడవిలో 'అభివృద్ధి' చెందే మండల కేంద్రం మారేడుమిల్లి

మారేడుమిల్లిలో పూర్వం నుండి అడివి ఉండేది ఇక్కడ స్థిర పడినవారంత ఇల్లు కట్టుకోవడం, దడులు, పందిళ్ళు, వంటచెరకు కొరకు అన్ రిజర్వు అడవి సరిపోయేది. కానీ ఇప్పుడు జనం ఎక్కువై 12 హోటళ్ళకు రోజుకు 10 బండ్లు వంటచెరకు ఉద్యోగులకు మరో 4 బండ్లు వంట చెరకు సుమారు రోజుకు 2 బండ్లు బొగ్గుగా వినియోగిస్తున్నారు. ఇప్పుడు అన్ రిజర్వు అడవిలో ఇల్లు కట్టుకోడానికి పనికి వచ్చే ఒక్క చెట్టు కూడా లేదు. రిజర్వు అడవిఫారెస్టు కూపీలు తీసి టేకు,యూకలిప్టస్, వంటి ప్లాంట్లు వేశారు. ఇక్కడి చెట్లునరికితే సరాసరి జైలుకు పంపిస్తారు. ప్లాంటేషన్ దాటి కొండల నుండి కలప తెచ్చుకోవాలంటే సామాన్యులు చేయదగ్గ పనికాదు. లారీ లేదా కనీసం బండి మీద తెచ్చుకోవాలి. అలా తెచ్చుకుంటే సామాన్యుడికి ఎటువంటి శాస్తి జరుగుతుందో ? ఫారెస్టువారు అలాంటి వాళ్ళను ఎలా హింసిస్తారో రోజూ చూస్తుంటాం. ఇప్పుడు మారేడుమిల్లివారు వంట చెరకు, కలప కుందూరు, మద్దులూరు, పూజారిపాకలు, వేటుకూరుల నుండి తెచ్చుకుంటున్నారు. ఇకమీదట ఆ నాల్గు ఊర్లకి కూడా మారేడుమిల్లి పరిస్థితి ఏర్పడుతుంది వేటుకూరులో కట్టిన హౌసింగ్ కాలనీకి ఉపయోగించిన రిఫర్ పెంకుల బరువుకు వాలిపోయిన ఇండ్లు చాలా ఉన్నాయి. ఒక్క ఇంటికి కూడా సరియైన కలపలేదు. ఇవి గడ్డి ఇండ్లకంటే మన్నిక రావడం చాలా కష్టం. పందిరి మామిడితోట, కూడూరులలో కూడా ఇదే పరిస్థితి ఉంది. హౌసింగ్ స్కీము కింద పాములేరు, కుట్రవాడ, బొడులూరు, పోట్లవాడలలో ఒకేసారి గ్రామస్తులంతా ఇంటి కలప సమకూర్చుకోవలసిన వచ్చినందువల్ల ఎవరికీ గట్టిమన్నిక గల కలప దొరకలేదు. ఇంచుమించు ఈ మండలం

మొత్తం లోపలి గ్రామాలు హౌసింగ్ కాలనీ కనీసం 5 నుండి సంవత్సరముల లోపు నేలకూలే అవకాశం ఉంది. ఐదారేళ్లుగా పట కూపీల వారు రైతుల పట్టా భూముల నుండి టన్ను వంటచెరకు ఇరవై రూపాయలకు కొని దిగువకు తీసుకువెళ్లారు. మొత్తం ఏజన్సీలో ఇప్పుడు ఈ అలవాటు ఎక్కువైంది. ఇంకా చింతచెట్లు, పనసచెట్లు వంటి పంటల నిచ్చే చెట్లను సైతం నరికి అమ్ముతున్నారు. వ్యాపారస్తులు ఇలా గిరిజనుల్ని దిగజారుస్తున్నారు. ఇకముందు పంటలన్నీ మానుకొని గంజాయి మాత్రమే పండించేంతవరకు తీసుకురాగలరని పిస్తుంది.

కుందాడ, గుజ్జుమామిడి వలసల గ్రామాలలో జి. పి. యల్. వారు మొదట అడుగుపెట్టి కొంతమంది గ్రామస్థులను పట్టుకొని మామిడిచెట్లు నరకడం ప్రారంభించారు. ఈ రెండు ఊర్లలో చాలా వరకు మామిడిచెట్లు నరికి ఇక్కడ మామిడి పండ్లు లేకుండా చేశారు.

గ్రామాలలో ఊరుచుట్టూ గన్నేరుచెట్లు చాలా పెద్దవిగా ఎదిగి మంచి నీడనిచ్చేవిగా ఉండేవి ఈ చెట్లకు కొంతమంది సీకాయ చెట్లను ఎక్కించి పెంచేవారు. విశాఖ ఏరియా నుండి కాకినాడ, రాజమండ్రి నుండి వ్యాపారస్తులు దిగి తేలికగా ఉండే ఈ చెట్లను ఓడలు, పడవలు, లాంచీల వంటి నీటిమీద నడిచే వాహనాల కొరకు చెట్లు యాభై వంద రూపాయలకు కొని నరికి తీసుకువెళ్లారు ఇలా ఊరికి నీడనిచ్చే పెద్ద పెద్ద చెట్లు నాశనం చేసారు.

ఇలా అన్ రిజర్వు ఫారెస్టును కొంతమంది అక్రమ సంపాదనకు అలవాటుపడిన గిరిజనులు, రిజర్వు ఫారెస్టును ఫారెస్టువారు, రిజర్వు, అన్ రిజర్వు ఫారెస్టు మొత్తం మీద కలప వ్యాపారస్తులు నాశనం చేసి ఇక్కడి చల్లని వాతావరణాన్ని పాడుచేశారు. ఇక్కడ వర్షాలు

తగ్గిపోయాయి. పంటల దిగుబడి పడిపోయింది. వర్షాలు సీజనులో పడక ఆకురాల్చిన పంట,తోటలు కోలుకోలేక కాపు కాయడంలేదు. తోటలు చచ్చి పోతున్నాయి. కాలువలు ఎండాకాలంలో పూర్వం జీవ నదులుగా ఉండేవి. ఇప్పుడు మార్చి ప్రారంభంలోనే ఇంకి పోతున్నాయి. మారేడుమిల్లిలో బట్ట లుతుగుకొనేవార్కి నీళ్లు దొరకడం లేదు. మంచినీళ్ళకు బోరింగుల్లో కొంతమంది తోడుకున్న తర్వాత మిగిలిన వార్కి నీరు దొరకడంలేదు. గుజ్జుమామి వలస వారు బట్టలుతకడానికి సుమారు 4 మైళ్ళు దూరం వెల్లవలసి వస్తుంది. మంచినీళ్ళ బావి గంటకు నాలుగైదు బిందెల నీరు మాత్రం వస్తుంది. కుండలో ఊట నీరు ఒకరు తోడుకున్న గంటవరకు మరొకరు కాపలా ఉండవలసి వస్తుంది. బట్ట లుతుగుకొనడానికి కుందాడ నుండి మూసూరు వెల్తున్నారు.

ఎండాకాలం పారే కొండ కాలువలు చాలావరకు ఇంకిపోతున్నందువలన నడిచి ప్రయాణం చేసేవారు ఇబ్బంది పడుతున్నారు. నీళ్ళు చంకన తగిలించి మోసుకోవలసి వస్తుంది. 20 నుండి 30 మైళ్ళ దూరం సంతకు వచ్చేటప్పుడు తిరిగి వెళ్లేటప్పుడు నీరు అటు ఇటు మోసుకోవలసివస్తుంది.

చాలామందికి నీటి ఇంజన్లు ఇచ్చారు. వర్షాకాలం ఎలాగు నీటి పని ఉండదు. ఇక ఎండాకాలం తోటలు, పొలాలకు నీరు పెట్టుకొనకొనడానికి కాలువలో నీళ్ళుండవు. మారేడుమిల్లిలో పదెనిమిది నీటి ఇంజన్లు వృధాగా పడివున్నాయి.

పందిరిమామిడి కోటలో సుమారు 14 మంది లబ్దిదార్లు సెరీకల్చర్ చెక్‌డాం మీద ఆధారపడి మల్బరీ పెంచేవారు అక్కడ మార్చి నెలలో కాలువ ఇంకిపోయి ఉంటుంది. అందువల్ల తోటలు

చచ్చిపోయాయి. ఒక్కో కుటుంబానికి సుమారు 4000 రు. ఆదాయం వచ్చే ఈ తోటలు ఇప్పుడు పైసాకూడ రావడం లేదు.

ఇవంపల్లి, భీమవరాలలో ఊటనీరు తప్ప పెద్ద కాలువలు ఇంకి పోతున్నందువల్ల తాగేనీరే దొరుకుతుంది. బట్ట లుతుకుటకు ఇతర అవసరాలకు నీరు దొరకడంలేదు. క్వారీలవల్ల కేటుకూరు దగ్గర దూదిగుమ్మి అనే కాలువ ఒకప్పుడు పెద్ద మడుగుగా ఉండే ఈ కాలువ ఇప్పుడు అరికాలును తడిపే కొండ చారికలాగ ఉంది. పూజారిపాకల కాలువ సగం వరకు తగ్గింది. ఈ క్వారీ చుట్టూ తవ్వుతున్నందువల్ల ఎండకాలం మండుతున్న అగ్నిగుండంలా కనిపిస్తుంది. ఆ దారినపోయే తాడేపల్లివారు వేరేదారి వెల్తున్నారు: ఇక్కడ ఒక్క చెట్టుకూడ లేదు. ఈ ఏరియాకు అతి పెద్దదైన పాములేరు నది ఎండాకాలం కొండ కాలువలా పారుతుంది. ఇక్కడ నివసించే జంతువులు కొన్ని ఊర్ల మీదకు వస్తుంటాయి. వీటికి తల దాచుకొనే అడవి తగ్గిపోయి నందువల్ల ఒక్క గొర్రె మారేడుమల్లిలో ఒక ఫారెస్టు గార్డు ఇంటి లోకి దూరింది. దాన్ని జూలో అప్పగిస్తామని చెప్పి చోడవరంలో ఫారెస్టువారు తీసుకొని తినివేసారు.

ఇంకా కోతులవంటి చిన్న జంతువులు రైతుల ఇళ్ళముందు చిక్కుడు, గుమ్మడి వంటి పాదుల కొసలు తిని ఎదగకుండా చేస్తున్నాయి. వీటికి అడవిలో తిండి దొరకక పోవడంవల్ల ఊరిమీద పడుతున్నాయి.

ఫారెస్టు కూపులో, కలప లాగడానికి మారేడుమిల్లిలో స్థిరపడ్డ గవరలకు పెద్ద సంఖ్యలో దున్నపోతులు, గేదెలు ఉన్నాయి. ఇప్పుడు అడవిలో పనితక్కువై ఇవి ఊళ్లోనే ఉంటున్నాయి.

ఇవి వచ్చి పొలాలు పాడుచేస్తున్నాయని గిరిజనులు ఈ ఊళ్లో వ్యవసాయం మానేశారు. ఊళ్లోవున్న గిరిజనేతరులు – దొంగ కలప వ్యాపారం అడవీఫలసాయం అక్రమ రవాణా, సారా అమ్మకం ప్రధాన వృత్తులు ఈ విద్యల్లో, గిరిజనులను గూడా వీరు బాగా తయారు చేశారు. వీరు ఉంచుకొని వదిలేసిన ఎంతోమంది గిరిజన స్త్రీలు అటుకులానికిచెడి, ఇటు జీవనాధారంలేక బాధపడుతున్నారు. వచ్చేపోయేజనం ఎక్కువై గ్రామంలో వ్యభిచారం ప్రబలిపోతున్నది. అయినా క్రొత్తగా మండల రెవిన్యూ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ ఉద్యాన వనక్షేత్రం భద్రాచలం రోడ్డు వీటన్నిటితో మారేడుమిల్లి "డెవలప్" అవుతున్నది.

# అడవుల అన్యాక్రాంతం

గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు ఆక్రమించుకున్న భూములు విషయం వచ్చినప్పుడల్లా అందరు ముఖ్యమంత్రులు, నాయకులు, గిరిజనేతర చిన్న రైతులను కట్టుబట్టలతో వెళ్ళగొట్టలేంకదా! అని ఎదురు ప్రశ్న వేస్తూంటారు.

కాని కోట్లాది రూపాయల విలువైన కలపగల దట్టమైన అడవులతో నిండిన కొండలను ఆ ఊళ్ళలో తూర్పు, పడమర ముక్కు మొహం తెలియని గిరిజనేతరులకు వేలాది ఎకరాలను కట్టబెట్టిన కుంభకోణం ఈ మధ్య పత్రికలలోకి వచ్చింది కాని ఈభూములు అన్యాక్రాంతానికి కావలసిన అవకాశాలన్నీ కల్పిస్తూ 1969లో ఏజెన్సీ ప్రాంతంలో ముఠాదారులను రద్దుచేసి ముఠాలోని పొలాలకు సెటిల్మెంటు పట్టాలిచ్చి ఆనాడే 2/69 రైత్వార్ చట్టం రూపొందించడం జరిగింది.

పొజెషన్ ఆర్ కలిటివేషన్ (స్వాధీనం లేదా సాగు) ఈ రెండిం. టిలో ఏదైనా చాలు ఈ 2/69 చట్ట ప్రకారం పట్టా పొందడానికి. అంటే ఎక్కడో హైదరాబాదు వాస్తవ్యుడు, 8 ఏండ్లపాటు వరుసగా ఆ పొలం తన చేతిల్లో ఉన్నట్టు చూపించినట్లయితే (గిరిజనుడు ఒక సంవత్సరం అలా స్వాధీనం చూపించాలి) అతడు ఆ ఊరివాడు అయినా కాకపోయినా ఆ పొలంలో ప్రస్తుతం వ్యవసాయం చేసినా, చేయకపోయినా, ఆ పోలం వ్యవసాయానికి అనువైనదైతే చాలు పట్టాలు ఇవ్వవచ్చునని భాష్యం చెప్పి తమతప్పుచేతల్లో నడిచే వాళ్ళకు పట్టాలు ఇస్తే సెటిల్మెంటు ఆఫీసర్లను వేయించుకుని, అందుకు తగ్గ రాజకీయబలం సమకూర్చుకొని కలప దొంగలు రంగంలోకి దిగారు. ఇటువంటిభూములు రిజర్వు పారెస్టులో కలిసిపోకుండా ఇంతకుముందే అటవీశాఖాధికారులను కట్టుదిట్టం చేసుకొన్నారు. రిజర్వులైను పైగా వేయించుకున్నారు.

ఇలా వేలాది ఎకరాలకు విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలలో ముఖ్యంగా గిరిజనేతరులు కొద్దిమంది గిరిజనులు పట్టాలు సంపాదించుకున్నట్లు, ప్రభుత్వం ఒక కమిటీని వేసి (జి. వో. యం. యస్. 832 తేది. (8-11-1977) తనిఖీ చేయబడింది. ఈ కమిటీ సుమారు 1400 హెక్టార్లలో, ఈభూములు 10 డిగ్రీల వాలుకు మించినవని 2) వ్యవసాయానికి యోగ్యం కాని నిర్ణయించింది. ఇంకా చాలా మంది భూముల జోలికి ఈకమిటీపోలేదు. అది వేరే కథ.

ఈ కమిటీ తేల్చిన పొలాల్లో, పట్టాలు రద్దుకై డైరెక్టర్ ఆఫ్ సెటిల్మెంటు ముందు కాకినాడ, నర్సీపట్నం జిల్లా అటవీ అధికార్లు దరఖాస్తులు దాఖలు చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది. అయితే సెటిల్మెంటు అధికారులు విచారణ చాలాకాలం పడుతుండడంవలన ఈ లోపల వై. రామవరం మండలంలోనే పెరికవలస అనే గ్రామంలో పట్టాభూములలో కలప నరుక్కోవచ్చుని కాకపోతే కలప విలువకు సమానమైన బాంకు హామీలను ఇవ్వవలసిందని హైకోర్టు ఆదేశించింది.

1984 సర్వే సెటిల్మెంటు కమీషనర్ (శ్రీ) ఆచంట స్వయంగా పెరికవలస గ్రామం సందర్శించి 400 ఎకరాలుగల ఈ పొలాలు కొండలతో వాగులతో నిండి ఉన్నవని సెటిల్మెంట్ అధికారులు ఆ భూములను తనిఖీ చేయకుండా పట్టాలిచ్చారని-ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు, తీర్పునిచ్చారు. ఆయన తీర్పును హైకోర్టు ధృవపరచింది, రి. పి. 10091/83 కాని కమీషనర్ సందర్శించేనాటికే పట్టాదార్లు అడవిని అంతకుముందు తాము తెచ్చుకున్న కోర్టు ఉత్తర్వులతో నరికివేసారు. కమీషనర్ ఉత్తర్వులమీద సుప్రీంకోర్టు కెళ్ళారు.

చింతలపూడి అనే గ్రామంలో ఇటువంటి అడవి పట్టాలను సక్రమమైనవే అని సెటిల్మెంటు కమీషనర్ శివరాం తీర్పు ఇచ్చారు. పట్టాదార్లు అంతకుముందు లాండ్ సీలింగ్‌లో కొంత

భూమి ప్రభుత్వానికి స్వాధీనంచేసి పరిహారంకూడా పొందారు. పట్టాదార్లు అడవి నరికి కలప కొట్టుకుపోవడానికి అనుమతించవలసిందిగా కలెక్టరుకు, అందుకు కావలసిన రవాణాపర్మిట్లను ఇవ్వవలసిందిగా జిల్లా అటవీ శాఖాధికారులకు హైకోర్టుద్వారా ఉత్తర్వులిప్పించారు. నరికివేసిన తరువాత యూకలిప్టస్ తోటలు పెంచుతాం కాబట్టి 1980 అటవీ సంరక్షణ చట్టంప్రకారం ఇలా నరికివేయడం సబబేననే వాదన హైకోర్టు సమ్మతించింది. తమకు గల 400 ఎకరాలలో 200 ఎకరాలలో అడవి నరికివేసారు. కాని ఒక్క మొక్క వేయలేదు. ఈ దశలో ఇది స్థానిక స్వచ్ఛంద సంస్థ "శక్తి" దృష్టిలోకి వచ్చింది. వారు రంపచోడవరం సందర్శించిన న్యూ స్టైమ్ ఆంగ్లపత్రిక విలేఖరికి ఈ అడవి నరికే దృశ్యం చూపించారు. "ది రేప్ ఆఫ్ వర్జిన్ ఫారెస్ట్" అనే శీర్షికతో ఫోటోలతో సహా ఆ విలేఖరి జాన్ ఉల్వనాన్ 30-4-1987 న ప్రచురించారు.

1988 లో పట్టాదార్లు మిగిలిన రెండువందల ఎకరాల్లో అడవి నరుకుటకు కోర్టు ఆర్డర్లు తెచ్చినపుడు అటవీ శాఖ ఇలా సమూలంగా నరికివేయడం అటవీ సంరక్షణ చట్టానికి వ్యతిరేకమని వాదిస్తూ సుప్రీం కోర్టుకెళ్ళింది. "శక్తి" ఈ కుంభకోణాన్ని దర్యాప్తు చేయించాలని ఒక పిటీషన్ దాఖలు చేసింది. మే 10 న సుప్రీంకోర్టు స్టే ఉత్తర్వులిచ్చింది. కాని జూలై 11న ఆ ఉత్తర్వులను రద్దుచేసి అటవీశాఖ పిటీషన్‌ను డిస్మిస్ చేసింది. అప్పట్లో అటవీశాఖ తరపు న్యాయవాది శ్రీ చితాలే. పట్టాదార్ల తరపున శ్రీసోలీ సోరాబ్జీ వాదించారు.

కాని అదే సమయంలో "శక్తి" సహాయంతో డొక్కలూరి కర్ణయ్యనాయకత్వంలో 20 మంది గిరిజనులు హైకోర్టులో ఈ నరికివేతను ఆపుతూ స్టే ఉత్తర్వులు సంపాదించారు. మామూలుగా స్టే

ఆర్డర్ మూడువారాల తరువాత విచారణ కొస్తుంది. కాని అనేక కారణాల వల్ల వారు మే 10 న సంపాదించిన స్టే ఉత్తర్వులు జూలై 24 దాకా కొనసాగాయి. ఇంతలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు యం.వి. పి. సి. శాస్త్రి పట్టాలలో గల అడవుల నరికి వేతపై తీవ్రమైన ఆంక్షలు విధించాలని చేసిన ప్రతిపాదనలను మన్నించి 27-7-83 న రాజ్యాంగంలోని ఐదవ అధికరణం ప్రకారం గవర్నర్‌కు షెడ్యూల్డు ప్రాంతం మీద విస్తృతాధికారాలను పురస్కరించుకొని జి. వో. నెం. 10 ను రాష్ట్ర ప్రభుత్వం జారీచేసింది. జూలై 24 న గిరిజనులు తెచ్చుకున్న స్టే ఉత్తర్వులను కోరు తొలగించి నప్పటికి ఈ. జి. వో. నెం. 210 అమలులోకి వచ్చినందువల్ల అడవుల నరికివేత నిలిచిపోయింది. సుప్రీంకోరు జూలై 11న కేసు కొట్టివేశాక. జి. వో. జూలై 20న వచ్చేంతవరకు అడవులు నరకకుండా అడ్డుపడింది. - గిరిజనులు సాధించుకున్న స్టే ఉత్తర్వే.

జి. వో. నెం. 210, తమ ప్రాథమిక హక్కులకు విరుద్ధమని మని గిరిజనేతర పట్టాదార్లు చేసిన వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. గవర్నర్ ఐదవ షెడ్యూలు కింద జారీచేసిన ఉత్తర్వులు తిరుగు లేనివని కోర్టు భావించింది. పట్టాదార్లు సుప్రీంకోర్టు కెళ్ళారు. ఆ దశలో రాష్ట్రంలోకి వేరే ప్రభుత్వం వచ్చింది. సుప్రీంకోర్టు నుండి పిటీషను ఉపసంహరించుకుంటానని తను అడవి నరుకుకోడానికి అనుమతి నివ్వమని ప్రభుత్వానికి విన్నవించాడు. పట్టాదారుల తరపున ఫవర్ ఆఫ్ అటార్నీ వి. శంకర రెడ్డి. తాను అడవి నరుకుకోవడం చట్ట విరుద్ధం కాదని జి.వో, 210 కు వ్యతిరేకం కాదని ప్రభుత్వ న్యాయవాది ఇచ్చిన అభిప్రాయం కూడా ఆయన ప్రభుత్వానికి దాఖలు చేశారు. దానిమీద జి. వో. నెం. 185 ద్వారా ది 9-7-1990 న శంకరరెడ్డి ఫవర్ ఆఫ్ అటార్నీ కిందగల పొలాల్లో నరుకుకోవడానికి ఎటువంటి అభ్యంతరం చెప్పవద్దని జిల్లా అధికారులను ఆదేశిస్తూ, ప్రిన్సిపల్

సెక్రటరీ (అటవీశాఖ) ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సరికొత్త జి. వో. ను అడ్డం పెట్టుకొని అటు కోర్టు ద్వారానో, ఇటు ప్రభుత్వం నుండో పైరవీలు అడవులు నరికేందుకు పట్టాదారులు ప్రయత్నాలు ప్రారంభించారు,

ఇటువంటి ఉత్తర్వులు రాబోతున్నాయని "శక్తి"కి ముందుగానే తెలిసింది. జూలై 25 న చిప్కో ఉద్యమ నాయకుడు చండీ ప్రసాద్ భట్, శక్తి డైరెక్టరు డా. పి. శివరామకృష్ణ, బొంబాయి జర్నలిస్టు శ్రీ అరుణ్ వినాయక్, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ భండార్కార్ కలసి ఈ సరికొత్త జి. వో. ఒక పెద్ద కుంభకోణాన్ని సమర్థిస్తున్నదని-దీన్ని ఉపసంహరించవలసినదిగా కోరారు.

ఈనాడు, ఎక్స్‌ప్రెస్ - ఆంధ్రభూమి పత్రికలు ఈ కుంభకోణాన్ని గూర్చిన వార్తలు ప్రచురించ సాగాయి. ప్రతిపక్ష నాయకులు కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఆరోపించసాగారు. అంతేకాదు కాంగ్రెసుకు చెందిన తూర్పు గోదావరి అమలాపురం శాసన సభ్యుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు మొక్కలను పెంచమని ప్రజలకు చెపుతూ - ఇలా అడవుల నరికివేసే ఉత్తర్వులు ఎలా జారీ చేస్తున్నారని జిల్లా అభివృద్ధి మండలిలో ఇన్ చార్జి మంత్రి శ్రీ రోశయ్యను ప్రశ్నించారు.

ఈ జి. వో. జారీ చట్ట విరుద్ధమని "శక్తి" హైకోర్టులో 6-8-90 రిట్ పిటీషన్ దాఖలు చేసింది. పట్టాలు రద్దు చేయవలసిందిగా గిరిజనులు దాఖలు చేసిన దరఖాస్తును సెటిల్మెంట్ కమీషనర్ శ్రీ ఆనందరావు, ఎందుకు విచారణకు స్వీకరించరాదో తెలియపరచవలసినదిగా కోరుతూ 8-8-90 న పట్టాదార్లకు, రెవెన్యూ, అటవీ శాఖాధికార్లకు నోటీసులు జారీచేశారు.

పట్టాదార్లకు గల 209 హెక్టార్లలో 189 హెక్టార్లు కొండలని, తెలుగు గిరిజన మాగాణి సమారాధన సర్వేయర్లు సబ్ కలెక్టరు రంపచోడవరంకు సమర్పించిన పట్టాలను, వివరాలను గిరిజనులు కమీషనరుకు సమర్పించారు.

చింతలపూడి గ్రామస్తులు 26వ తేదీన తమ గ్రామం వచ్చిన హైదరాబాదు దూరదర్శన్ బృందం వారితో మాట్లాడుతూ తమ పెద్దలు పట్టాదార్లకు అమ్ముడు పోయారని - తాము మాత్రం అడవుల నరక నివ్వమని, తమ గ్రామస్థులను బూకరించి దిగువవారు పట్టాలు తెచ్చుకున్నారని అడవులు నరికితే వర్షాలు పడవని చెప్పారు. దూరదర్శన్ హైదరాబాదు జూలై 30 న 'సాక్షి' లో ఈ గ్రామస్తులతో ఇంటర్వ్యూ ప్రసారం చేసింది.

ఇది ఇలా ఉండగా ది 24-7-90 న పీపుల్స్‌వార్ గ్రూప్ మారేడుమిల్లి పోలీసుస్టేషన్ ఎదురుగా చింతలపూడి అడవులు బడా కాంట్రాక్టర్లకు అన్యాక్రాంతం కానిచ్చేది లేదని పోస్టర్లు అంటించినట్లు అన్ని వార్తాపత్రికలు వ్రాశాయి. ఒకప్రక్కన కోర్టులద్వారా పత్రికల ద్వారా పోరాడుతూ వేరొకప్రక్క గవర్నర్‌కు, ముఖ్యమంత్రికి శక్తి మెమోరాండం కూడా పంపింది.

ది 20-8-90 న పి. శివరామకృష్ణ (శక్తి) రంపచోడవరం ఇచ్చిన అభ్యర్థనను పురస్కరించుకొని జి. వో. 185 అములులోకి రాకుండా నిలిపివేస్తున్నట్లు (మెమో నెం. 20940 for II/190-1) అటవీశాఖ ప్రధాన కార్యదర్శి చీఫ్ కన్సర్వేటర్‌కు తూర్పు గోదావరి కలెక్టరుకు తెలియచేశారు.

—*—

# అడవి సంరక్షణ (చట్టం) ఒక అనాథ

అడవుల నరికివేతవల్ల నష్టాలు వెంటనే కనిపించకపోయినప్పటి మానవజాతి మనుగడకు ముప్పు తెస్తున్న పర్యావరణ సమస్యల్లో ఇదొకటి, వాతావరణ కాలుష్య ప్రభావం వెంటనే తెలుస్తుంది. దీన్ని నిరారించడానికి భారత ఆరోగ్య పరిశోధనా సంస్థ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి) కాలుష్య పరిశోధనా సంస్థ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ టాక్సికాలజీ) ఇలా ఎన్నో స్వతంత్ర సంస్థల పరిశోధనాపత్రాలు మేధావుల అభిప్రాయములు ఉట్టంకించవచ్చు. వీటిని ఉదహరించి కోర్టుల్లో కేసులు గెలిచిన సందర్భాలు కూడా ఉన్నాయి. కాని అడవుల నరికివేతకు అక్రమాలను నిరూపించడానికి దురదృష్టవశాత్తు ఎటువంటి అధ్యయనాలు లేవు. ఇటువంటి కేసులు కోర్టుల్లో వేసినప్పుడు ప్రతివాదులైన పరిశ్రమలు — వారికి లైసెన్సు ఇచ్చిన అటవీ శాఖ ఇద్దరూ కలసి ఒకరినొకరు సమర్థించుకుంటారు. పట్టణాలకు వందల మైళ్ళ దూరాన అడవుల్లో ఏం జరుగుతుందో పత్రికలు, మేధావుల దృష్టికి తీసుకురావడం - కోర్టుల్లో నిరూపించడం చాలా కష్టం. ఫారెస్టు గార్డు, కాంట్రాక్టరు దయదాక్షిణ్యాల మీద బతికే గిరిజనులు ఈ అక్రమాలకు వ్యతిరేకంగా సంఘటితమై ఎదిరించడం అరుదుగా జరుగుతున్నా ఆ వార్తలు అంతగా పట్టణాలను కదిలించవు.

1980లో కేంద్ర ప్రభుత్వం అడవి సంరక్షణకు చట్టాన్ని చాలా పటిష్టంగానే రూపొందించింది. ఇది అమలు చేయడానికి కాన్పూర్, బొంబాయి, కలకత్తా, మద్రాసుల్లో చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు హోదాగల అధికారులను నియమించింది. వారు అడవులకు సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చే లీజులు, చేసే చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, వీటిల్లో అక్రమాలు వీటన్నింటిగూర్చి కేంద్ర ప్రభుతా ।। వేదించి తగు ఆదేశాలివ్వించాలి. కాని ఈ అధికారులకు

రాష్ట్ర ప్రభుత్వంలోని సాటి అధికారుల మీద నిఘావేయడం ఇష్టం లేని పని అయింది. దానితో 1980 అటవీ సంరక్షణ చట్టానికి కోరలు లేకుండాపోయాయి. ఇది కేవలం రాష్ట్రాల ప్రాజెక్టులను పెండింగులో పెట్టడానికి పనికి వచ్చే రాజకీయ సాధనంగా తయారైంది.

అటవీ సంపదను భారీగా తరలించడానికి దారితీస్తున్న ప్రధాన మార్గం అక్రమ రవాణా. ఈ అక్రమ రవాణాల కారణం, అటవీశాఖ రూపొందించే రవాణా విధానాలే. ఎక్కడో కారడవుల్లో కూపులు తీసి కలప రవాణా చేశాక, మిగిలిపోయిన పుల్ల పోగుచేసి రవాణా చేసుకొని అమ్ముకొనే అవకాశాన్ని అటవీశాఖ పుల్ల కాంట్రాక్టర్లకు బహిరంగ వేలం ద్వారా కట్టబెడుతుంది. వారికి లోతట్టు అడవుల్లోంచి తిన్నగా పట్టణాలలోకి రవాణా చేసుకొనడానికి పర్మిట్లు ఇస్తారు. పుల్ల కాంట్రాక్టర్లను ఇలా అడవుల లోపలికి అనుమతించ తగదని, వారు రిజర్వ్ అడవిని నరికివేస్తున్నారు - పైగా గిరిజనులకు ఋణమో పణమో ఇచ్చి పుల్ల నరికించి రేంజిస్థాయి అధికారులను లోబరచుకొని అక్రమ రవాణా చేస్తున్నారనే ఆందోళన తరచు తూర్పు గోదావరి జిల్లాలో పత్రికల కెక్కుతుంటుంది. అడవి అభివృద్ధి సంస్థ పెంచిన ప్లాంటేషన్లలో మిశ్రమజాతుల పుల్ల తోలుతున్నామని తప్పించుకుంటున్నారని, ఒకవేళ రవాణా అడ్డగిస్తే ఈ సంస్థ, అది తమ ప్లాంటేషనులో పుల్లేనని కాంట్రాక్టర్లకు మద్దతుపలుకుతుందని అటవిరక్షణ విభాగం నిస్సహాయత వ్యక్తపరుస్తుంది. ప్లాంటేషన్లు నాసై పీలగా ఉంటాయి. ఇలా అక్రమంగా పుల్లతోలుకునే ఆశతోనే కాంట్రాక్టర్లు హెచ్చురేటుకు పాడుతుంటారు. అటవీ అభివృద్ధి సంస్థ తమకు లాభాలు వచ్చాయని ప్రకటిస్తుంటాయి. ఈ లాభాల్లో రహస్యం ఇది.

ఎప్పుడో వేసిన అంచనాల ప్రకారం ముడిసరుకు అడవిలో ఉండదు. కాని అంచనాల ప్రకారం పర్మిట్లు లైసెన్సులు ఇవ్వక తప్పదు. చుట్టు

పట్ల అడవినరికి ఆ పరిమిట్లకు సరిపడా తోలుకోడం సాధారణంగా జరుగుతుంటుంది. పాడుకున్నారు అనే సానుభూతితో తనిఖీ అధికారులు చూసీచూడనట్లు ఊరుకుంటారు.

మరొక సమస్య కొలతలకు సంబంధించింది. సాధారణంగా ఒక లారీకి 7 – 8 టన్నుల కొలతగల, పుల్లవెదురుకు అటవీ శాఖ రవాణా పర్మిట్లు ఇస్తుంది. కానీ రవాణాదార్లు. 10–12 టన్నులు పుల్లలారీకెక్కిస్తారు. పేపరుమిల్లులు బహిరంగ మార్కెట్‌లో వర్తకులు సరుకును తూనిక ప్రకారం తీసుకుంటారు. కాని అటవిశాఖ మాత్ర కొలతల ప్రకారమే అమ్ముతుంది. అడవిశాఖ తూనిక యంత్రాలు యోగించి బరువు ప్రకారం మాత్రమే, పుల్లవెదురు, డిపోలలో మాత్రమే అమ్మాలని కూపులలోనుండి డిపోలకు రవాణా అటవీశాఖ ఆధ్వర్యంలో మాత్రమే జరగాలనే డిమాండ్ ప్రభుత్వం వైఖరీ ఇంకా స్పష్టం కాలేదు. పేపరు మిల్లుకు సరఫరాచేసే వెదురు మాత్ర అటవీశాఖ ఈ యేటి నుండి స్వయంగా నరికించి సరఫగా చేస్త నంటున్నది.

పొరుగు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లో ఈ వెదురు పుల్లవ్యాపారాలను డిపోలకు తోలించి అక్కడ మాత్రమే వేలం వేస్తారు. మన రాష్ట్రంలో గిరిజన సహకార సంస్థ అటవీ ఫలసాయాన్ని లోపలి గ్రామాలనుండి గోడౌన్లకు తరలించిన తరువాత మాత్రం వేలం వేస్తారు. బహిరంగ వేలంలో అడవిలోకి చొరబడే (దోచుకునే) హక్కును ఇక్కడ అటవీశాఖ మాత్రం కల్పించి వేలం వేస్తున్నది.

తూర్పు గోదావరిజిల్లా గిరిజన ప్రాంతంలో బొడ్లంక గ్రామ సర్పంచ్ పల్లాలరామిరెడ్డి, రంపచోడవరంలోని ప్లైవుడ్ ఫ్యాక్టరీ తమ గ్రామాలచుట్టు ఉన్న అడవులలోని మామిడిచెట్లను విచ్చలవిడిగా నరి

చేస్తున్నదని 1979 లో మారేడిమిల్లి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి గారికి ఫిర్యాదు చేసినట్లు, దానిమీద ఏమి చర్యతీసుకున్నట్లు కనిపించలేదని ప్రఖ్యాత మానవ శాస్త్ర వేత్త హేమెండార్ఫ్ ట్రైబ్స్ ఆఫ్ ఇండియా అనే గ్రంథంలో వ్రాశారు. 1987 లో హైదరాబాదులోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీలో గిరిజనులు అడవులుమీద జరిగిన సదస్సులో అప్పటి ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ వి. యస్. కృష్ణన్, అదే జిల్లా కలెక్టర్‌గా ఉన్నప్పుడు, గిరిజనులు పదే పదే పెటిగ్రాములు ఇస్తున్నందువల్ల, తానున్న గుజ్జు మామిడి వలస గ్రామ దగ్గర అడవులలో మామిడిచెట్లు, అక్రమ నరికి వేతను స్వయంగా వెళ్ళి గమనించానని, అటవీ శాఖలో ఉన్నతాధి కారుల సమక్షంలోనే తన విచారం వ్యక్తపరచారు. కాని ఇటువంటి దేమి లేదని ఉంటే అదేదో ఒకటి రెండు సంఘటనల వరకే పరిమిత మని అటవీశాఖ కోర్టులో సమర్థించుకుంటున్నది. ఇప్పటికీ ఆ అడవు లలో చెట్ల, అక్రమ నరికివేత తాలూకు గుర్తులు చెట్ల మొదళ్ళు అడుగడుగునా దర్శన మిస్తాయి.

నిజానికి గిరిజనుల ధృక్పధానికి, అడవి నిర్వహణ నిబంధనలకు ఎటువంటి వైరుధ్యం లేదు. పండ్లచెట్లు అటవీ ఫలసాయాన్నిచ్చే చెట్లు నరకడం అటవీశాఖదృష్టిలో కూడా అపరాధాలే కాని ఇటువంటివి అరికట్టలేక పోవడం వల్ల అటవీశాఖ అప్రతిష్ట పాలయింది.

కర్ణాటక రాష్ట్రంలో అడవులలో సెలెక్షన్ ఫెల్లింగ్ పేరిట ప్లైవుడ్ ఫ్యాక్టరీలు, అటవీశాఖ, తన నిబంధనలను తామే ఉల్లంఘిస్తున్న తీరును ప్రఖ్యాత శాస్త్రవేత్త శ్రీ మాధవగాడ్గిల్ విశదీకరించారు. అంతేకాక ప్రతి సంవత్సరం వెదురు దిగుబడినిమించి పేపరుమిల్స్‌కు కేటాయిస్తున్నారని కూడా పరిశోధనలో తేల్చారు. దురదృష్ట వశాత్తు అడవుల సంరక్షణ - పరిశ్రమలకు కేటాయింపు - రవాణా

విధానాలు - వర్కింగ్ ప్లానను పరిశ్రమలకోసం. కాంట్రాక్టర్లకో వక్రీకరించిన సంఘటనలమీద మన రాష్ట్రంలో ఎటువంటి అధ్యయన జరగలేదు. అడవులు అంతరించి పోతున్నాయి అంటూ మేధావు కూడా గగ్గోలుపెట్టి లాభంలేదు. అందుకు దారితీసే అవకతవక పద్ధతు లను నిరూపించనిదే ప్రభుత్వ విధానాలు మారవు.

మన అడవులన్నీ గిరిజన ప్రాంతాల్లోనే ఉన్నాయి. అడవులన దోచుకునే అధికారులను గాని, కాంట్రాక్టర్లను గాని, అడ్డుకునే శక్తి గాని, చైతన్యం గాని వారికి లేవు. పైగా గిరిజనులు క్రమంగా తమ పల్లపు భూములు కోల్పోతున్నారు. ఎన్ని చట్టాలు చేసినా వా భూములు వారికిప్పించడం ప్రభుత్వంవల్ల కావడంలేదు. ఎన్ని ప్రణా ళికలు వేసినప్పటికీ గిరిజనులను స్థిరమైన వ్యవసాయంవైపు మళ్ళిం డంలో ముందడుగు వేయలేకపోయాం. కాబట్టి "పోడు మా జన్మహక్కు" అనే నినాదానికి వంతపాడక తప్పడంలేదు. సుమారు 45000 హెక్టార్ల రిజర్వు అడవిలో గిరిజనులు పోడు చేస్తున్నారు. గిరిజనేతరులనుం భూమిని గిరిజనులకు ఇప్పించలేని రాష్ట్రప్రభుత్వం 'అత్తసొమ్ము అల్లుడ దానం చేసినట్లు, 1980 అటవీ సంరక్షణ చట్టానికి ముందునుం రిజర్వు అడవులలో గల పోడు భూములనుండి గిరిజనులను తొలగించ వద్దని, ఆ భూములకు పట్టా లిస్తామని ప్రకటిస్తున్నది.

అడవి సంరక్షణ చట్టం కేవలం రిజర్వు అడవులకే పరిమితమైనది కాదు. ఎక్కడైనా సహజ పర్యావరణాన్ని రక్షించే చట్టం అది.

రిజర్వు ఫారెస్టు వెలుపల కొన్ని వేల ఎకరాలలో గల సహజమైన అడవులకు సెటిల్మెంట్ పట్టాలిచ్చారు. అలాగే రిజర్వు అడవులలో అనేక గనులకు లీజ్ లిచ్చారు. వీళ్ల ఆగడాలను అరికట్టడంలో కోర్టుల్లో అటవీశాఖ విఫలప్రయత్నాలు చేస్తున్నది. తూర్పు గోదావరిజిల్లాలో

పెరికవలస అనేచోట 400 ఎకరాల అడవికి ఇచ్చిన పట్టా, వివాదంలో ఉండగా, ఆ కలపకు సమానమైన బ్యాంక్ హామీలిచ్చి చెట్లు నరుక్కో వచ్చని కోర్టు తీర్పు ఇచ్చింది. తరువాత పట్టాలు రద్దయినాయి కాని అప్పటికే కోర్టు ఉత్తర్వులతో అడవిని పట్టాదార్లు పూర్తిగా నరికేశారు. చింతలపూడి పట్టాలలో గల అడవులను కాపాడడంలో అటవీశాఖ సుప్రీంకోర్టుదాకా వెళ్ళి ఓడిపోయింది. కేవలం కలప తోలుకోవడానికి కాఫీ తోటలు వేసేవాళ్ల సంఖ్య పెరిగిపోతోంది.

పెదమారేడిమిల్లిలోని దట్టమైన రిజర్వ్ అడవులలో లాటరైట్ తవ్వుతున్న ఒక కంపెనీ, 50 చెట్లు నరకడానికి అనుమతిస్తే 100 చెట్లు నరికి, అదేమంటే 'మొగుడినికొట్టి మొగసాల కెక్కినట్లు' కోర్టులో వివాదానికి దిగి నెగ్గుకొస్తున్నది. ఇటువంటి సందర్భాలను తరచు స్వచ్ఛంద సంస్థలు తెలియపరుస్తున్నప్పటికీ అటవీ సంరక్షణ చట్టం అమలు పర్యవేక్షించే కేంద్ర పర్యావరణశాఖ స్పందిస్తున్నట్లులేదు.

అడవీసంపదమీద ఆధారపడిన పరిశ్రమలు పెట్టడంలో అటవీ శాఖ పెత్తనం ఏంలేదు. విశాఖజిల్లా చింతపల్లిలో స్టేట్ ఫైనాన్సింగ్ కార్పొరేషన్‌వారు, ఒక ప్లైవుడ్ ఫ్యాక్టరీకి పెట్టుబడి సమకూర్చారు. పరిశ్రమశాఖ లైసెన్స్ ఇచ్చారు. ఫ్యాక్టరీకట్ట ఇప్పుడు తనకు కలపను కేటాయించ వలసిందిగా వత్తిడి చేస్తున్నాడు, ఆ ఫ్యాక్టరీ యజమాని. సుమారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 6187 రంపపుమిల్లులు అక్రమ కలపను కొనినట్లైతే అపరాధం విధించడమే కాదు, లైసెన్సులు కూడా రద్దు చేయించే అధికారం కూడా ఇస్తూ జారీ అయిన జి. వో. మీద చాలా ఆందోళన జరుగుతుంది.

గిరిజనుల పక్కా గృహనిర్మాణం కోసం అడవి నరకడం అటవీ శాఖకు ఇష్టంలేని కార్యక్రమాలలో ఒకటి. నిజానికి అడవి నశించి

ఇల్లు వేసుకునే గడ్డి కరువై, ఉన్న గడ్డి కూడా, పేపరుమిల్లు వెదు కర్రలకు తాళ్లుగా రవాణా అవుతున్న నిస్సహాయ పరిస్థితిలో గిరిజను ఈ పెంకుటిళ్లకోసం ఆశపడక తప్పలేదు కాని ఒక్కసారిగా ఉళ్ళ ఇళ్లన్నీ కట్టించడం ప్రారంభిస్తే అడవి నశించడం నిజమే. పై జుల కోసుకోడానికి మిల్లులు అందుబాటులో లేవు కాబట్టి శేతచెట్లనే నరి దూలాలుగా వేసుకుంటున్నారు. అటవీశాఖ అడవి అంతా నరుక్కు పోతుంటే లేదుగాని మేం ఇళ్లు కట్టుకుంటే అడ్డుకుంటారా అని ఎదురు తిరుగుతున్నారు గిరిజనులు. ప్రభుత్వ సామిల్లులు ఈ ఇళ్లకు నాణ్య మైన రీపర్ కూడా సరఫరా చేయడంలేదు.

అడవిని కాపాడడంమీద గిరిజనుడికి ఇవేళ ఆసక్తి లేదు. నేను ముందు నరికి నాలుగు సొమ్ములు సంపాదించకపోతే కాంట్రాక్టరు, లేదా అటవీశాఖ కొట్టుకుపోతాడు. ఇది అతని ధోరణి. ఇది చాలా దురదృష్టకరమైన పరిస్థితి. అడవిని రక్షించవలసింది అక్కడ ఉండే గిరిజనుడు. ఎక్కడో పట్టణాలలోని నాగరికులుకాదు. అధికారుల అవినీతి, దాన్ని సొమ్ము చేసుకొనే కాంట్రాక్టర్ల దోపిడీ భూమిని కూలీని ఇప్పించడంలో ప్రభుత్వం వైఫల్యం, వీటిల్లోంచే తీవ్రవాదు సమస్య ఉద్భవించి పరిస్థితి జటిలమైందని మనం గుర్తుంచుకోవాలి.

గిరిజన ప్రాంతాల్లో పట్టా పొలాల్లో వ్యవసాయానికి అడ్డమొచ్చే చెట్లు, గాలికి పడిపోయిన చెట్ల రవాణాకు, రెవిన్యూశాఖ సూచనల మేరకు, అటవీశాఖ రవాణా పర్మిట్లు ఇస్తుంది. లంచాలుపోసి పర్మిట్లు సంపాదించుకొని లారీలు పెట్టుకొని తోలేస్తోమత మాకు లేదు – అమ్మ పెట్టండి అని మారేడుమిల్లి మండలం గిరిజనులు అడుగుతున్నారు. దీనిలో సాధకబాధకాలు చర్చించే శ్రద్ధ లేదు అధికారులకు. అందువల్ల అయినకాడికి నరికి, అడ్డమొచ్చినవాడిని బెదరించి, పుల్లసాహుకార్లతో చేతులు కలిపి తోలుకోడమొకటే మిగిలింది ప్రజలకు. గిరిజనాభివృద్ధి

వైఫల్యం - అటవీశాఖ ప్రొప్రైటర్ మనస్తత్వం - అడవుల నాశనానికి దారితీస్తుంది.

లోతట్టు గిరిజన గ్రామాలకు రోడ్లు వేయడానికి అడవులను నరికివేయాలని, అటవీ సంరక్షణ చట్టం అడ్డుగా ఉందని సంక్షేమశాఖ వారు అంటున్నారు. ఇలా అనడం దురదృష్టకరం. రోడ్లప్రక్క గిరిజనులు ఇదివరకటికంటే దుర్భరదారిద్ర్యంలో మగ్గుతున్నారు. అడవులు నరికివేసి పుల్ల అమ్ముకుంటున్నారు. ఇప్పటికే అడవులలో వేసిన బాటలు, నిర్వహణ లేక గిరిజనులపాలిట యమకూపాలుగా మారాయి. రోడ్లువేయడం, కనీససౌకర్యాలు యుద్ధప్రాతిపదిక మీద కల్పించడంవల్ల గిరిజనప్రాంతం అభివృద్ధికాదు, కాంట్రాక్టర్లు అభివృద్ధి అవుతారు. ఉన్నకాస్తా అడవిని కబళిస్తారు. ఈ రోడ్లవెంట బస్సులెలాగో ఇప్పట్లో తిరగవు. చావుబతుకులలో ఉన్న రోగిని తెచ్చేందుకు కనీసం అంబులెన్స్ సమకూర్చే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేదు.

అడవిని రక్షించే బాధ్యత అటవీశాఖది. కాని ఆవు చేలో మేస్తుంటే దూడలు గట్టున మేయవు. కాంట్రాక్టర్లను మన్నించే ధోరణిని మానుకోనంతవరకు సామాన్య జనానికి నీతులుచెప్పే అర్హత రాదు. కాని కాంట్రాక్టర్లు, పెట్టుబడి, అవినీతి, లేకుండా ఈ నాగరికత నడవదు మరి.

ఎన్ని ప్రత్యామ్నాయాలు కనిపెట్టినప్పటికీ, పుల్లలొకటే పేదప్రజలకు అందుబాటులో గల ఇంధనం. కెనడియన్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అథారిటీ (CIDA) సామాజిక అడవుల పెంపకం ప్రజలకు లాభదాయకంగా లేదని, ఇక్కడకూడా దళారీలే బాగుపడుతున్నారని, రవాణాకు పర్మిట్లు పొందగలుగుతున్నారని అభిప్రాయపడింది. (1988 నివేదిక) జనాభా వేగంగా పెరుగుతున్న గిరిజనప్రాంతాలలో, ప్రజలుకాని, గిరిజనాభివృద్ధి సంస్థలుకాని వంటచెరకు కలపచెట్లను

పెంచడానికి ఉత్సాహం చూపించడం లేదు. కారణం ప్రక్కన అడవి ఉండగా ఇది పెంచడం లాభసాటిది కాదు. పెంచినప్పటికి ఇక్కడి రవాణామీద అంతకు లెక్కన. కాబట్టి చిక్కులను కొని తెచ్చుకోవడమే అవుతుంది.

కాని అవసరాలు పెరుగుతున్నకొద్దీ సరఫరాలను కూడా అరికట్టలేము. ఈ అవసరాలకు తగిన విధంగా వనరులు పెంచి, సక్రమంగా సరఫరాలు జరిగే విధానం మీద పదే పదే చర్చ జరపవలసి ఉంది. కాని ప్రతి పత్రం ''అఫిషియల్ యూజ్ ఓన్లీ'' ''కాన్ఫిడెన్షియల్'' అని దాచిపెట్టుకుంటారు. అటవీశాఖలోనైతే, కూలీలకిచ్చే రేట్లు (ఫారెస్టు షెడ్యూలు రేట్లు) కూడా 'కాన్ఫిడెన్షియల్' పత్రమే. సమాచారం తెలియనప్పుడు ప్రజ లెలా ప్రభుత్వ ప్రయత్నాలలో భాగస్వాము లౌతారు? అలాగే అన్ని అవసరాలకు అడవిని బలి చేయడం, అడవులద్వారా ఆదాయాన్ని రాబట్టే ప్రయత్నాలు ప్రభుత్వాలు తగ్గించుకోవాలి.

ముఖ్యంగా విశ్వవిద్యాలయాలు, అధ్యయన సంస్థలు ఈ పరిణామాలు ప్రభావాలను గూర్చి ఎప్పటికప్పుడు పరిశోధన జరిపి ప్రభుత్వ విధానాలలో ఔచిత్యాన్ని - చర్చిస్తూ గిరిజనులకు - అడవులకు మధ్య విస్తరిస్తున్న అగాధాన్ని తగ్గించడంలో కృషి చేయాలి.

(సెప్టెంబరు 28-30 లలో తూర్పు కనుమల పర్యావరణంపై అరకులోయలో ఆంధ్ర విశ్వవిద్యాలయం జరిపిన సదస్సు, గాంధీ అధ్యయనసంస్థ హైదరాబాదులో పరిసరాలు - హక్కులు - బాధ్యతలమీద అక్టోబరు 29-30 లలో నిర్వహించిన సదస్సులోని చర్చల ఆధారంగా)

*  *  *

వెదురుపిడెం యొక్క పునరుత్పత్తికి నిమించి అధికంగా వెదుళ్ళను నరుక్కోడానికి అటవీశాఖ నిబంధనలు పేపర్ మిల్లులకు అనుమతిస్తున్నాయని ఇది సక్రమమైనది కాదని మాధవ్ గాడ్గిల్ అంటున్నారు. ఎక్కువ కర్రలు కేటాయించినందువల్ల అవి నరుక్కోడానికి పిడెం చుట్టూ కంప అంతా మిల్లులు తొలగిస్తున్నారని – ఈ ముళ్ళపొద తొలగించకుండా అన్ని వెదుళ్ళు నరుక్కోడం సాధ్యం కాదని – ఈ ముళ్ళపొద తొలగిపోయేసరికి పందులు కోతులు ఇతర జంతువులు పిడెంను లేత మొవ్వులకోసం తొక్కేస్తున్నాయని, తవ్వేస్తున్నాయని కాబట్టి పిడెం మళ్ళీ పెరిగే అవకాశాలు దెబ్బతింటున్నాయని వారి అభిప్రాయం.

(శ్రీ మాధవ్ గాడ్గిల్ సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ వేస్ట్‌లాండ్స్ న్యూఢిల్లీ సదస్సులో 1989 మే నెలలో ఇచ్చిన ప్రసంగంలో)

సామాన్యుల అభిప్రాయాలను పట్టించుకోకపోవచ్చు. శ్రీ గాడ్గిల్ వంటి శాస్త్రవేత్తల అభిప్రాయాలను, పట్టించుకోని అటవీశాఖను పర్యావరణశాఖను ఏమనుకోవాలి దీనిమీద తీవ్రచర్చ జరిగితే తప్ప – అటవీశాఖ దిగిరాదు.



# దగాపడ్డ తమ్ముళ్లు - రైవాడ నిర్వాసితులు

విశాఖజిల్లా దేవరపల్లి మండలంలో ప్రధాన సమస్య రైవాడ రిజర్వాయరు. ఈ మండలంలో రిజర్వాయరు ముంపువలన తరిమి వేయబడినవాళ్లు వేరు ప్రాంతాలలో ఆశ్రయం పొందినారు. అక్కడ వారికి ఆదాయమార్గాలు చాలా తక్కువ. రిజర్వాయరువలన వ్యసాయ ఉత్పత్తులు పెరిగినాయని చెప్పవచ్చు కానీ మునిగిన గ్రామాలకు చాలా సమస్యలు ఎదురైనాయి. వారు క్రొత్తగా బంజరులను సాగుచేయుడం మొదలు పెట్టారు. అవి అన్నీ వర్షాధార భూములు ఫలసాయం చాలా తక్కువ. కొంతకాలం క్రితం వరకు ఈ పునరావాస పొందినవారు స్థానిక రైతులు భూములలో కౌలుకు వ్యవసాయం చేసేవారు. ప్రస్తుతం ఆ రైతులు కూడా మామిడి మొదలగు తోటల వేయుటతో వీరికి జీవన మార్గమే కరువైంది. వారి గ్రామాలక అడవికి మధ్య నీరుండుటచే పశువుల మేతకు కూడా ఆస్కారం లేకుండా పోయింది.

ప్రజలు పడవలపై వెళ్లి అడవినుండి కలప తెచ్చుకుంటున్నారు ఇదివరకు అడవినుండి చింతపండు మొదలగునవి తెచ్చుకునేవారు ఇప్పుడు ఆ మార్గాలు చాలా తగ్గిపోయినవి. పిల్లలు, ఆడవారు కొండకు వెళ్ల లేకపోవుచున్నారు. బాధాకరమైన బ్రతుకును వెళ్లబుచ్చుటకు అడవిపై ఆధారపడక తప్పలేదు. పల్లపుప్రాంతములనుండి రైతులు వచ్చి వీరికి కూలీ (తక్కువగా 10 రూ.లు) ఇచ్చి అడవి కలప భూములు మొదలగునవి వీరిచే నరికించి వారు ఎడ్లబండ్లపై తీసుకుని పోవుచున్నారు. ఈ విధంగా రోజు రోజుకూ చాలా అడవి తరిగి పోతుంది.

వేగంగా అడవి తరిగిపోయి వాతావరణం కాలుష్యం జరగడమే కాకుండా, అడవిలోను, కొండలపైన పడిన వర్షములు చాలా

వేగంతో ప్రవహించడం వలన అక్కడి సారవంతమైన నేల కోతకుగురై చిన్న చిన్న కాల్వలుగా ఏర్పడి వాటితో అక్కడి ఒండ్రుమట్టినంతా రిజర్వాయర్ నందు మేట వేస్తున్నది. ఈ రిజర్వాయరుకు ముందు పరిస్థితులకు, ఇప్పటికి స్థానిక ప్రజలకు ఎన్నో బాధలు పెరిగాయి.

* * *

విశాఖజిల్లాలో శారదానది కొండప్రాంతంలోని అనంతగిరి మండలంలో పుట్టి చీడికాడ, దేవరాపల్లి మాడుగుల, పాడేరు, బుచ్చయ్యపేట, చింతపల్లి, రావికమతం, చోడవరం, అనకాపల్లి, కశింకోట, మునగపాక, అచ్యుతాపురం, యలమంచిలి, యస్. రాయవరం, రాంబిల్లి మండలాల గుండా ప్రవహించి వాకపాడులో సముద్రంలో కలుస్తుంది.

శారదా పరీవాహక ప్రాంతంలో ఆయికట్టు 1,70,000 ఎకరాలు. శోషగెడ్డ, ఎడ్లగెడ్డ, ఎలమంచిలి దగ్గర శారదాలో కలుస్తాయి. పొద్దేరు, బొడ్డేరు, రైవాడ దగ్గర కలుస్తాయి, శారదానదిమీద కోనాం, రైవాడ రిజర్వాయర్లను నిర్మించారు. 1984 లో రైవాడ పూర్తయింది.

సాగుకు, విశాఖ స్టీల్ ఫ్యాక్టరీకి ఈ రిజర్వాయర్ నీరందు తున్నది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ రిజర్వాయర్ నిర్మాణంలో నీట మునిగిపోయిన భూమి 1090 ఎకరాలు మెట్ట, 446 ఎకరాలు పల్లం (1536 ఎకరాలు) మెట్టకు ఎకరానికి రూ. 8000/-, 36 గుడిసెలకు వెయ్యి రూపాయలు చొప్పున పరిహారం చెల్లించారు. ఈ భూమి రైవాడ, బేతపూడి, జీనపాడు, జుత్తాడపాలెం, సోంపురం, బొడ్డపాడు గ్రామాలకు చెందింది. ఈ భూమిగాక ఇంకా 1100 ఎకరాలు పోరంబోకు ప్రజల సాగులో ఉండేది. దానికి పరిహారం ఏమీరాలేదు.

పై గ్రామాలతో కలుపుకొని గొడుగుమామిడిపాలెం, గోగుపాత వలసలగరువు. చిట్టాడపాలెం గ్రామాలో గల 400 కుటుంబాలకు చే ఇళ్ళస్థలం చూపించారు కాని వారు వెళ్ళడానికి ఇష్టపడడంలేదు. ఇల నిర్వాసితులైన గ్రామాల్లో సమిద, కొత్తూరు, చింతలపూడి, తామరబ, పల్లపుకోడాలు, ముకుందపురం, బేతపూడి, రైవాడ గిరిజన గ్రామాల ఇక్కడ నిర్వాసితులైనవారు మన్నెదొర, బగత, కొండదొర, వాల్మీ తెగలకు చెందినవారు.

రిజర్వాయరు నుండి నీరు వదలిపెట్టేముందు సైరన్ మ్రోగిస్తార కాని ఆ శబ్దం దూరంగా ఉన్నవారికి వినిపించక పోవుటవలన నదిలో దిగిపోవుచున్నారు. నీటిఫోర్స్ ఎక్కువగా యుండుటవలన నీటిలో కొట్టుకుపోవుచున్నారు. ఈత వచ్చినవారు బతికి బయటపడుతున్నారు రాలేనివారు చనిపోతున్నారు. బొడ్డపాడు గ్రామస్థులు 33 మంది పట్టా దారులకు 233 ఎకరాలకు చెక్కులద్వారా సొమ్ము చెల్లించారు. ఆ చెక్కులను మార్చుకొనుటకు వెళ్ళినప్పుడు గిరిజన పెద్ద అయిన వైస్ ప్రెసిడెంటు మరియు రైవాడ కరణం, మునసబు మరియు గిరిజన గ్రామ పెద్దగు కన్నయ్యదొర మొదలగువారు ఈ 33 మందిని మోసపుచ్చి ఆ చెక్కులన్నియు తీసుకువెళ్ళి "కాశి" అను గిరిజనేతరుని పేరున యు. సి. ఓ. బ్యాంకులో వేశారు.

వీరికి రావలసిన 6,00,(00/- రూపాయలు తీసుకువస్తే కాశీ 1 లక్ష రూపాయలు ఇస్తామని ఎగ్రిమెంటు వ్రాసి యిచ్చిరి. ఈ 3 మందిలో 7 గురు లాయర్ సలహాపై తమ చెక్కులపై ఉన్న మొత్త ఇవ్వమని కాశీవద్దకు వెళ్లారు కాని మీకు, నేను ఏ డబ్బు ఇవ్వన సరంలేదు, మీ దిక్కున్నచోటకు పోయి చెప్పుకోండి అని కా చెప్పాడు. వీరు లాయరుగారి ద్వారా, కాశీపై కేసు వేశారు. ఈ కేసువలన 7 సంవత్సరాలు క్రితం కాశీని, ఎ. కోడూరు స్టేషనులో బ

రోజు కస్టడీలో ఉంచినారట. వీరు కేసు వేసినపుడు వీరితో మరి ఇద్దరు కలసినారు.

వీరి పేర్లు :

1) కతరాజు దేముడు  తండ్రి ఎర్రయ్య  మన్నెదొర (కులము)
2) ముసలి దేముడు  "  అప్పలస్వామి  "
3) ముసలి కన్నాలుదొర  "  అప్పన్నదొర  "
4) ముసలి పెద్దన్నదొర  "  అప్పన్నదొర  "
5) ముసలి పోలిబాబు  "  పెద్దన్నదొర  "
6) ముసలి అమ్మతల్లమ్మ భర్త  పెద్దన్నదొర  "
7) ఉగ్గిన పోతురాజు  "
8) ముసలి దేముడు  "  పెద్దులు  "
9) ముసలి పెద్దన్నదొర  "  పోలయ్య  "

వీరి తరపున లాయర్‌గా చోడవరంలో సింహాద్రప్పడుగారు, చుండూరు వెంకట రామయ్యగారు వ్యవహరించారు. (కాశి అనే వ్యక్తి, చోడువాడ (గ్రామమునకు మునసబు) ఈ 9 మందికి కోర్టులో తీర్పు ఇచ్చిరి. వీరి తరపున లాయరు రామ్‌దేవ్‌గారు వ్యవహరిస్తున్నారు. 22 మందిచేత సొమ్ము ముట్టినట్లు సంతకము పెట్టించారు. కాని వారికి కూడా సొమ్ము అందలేదు. వీటి వివరాలు చెప్పటానికి జంకుతున్నారు. ఈ 9 మందిచేత ఏదోవిధంగా సంతకం పెట్టించాలి అని ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతము వీరి కేసు గవర్నమెంటు లాయరు చూసుకుంటున్నారు. ప్రస్తుతము ఈ సొమ్ము కోర్టులో ఉన్నది. సాక్షిగా యు. సి. ఓ. బ్యాంకువారు వ్యవహరించుటవలన, గ్రామస్తుల విజయానికి అనుకూలంగా వుంది. ఈ సాక్ష్యమువలన కాశిని అరెస్టు చేయుటకు వీలుపడింది. ఈ కేసు 8 సంవత్సరాలనుంచి కోర్టుయందే ఉన్నది.

భూమిని పోగొట్టుకున్నందున జీవనాధారంగా మేకరా
కొండకుపోయి, కలప నరికి తెచ్చుకొని, అమ్ముకొని జీవిస్తున్నా
రైవాడ గ్రామంలో ఏ ఇంటి తలుపు తట్టినా "ఏరకం కలప కావాలి
అన్న ప్రశ్నే ముందు వస్తుంది.

23-12-90 రైవాడ గ్రామస్తుడు ఒకడు 4, 5 నెలల నుం
దాచుకొన్న కలప మొత్తం ఒక లారీ లోడును ఫారెస్టు అధికారు
పట్టుకున్నారు.

స్త్రీలకు, సంవత్సరానికి ఒక నెల మాత్రమే (ఆగస్టు) ప
వుంటుంది. తక్కిన రోజులలో కోవురుగడ్డితో, చులక తయా
చేస్తారు.

సంజీవిపురమువద్ద ఉన్నటువంటి సంజీవ పర్వతమును క్వారీగ
చేసి నాశనం చేస్తున్నారు. ఈ పర్వతమునందు ప్రాచీన శిలావ్ర
వుండేవి. కాని ప్రస్తుతం కనబడటంలేదు. ఒక గుహ కూడ
పాడుబడి వున్నది.

శారదా పుట్టినచోట, సుంకరమెట్ట వద్దనుండి, ఈ వర్షపునీటితో
రాళ్లు, చెట్లు కొట్టుకువచ్చి అనంతగిరి మండలం, పెదకోట అ
గ్రామంలో, కాలువకు అడ్డంగా పడివుండటంవలన, నీరు పొం
గ్రామమువిూదికి వచ్చి ఇళ్లను, మనుష్యులను ముంచెత్తినది
20 పశువులు, 20మంది మనుషులు కొట్టుకుపోయినారు. గ్రామమంతా
రాళ్లతో నిండిపోయినది. దేవరాపల్లి మండల ఎమ్. ఆర్. ఓ. గారు
ఆ స్థలానికి వెళ్ళి, గుర్తించిన శవాలకు నష్ట పరిహారంగా రూ. 5000
2500 ల చొప్పున ఇచ్చినారు. 14 శవాలను గుర్తించినారు. 1
బస్తాల బియ్యం కూడా ఇచ్చినారు. తరువాత స్పెషల్ ఆఫీసర్లు
అనంతగిరి వారికి ఆ శవాలను అప్పగించారు. ఆ వరద నీటితో కొట్టుకు

వచ్చిన ఇసుక, కలప, ఒండ్రు అంతా కలసి రైవాడ రిజర్వాయరులో 18 అడుగుల ఎత్తున మేట వేసినది. ఈ కొట్టుకు వచ్చిన శవాలు, రిజర్వాయరులో 3 రోజులు వున్నవి. వీటిని తీయ ప్రయత్నించి, విఫలమైనారు. సుమారు 300 ఎకరాలు ఇసుకతో నిండి, వ్యవసాయానికి పనికిరాకుండా పోయింది.

చెరువులో నీరు అధికమై, గట్లు తెగకొట్టి పొలలాపై, గ్రామాలపై పొంగి ప్రవహించినది. కాశీపురం పెద్దచెరువు విరగ కొట్టడంవలన పొలాలలో గల వరిపంటంతా కొట్టుకుపోయినది. కొత్త పెంటవద్ద చెరువుగట్టు విరగకొట్టి కొత్తపెంట గ్రామాలోకి పారినది. పంట కొట్టుకుపోయినది. ఈ వరదనీరు 10 గేట్లునుంచి వదలిపెట్టినా, ఇంకా అధికంగానే ప్రవహిస్తూ ఉన్నది. రిజర్వాయరు కెపాసిటి 114 మీటర్లు అయితే, 116 మీటర్ల నీరు వస్తూనే వున్నది. ఎరకాలమ్మ గుడివద్ద రిజర్వాయరు గట్టు కృంగిపోయిందని తెలిపారు. కొత్తపెంట గ్రామస్తులు, ఊరినే ఖాళీచేసి వెళ్ళిపోయినారు. తరువాత మరల గ్రామానికి చేరుకున్నారు.

* * *

పూర్వం విజయనగరం సంస్థానం నుండి, విజయరామరాజు సమయంలో వేటలో సహాయం చేసినందున "ఉగ్గిన ఎరన్నదొర" అనే గిరిజనుడికి 1250 ఎకరాలు ఇనాంగా బేతపూడి మొకాశా ఇచ్చిరి అని గ్రామస్తులు తెలిపిరి.

ప్రస్తుతం రాజన్నదొర మనుషులు ఉన్నారు.

1. ఉగ్గిన రాజన్నదొర
2. ఉగ్గిన సూర్యనారాయణ
3. సింహాద్రప్పన్న దొర

ఈ మొకాసా మొత్తం గిరిజనేతరులు అయిన దేవరాపల్లి కాశీపురం, రైవాడ, నాగయ్యపేట గ్రామస్తులు అయిన వెలమకాపు యాదవులు ఆక్రమించి యున్నారు.

వీరి భూములు 1 ఎకరం భూమికొని 10 ఎకరాలు ఆక్రమించడం ఈ విధంగా ఈ గ్రామస్తులు భూమిని ఆక్రమించినారని, ఆ గ్రామ మహిళామండలివారు తెలిపిరి.

ప్రస్తుతం ఈ గ్రామంలో ఉన్న కుటుంబాలు - 22

ప్రస్తుతం గిరిజనులకు ఉన్న భూమి - 0.55 సెంట్లు.

ప్రస్తుతం వీరు మొగరాయి కొండపై ఆధారపడి జీవిస్తున్నారు.

సేకరణ : శివాజీపాత్రుడు, సంఘమిత్ర
శారదా మహిళామండలి.

# అడవి రిజర్వ్‌గా చేసిన తొలిరోజుల్లో గిరిజనుల అనుభవాలు

## "పెయిన్స్‌వారికి ఫారెష్టి వేయండిగాని-యేజన్సీ ప్రజలకు ఫారెష్టివేసి దుఃఖపెట్టకండి"

10-5-1931 న తూర్పు గోదావరి జిల్లా మారేడుమిల్లి మండలం

పుల్లంగి గ్రామ గిరిజనుడు

శ్రీ పూసర్ల బాలేశు గవర్నమెంటువారి మీద మోపిన నేరములు-1

సీ. అన్ని డిపార్టుమెంట్లు అనుకూలమే గాని -
ఫారెస్ట్ డిపార్టుమెంటు పరమ శత్రువు
అడివంత ప్రజలకు ఆధారమై ఉంటె -
అడవి కట్టేసి రన్యాయముగానూ
బ్రతుకు పడిపోయెనని భ్రమసి ప్రజలందరూ -
దుఃఖించుచున్నారు మిక్కుటముగా
బీద ప్రజలందరూ బిరబిరా నడవికి - వెళ్లి కూరానార వెతికి వెతికి
దుంపకూరాతీసి గంపలో పెట్టుకొని -
ఇంటికి రాబోతె ఇదొకతంటా
గంపకు ఒక అణా కావడికి రెండణాల్ -
గట్టిగా పెట్టుకొని కదలనివరూ
అడవంత దిరిగియు ఆకలి దప్పులతో - వచ్చినవారికి వదలకుండె
ఉసూరుమని ప్రజలంత ఉరెల్లదిరిగియు - చాలా కష్టపడి సంపదించి
తెచ్చి చెల్లించియు సెలవు దీసికొని -
అపుడుగాని ఇంటికి అరుగరయ్యె
తేనె మైనమువల్ల తెలగాలు కోయలు -
బతికేటి బతుకంత భంగమాయె

కోమట్లు మాలలు కొని యమ్మినందున -
వచ్చేటి లాభములు వరదగలి
ఊర్లు పాడాయెను ఉద్యోగములు పోయె -
పరగ్రామమున ప్రజల్ పాట్లుపడి
మానులను పెంచియు - మనుష్యుల జంపియూ -
ధనము సంపాదించె దారి యిదియా

వచనం: గవర్నమెంటు సొమ్ముగావలసియుంటేను వేరెమార్గము జూచి వెతుకరాదా! ధనము కొరకింత ప్రజలకు తల్లడింప చేయదగ నేమో తీరులే మరి వక కష్టం చూడండీ —

ఫారష్టి రిజర్వులలో ప్రయాణిస్తూ పండ్లు భక్షించినదే నేరమని జుల్మానా వేసెను ఇది ఎంత న్యాయమొ చూడండి.

ప్లెయిన్సి ప్రజయొక్క యిండ్లు వాకండ్లు తాగుళ్లు స్వరూప లక్షణములు చూడండి. ఏజన్సీ ప్రజలయొక్క ఇండ్లు తాగుండ్లు స్వరూపలక్షణములు చూడండి - ఎంత భేదము ఉన్నదో చిత్తగించండి.

నేను చూచిన తాలూకాలలో మా రంప, కోట తాలూకాలు భద్రాచలం తాలూకా జెడ్డంగి తాలూకా దుచ్చర్తి యీ తాలూకాలలో వున్న ప్రజలు మిక్కిలి బీదవారూ - ప్లెయిన్సి ప్రజలు చాకి రేవుకు దిగవొక్కిన చీరె ఖరీదుకు - యేజన్సీ ప్రజల నాలుగిండ్ల సంసారమంత పోగుచేసినా ఆ చీరె ఖరీదుకు చాలదు. ప్లెయిన్సి ప్రజలకు ఫారష్టి వేయండిగాని యేజన్సీ ప్రజలకు ఫారష్టివేసి దుఃఖ పెట్టకండి.

యేజన్సీ ప్రజలయొక్క అనుభవ పదార్థములయొక్క సంగతి చిత్తగించండి. అటవిలో ఉండె దుంపకూర పండు ఫలము జీలుగుచెక్క

మామిడిటెంకా వెదురుకొమ్ములు యీతకొమ్మలు యిప్పపువ్వులు ఇవి వారి భోజన పదార్థములు. ఇటువంటి బీదప్రజలను దుఃఖపెట్టుట ఎంతమాత్రము యిష్టము లేదు.

ధవళేశ్వరము తవ్వుగాలువద్వారా మంచినీళ్ళు జగన్నాథపురం వంతెనదాటి సముద్రములో కలిసి ఏలాగు వుప్పునీళ్లై మారిపోవుచున్నవో అలాగుననే శ్రీ జార్జి ప్రభువుల సన్నిధిలో నుంచి వచ్చే న్యాయము గవర్నమెంటు ద్వారాగావచ్చి శ్రీ కలక్టర్ల శ్రీ తహశీల్దార్ల శ్రీ యినస్పెక్టర్ల చేతుల్లో బడి అన్యాయమై మారిపోవుచున్నది.

ప్రజలకు అక్కరకురాని శ్రీ గవర్నమెంటువారికి అక్కరకు వచ్చేవి కర్ర తీసుకుపోవచ్చును. వెండి, రాగి వగైరా గనులు వుంటె న్యాయమైన వెల యిచ్చి ప్రజలకు ధర ఇచ్చి ప్రజలను సంతోషపరచి తీసుకొని పోవచ్చును. అంతేకాని సదరు తాలూకాలో ఫారష్టి చేయకూడదు. ప్రజలబతుకు పడగొట్టి దుఃఖపెట్టకూడదు.



# పరిశ్రమలకు ముడిసరుకు సరఫరాకు అటవీశాఖ

## పొట్టకోసం భూమి వదలలేక గిరిజనులు ఘర్షణ పడుతున్నారు

పెద్దూరు శ్రీకాకుళం జిల్లాలో వీరఘట్టంకు 7 కి.మీ. దూరంలో గల ఒక సవర గిరిజన గ్రామం. నాలుగేళ్ళుగా 87 గిరిజన కుటుంబాలు ఆ గ్రామంలో నివసిస్తున్నాయి. రిజర్వ్ ఫారెస్టులో ఉన్న ఈ గ్రామాన్ని వాళ్ళు కష్టపడి కట్టుకున్నారు. కట్టెలు కొట్టుకొనేటప్పుడు వారిని ఎవరూ అభ్యంతరం పెట్టలేదు.

ఈ సంవత్సరం మే నెలలో అటవీశాఖ అధికారులు వచ్చి వారు చేసిన పోడు భూములను పట్టా లిప్పిస్తామని, దానికి బదులుగా ఒక నర్సరీ పెంచడానికి కూలీ చేసిపెట్టాలని అన్నారు. అటవీశాఖకు పట్టాలిచ్చే అధికారం లేదని తెలియని ఈ అమాయకులు వాళ్ళ మాటలు నమ్మి పాతికమంది యువకులను పొలం పనులలోనుండి తప్పించి, ఫారెస్టు వారికి అప్పజెప్పారు. వీళ్ళు రెండు నెలలు కష్టపడి రెండు లక్షల మొక్కలు యూకలిప్టస్ నర్సరీ పెంచారు. రెండు బావులు తవ్వారు, ఈ కష్టానికి వీరికి చెల్లించింది రు. 300/- మాత్రమే,

గిరిజనుల పొలాల్లో వేసుకున్న బుడమ, సామ, జొన్న, కంది, బొబ్బర్లను ధ్వంసం చేయవలసిందిగా సమీపంలో గిరిజనేతరులను పురికొల్పారు. పోయి అడిగితే అటవీశాఖాధికారులు మాకేం తెలియదని దబాయించారు. వీరఘట్టం మండల రెవిన్యూ అధికారి దగ్గరకు పోతే ఆయన వీళ్ళను ఆఫీసు నుండి గెంటేశాడు.

పైరును ధ్వంసం చేయించాక అటవీశాఖ యూకలిప్టస్ నాటటం ప్రారంభించారు. మొక్క మొక్కకు మీటరు దూరంలో ప్రతి మొక్కచుట్టూ ఒక అడుగుమేర శుభ్రంచేసి మొక్కలు నాటారు. పైరులో సగం ధ్వంసమైంది. ఎదిరిస్తే అరెస్టు చేయిస్తామని బెదిరించారు.

కేవలం తమ తిండికి సరిపడ మాత్రమే గిరిజనులు పండించు కుంటారు. ఈ పంట నష్టమైంది కాబట్టి వాళ్ళకు సంవత్సరమంతా పస్తులే.

గిరిజనులు కలెక్టరుకు, జిల్లా అటవీశాఖాధికారికి, ప్రాజెక్టు ఆఫీసరుకు (సీతంపేట) ఈ విధ్వంసకాండను వివరించారు. కలెక్టరు యూకలిప్టస్ నాటటం ఆపుచేయవలసిందిగా ఆదేశాలిచ్చారు. కాని అప్పటికే ఆలస్యమైంది. పంటలు ధ్వంసమైనాయి. మొక్కలు నాటటం పూర్తయింది.

పోయిన సంవత్సరం కూడా ఇలాగే పెద్దూరుకు రెండు కి. మీ. దూరంలోగల అచ్చువలస గ్రామంలో కూడా గిరిజనుల పొలాల్లో యూకలిప్టస్ నాటి వారిని లోపలికి తరిమేశారు. ఇంకా బట్టిగూడ, మామిడిమానుగూడ, గోరాకాలనీ, గోపాలపురం గ్రామాలలో గల 160 సవర కుటుంబాలను ఇలాగే హింసిస్తున్నారు. ఈ గ్రామాల్లో సుమారు 900 ఎకరాల రిజర్వు అడవిలో ప్రజలు పోడు చేస్తున్నారు.

అచ్చువలస - పెద్దూరు గ్రామాల మధ్య సుమారు 2 కి.మీ. రిజర్వు ఫారెస్టు ఉంది. కాని దీనినిండా వున్నది డొంకలు తుప్పలే. అటువంటిచోట్ల అటవీశాఖ మొక్కలు నాటుకోవచ్చు - మొక్కలు నాటుకోవడానికి అటువంటి వేలాది ఎకరాల భూమి రిజర్వులో ఉంది. వారు ఇలా దిక్కులేని గిరిజనులమీద పడక్కర్లేదు.

పెద్దూరు మొదలైన ఈ గ్రామాల ప్రజలడుగుతున్న ప్రశ్నావళి—

1) తాము నాశనం చేసిన పంటకు పరిహారం ఎలా ఇస్తారు?

2) పైరు నాశన మయ్యాక ఎలా బతకాలి?

3) ఈ గ్రామాల ప్రజలను ఇలా తరిమేస్తే వాళ్ళు ఎక్కడికి పోవాలి?

4) ప్రక్కన వేలాది ఎకరముల భూమి ఉండగా, అటవీశాఖ గిరిజనులు చేసుకునే పొలాల్లోనే ఎందుకు సామాజిక అడవుల పథకం కింద తీసుకోవాలి?

5) గిరిజనులు పోడు చేసుకోవడం మొదలు పెట్టినపుడే ఎందుకు అభ్యంతర పెట్టలేదు?

6) అటవీశాఖ గిరిజనులకు ఎందుకూ పనికిరాని యూకలిప్టస్ మొక్కలను మాత్రమే ఎందుకు నాటాలి? 60 శాతం గిరిజనులకు పనికివచ్చే ఫలవృక్షాలు, అటవీ ఫలసాయం ఇచ్చే చెట్లు వేయాలనే ఆదేశాలను ఎందుకు అటవీశాఖ అమలు చేయదు?

సేకరణ : బెన్నీ గిరిజన సేవా సమితి,
మానాపురం, శ్రీకాకుళంజిల్లా.
అక్టోబరు 1986

తరువాత గిరిజనులు యూకలిప్టస్ మొక్కలు పీకేశారు. వ్యవసాయం సాగించారు. ప్రాజెక్టు ఆఫీసర్ వచ్చి వారి కష్టసుఖాలు తెలుసుకుని యం. అర్. ఓను గతంలో గిరిజనులపట్ల దురుసుగా ప్రవర్తించినందుకు మందలించినట్లు తెలిసింది.

— * —

# ఆంధ్రప్రదేశ్‌లో కొండపోడు చేసే జాతుల సమస్యలు

— క్రిస్టఫ్‌వాన్ ఫ్యూరర్ హైమెండార్ఫ్

భారతదేశంలో చాలా ఇతర ప్రాంతాలలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొన్ని ప్రదేశాలలో పోడు వ్యవసాయానికి తప్ప ఇతర వ్యవసాయ విధానాలకు అవకాశం చాలా తక్కువ. ఈ రకమైన వ్యవసాయాన్ని మానవ శాస్త్రవేత్తలు Slesh - burn అని Swidden విధానం అని కూడా అంటారు, దీన్నే మధ్యప్రదేశ్‌లో "బేవార్" ఈశాన్య రాష్ట్రాలలో "ఝుమ్" అంటారు.

ఆంధ్రప్రదేశ్‌లో అటవీ సంరక్షణ చట్టాలు బిగించడం పెరుగుతున్నకొద్దీ ఈ పోడు వ్యవసాయానికి అవకాశం తగ్గింది.

అదిలాబాదులో 1950 దాకా కోలాం నాయకపోడు తెగలు చేస్తూ వచ్చిన పోడు పూర్తిగా అణచివేయబడింది. ఖమ్మం, ఉభయ గోదావరి జిల్లాలు, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల్లో ఇప్పటికీ అభివృద్ధిలోని కొత్తపాతల మధ్యనున్న గిరిజనసమాజాలలో నాగలి వ్యవసాయంతో పాటూ పోడు కూడా సాగుతూనే ఉన్నది. ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాల మధ్యనున్న కొండప్రాంతాలలో పోడు విధానం గత ముప్పై ఎనిమిది యేండ్లుగా ఏమీ మారలేదు. ఇటువంటి గోగులపూడి, మోటగూడెం గ్రామాలను నేను 1941 లో మళ్లీ 1979 లో సందర్శించాను.

1941 లో పోడుచేసే తీరును "ది రెడ్డీస్ ఆఫ్ బైసన్ హిల్స్" అనే పుస్తకంలో (పేజి 79–85) వివరించాను. అది చాలావరకు

ఇప్పటికీ వర్తిస్తుంది. కాని ఒక తేడా మాత్రం ఉంది. 1940 లో కొండరెడ్డి ఒకేచోట నేలసారాన్ని బట్టి ఒకటి, రెండు, మూడేళ్లు పోడుచేసి తరువాత ఆ భూమిని వదిలేసి వేరేచోట పోడు చేసేవాడని చెప్పాను. కాని 1979 నాటికి గోగులపూడి గ్రామస్థులు చేసీ పోడు భూములు తగ్గిపోయాయి. అటవీశాఖవారు, కొండను గ్రామం ప్రక్కతప్ప రెండవ ప్రక్క పోడు చేయవద్దని కట్టడి చేశారు. కాబట్టి ఇప్పుడు రెడ్లు కొత్తచేనుతోపాటు, పాతచేను కూడా చేయక తప్పడం లేదు. మనిషి ఊళ్లో ఉన్నంతకాలం అతని పాతచేను తిరిగి చేసుకోడం అతని హక్కుగా గ్రామం పరిగణిస్తుంది.

ఎవరూ చేయని భూమి, అడవి ఊరుమ్మడివి. అయితే ఇప్పుడు ఫారెస్టువారి సరిహద్దులకు లోబడి ఉండాలి. సగటున ప్రతి కుటుంబానికీ రెండు ఎకరాల పాత కొత్త పోడు భూములుండేవి దీని నుండి 700 కేజీల రకరకాల పంటలు ప్రధానంగా జొన్నలు, సాములు పప్పుగింజలు కలిపి చల్లి పండించేవారు.

తూర్పు గోదావరిజిల్లా చోడవరానికి ఉత్తరాన ఉన్న మారేడుమిల్లి ప్రాంతంలో కొండరెడ్ల పోడుభూములు ఇంకొద్దిగా పెద్దవి ఇక్కడ ప్రధానంగా సమతలమైన భూమిలేని గ్రామాల్లో పోడు ఎక్కువ. అటవీశాఖ నిర్బంధాలు తక్కువే పశ్చిమ గోదావరి, ఖమ్మంజిల్లాలో రెడ్లు - కర్రతో పొడిచి గింజలు చల్లితే చోడవరం ప్రాంతంలో ఇనప ముక్కుగల కర్రలు వాడతారు.

ఇక్కడ ముప్పై ఏళ్ల క్రితం గ్రామంలో కేవలం పోడు తప్ప నాగలి వ్యవసాయం ఉండేదికాదు. కాని గత 10-15 సంవత్సరాలలో రెడ్లు వరి మాగాణి భూములు తయారు చేసుకున్నారు. ప్రధానంగా ముఠాదారు, పెత్తందారు కుటుంబాలు ఈ భూములు ఏర్పరచు

కున్నారు. వారికి పశువులున్నాయి కాబట్టి వాడికి పశువులు క్రమంగా మక్కువున్నారు. మోహాపురం గ్రామంలోని పెరికవలస గ్రామంలో 1941 లో కేవలం పోడు భూములే ఉండేవి. కాని 1979 లో అడవి నరికి సమతలమైన నేలలో వరిసాగు కనిపించింది. ఇదివరలో సరిపడా గింజలు పోడులో పండించుకొనేవారమని ఇప్పుడు వరిపంట తమకోసం, ఆముదాలు అమ్మకంకోసం వేస్తున్నామని చెప్పారు.

ఈ వరిసాగు ఏ సంస్థలు ప్రవేశపెట్టినవి కావు. చోడవరం, అడ్డతీగల సంతలకు రాకపోకలవల్ల వరిసాగు చూచిన రెడ్లు తాము అదే అలవాటు చేసుకున్నారు.

ఎక్కడైతే సమతలమైన భూమి - కొండవాగులద్వారా నీటి సదుపాయం, వరిసాగుకు అవకాశం కల్పించిందో అక్కడ పోడు తగ్గింది. ఎక్కడైతే అటవీశాఖ టేకు, యూకలిప్టస్ ప్లాంటేషన్లు వేసి భూములు ఆక్రమించిందో అక్కడ భూముల మీద పోడు వత్తిడి పెరిగింది. అంతేకాక జనాభా పెరిగినందువల్ల కూడా పోడు భూములకు అవకాశం తగ్గింది. కానివాడ గ్రామానికి 941 లో వెళ్ళినపుడు ఊరు పెరుగుతున్నప్పటికీ, ఇష్టమైనచోట పోడు చేసుకోడానికి తగినంత అవకాశం ఇంకా ఉంది అని వ్రాశాను. కాకపోతే పోడుకోసం కొయ్యలు నరికే ముందు గ్రామ పెద్ద (మునసబు) అనుమతి తీసుకోవలసి ఉండేది. 1979 లో చూసేసరికి 1941 లో 35 ఇళ్ళ గ్రామం 80 ఇళ్ళకు పెరిగింది. కొత్త భూముల కొరత తీవ్రమయింది. అడవిగల చోటు లేదు. ఇంటి కలపకూడా దొరకడం కష్టంగా ఉందని గ్రామస్థులు చెప్పారు. పోడు వ్యవసాయానికి, జనాభా చాలా తక్కువగల తెగల లోనే అవకాశం ఉందనే విషయానికి కానివాడ పరిస్థితి ఒక ఉదాహరణ.

పోడు వ్యవసాయం అడవులకు హానికరం; పైగా శ్రమతప్ప లాభించేదికాదు-అనే అటవీశాఖ వాదనలో కొంత నిజం లేకపోలేదు.

కొన్ని చేలు కాకపోయినా వందల సంవత్సరాలుగా పోడు చేస్తున్న కొండప్రాంతాలలోనే అడవులు ఇంకా కనిపిస్తున్నాయి. నాగలి మోపిన చోటల్లా అడవులు అదృశ్యమయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ విషయం చూడవచ్చు.

అదిలాబాదు జిల్లాలో కోలాంలు, నాయకపోడులు పోడు భూములు గాని, గోండులు నాగలి వ్యవసాయం చేసే భూములుగాని కొన్ని యేళ్లు వదిలేసేవారు. ఈ ప్రాంతాలలో ఈ శతాబ్దం మొదటి దశకం వరకు మంచి అడవి ఉండేది. అంతేకాదు; వరంగల్, ఖమ్మం, తూర్పు గోదావరి జిల్లా కొండరెడ్లు పోడుచేసే ప్రాంతాలలోనే దక్షిణ భారతదేశంలో సహజమైన అడవులు మిగిలి ఉన్నాయి.

పోడు విస్తారంగా గల ప్రాంతాలు శ్రీకాకుళం జిల్లాలో సీతంపేట, భద్రగిరి సమితిలలో ఉన్నాయి. పోడుమీద ఎక్కువగా ఆధారపడినవారు సవరలు. వీరుండే ఎత్తయిన కొండల్లో శాశ్వత వ్యవసాయానికి అవకాశాలు సున్నా. చాలా ఇరుకైన వాలులో చెట్లు నరికి కాల్చి బూడిదలో పొడిచి విత్తనాలు వేసి తృణధాన్యాలు పండిస్తున్నారు. నరికేసిన తరువాత ఆ మొద్దులను అలాగే వదిలేస్తారు. కాబట్టి భూమి సడలదు. మట్టికొట్టుకుపోయే అవకాశాలు తక్కువ. కొన్ని మొద్దులు తిరిగి చిగురించి తుప్పలు బలిసి రెండవశ్రేణి అడవులు తయారౌతాయి. రాళ్ళు క్రింద నేలలో చెమ్మ కాస్తాయి; సవరలు సాధారణంగా రెండేళ్ళకొకసారి పోడుభూమి మారుస్తారు. ఒకోసారి ఇలా మూడేళ్లపైన కూడా వదిలేస్తారు. భూమి సారాన్ని కాపాడు కోవడానికి ఇంత తక్కువ కాలం సరిపోవడం ఒక ఆశ్చర్యకరమైన విషయం.

నీటి సౌకర్యం—అనువైన వాలం ఉన్న కొండవాలుల్లో సవరలు కోటరాతితో పటిష్టమైన చెట్లు కొట్టి కోట పొలాలు తయారు చేస్తారు.

ఇలా కోట పొలాలు తయారు చేసుకోవడంలో వారు సిద్ధహస్తులు. ఈ రకంగా పోడు, పక్కనే కోట పొలాలు (పక్కనే సరిహద్దు రాష్ట్రం ఒరిస్సాలో బోండో తెగల వ్యవసాయ విధానాన్ని తలపిస్తాయి.

సవరలు జాతాపులు గ్రామంలో వేర్వేరు వీధులలో ఉంటారు. జాతాపులు కొండలకింద చదునైన భూములు, సవరలు కొండపైన వాలు భూములు. ఇలా వనరులు మీద వారి దృష్టి ఉంటుంది. చదునైన భూములను జాతాపులు నాగలితో దున్నుతారు. వీరు కూడా దగ్గర కొండలలో పోడు చేస్తారు.

కొండదొరలు, జాతాపులు, సవరలు మనుగడలో పోడుకు గల పాత్రను ప్రభుత్వం గుర్తించి చిన్నచిన్న ప్లాట్లకు భూమి పట్టాలిచ్చింది. కాని అదిలాబాదు జిల్లాలో అటవీశాఖ నిరంతర పోరాటం సాగించి కోలాములను తరతరాలుగా చేసుకుంటున్న భూములనుండి తరిమి కొట్టింది. కాని శ్రీకాకుళం జిల్లాలో చాలా కొద్ది విస్తీర్ణం మాత్రమే అటవీశాఖ రిజర్వ్ చేయగలిగింది. ఇక్కడ ప్రభుత్వం గిరిజనుల తరతరాల నివాసాన్ని, భూములను అంగీకరించి కొండలు లోయలు వారి వినియోగానికి వదిలేసింది.

అదిలాబాదుకు, శ్రీకాకుళంకు పాలకవర్గం దృక్పథంలో ఈ తేడా మొదట నక్సలైట్ ఉద్యమం శ్రీకాకుళంలో పుంజుకున్న ప్రభావం కావచ్చు.

(అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి, హైదరాబాదులో 'గిరిజనులు - అడవులు' సెమినారులో ప్రసంగం. జనవరి 1987.)

***

# విశాఖనగరం పెరుగుతోంది - కాని ఈ గ్రామాల పరిస్థితి ఎలా బాగౌతుంది ?

విశాఖ జిల్లాలో మాడుగుల చోడవరం | మండలంలో పనిచేసే " వికాస "

అనకాపల్లి | మండలంలో శారదావాలీ డెవలప్‌మెంట్ సొసైటీ

నరసింగబిల్లి గ్రామంలోని " ఆర్క్ "

తిమ్మాపురం గ్రామంలోని " సీడ్స్ "

మాడుగుల, చోడవరం, అనకాపల్లి ప్రభుత్వ కళాశాలల్లో 'జాతీయ సేవాపథకం విద్యార్థులు అటవీశాఖ ఉద్యోగులు వీరందరూ డిసెంబరు 89 లో చెట్లు నరికివేయడం - వాతావరణ కాలుష్యం - మొక్కల పెంపకం మొక్క ఆవశ్యకత - ఇటువంటి పర్యావరణ విషయాల మీద ఆయా గ్రామాల ప్రజలను చైతన్యవంతులు చేయడానికి పాదయాత్ర, సమావేశాలు ప్రదర్శనలు జరిపారు. స్వచ్ఛంద సంస్థల సమన్వయ కృషికి ఈ పాదయాత్ర ఒక నిదర్శనం.

వికాస పనిచేసే గ్రామాల్లోని ఒంద్రుపీధి, సత్యవరం, గదబేరు, కృష్ణంపాలెం, కామకొండ, కొండ్రవీధి, గారవరం, మాడుగుల మండలంలో గిరిజనులు అధిక సంఖ్యలో గల గ్రామాలు, గ్రామాలు షెడ్యూల్డు చేయబడలేదు. అంతేకాక, గిరిజనాభివృద్ధి పథకాలు కూడా వీరికి దక్కడంలేదు. వీరు చాలావరకు కట్టెలు కొట్టుకొని బతుకుతారు. ఈ గ్రామాల గిరిజనులు అటవీ ఫలసాయం ఏరుకోడానికి కూడా వీలు లేకుండా ఉంది. ఈ గిరిజనులకు ఒకటి. అర ఎకరం పొలాలున్నాయి. మెట్ట పంటలు జొన్న, సామ, వేరుసెనగ, బొబ్బయి, చెరుకు పండి

స్తారు. కొండవాగు, గ్రామాలమధ్య ప్రవహిస్తున్నప్పటికి పొలాలు ఎత్తుగా ఉండడం వల్ల వీరికి ఏమి ఉపయోగ పడడంలేదు.

పాదయాత్ర సందర్భంగ సీడ్స్ సంస్థ, అటవిశాఖవారు మొక్కలు సరఫరా చేశారు. అటవీశాఖ ప్రచార విభాగం వారు మారుమూల గ్రామాల్లో కూడా: అడవులు, వన్యప్రాణులు మొదలైన విషయాల మీద డాక్యుమెంటరీ చిత్రాలు చూపించారు.

శారదావాలీ అభివృద్ధి సంస్థ 1985 నుండి అనకాపల్లి మండలంలో తుమ్మపాల గ్రామం కేంద్రంగా పనిచేస్తున్నది. స్త్రీలకు, రైతులకు, రిక్షావాలాలకు సంఘాలు ఏర్పరచడం, వయోజన విద్య, అనియత విద్య, బంజరు భూముల అభివృద్ధి మొదలైనవి వీరి కార్యక్రమాలు.

కాలుష్యం :– తుమ్మపాల గ్రామంలో చాలా పెద్ద సుగర్ ఫ్యాక్టరీ ఉంది. మురుగు, కాలుష్య ప్రవాహాలకు సరియైన ఏర్పాట్లు లేవు. మెలాలాసిస్ కాలుష్యం నిలిచిపోయి భూగర్భ జలాలలోకి దిగి తాగే నీటిరంగును మార్చేసింది. ఈ నీళ్లుతాగి మనుషులు, పశువులు తీవ్ర అనారోగ్యానికి గురౌతున్నారు.

చెరువులలో పూడిక :– చెరువులు ఈ ప్రాంతంలో పూడిక పడిపోయాయి. గుర్రపుడెక్క బలిసిపోయింది. వర్షాలు సరిగా లేక, చెరువులు పూడికవల్ల భూగర్భజలాలు మరీ లోపలికి పోయాయి. ఇదివరకు 40–50 అడుగులలో నీళ్ళు పడేవి. ఇప్పుడు 80–90 అడుగుల లోతు వెళ్ళాల్సి వస్తుంది.

విశాఖ స్టీల్ప్లాంట్కు, ఇతర కట్టడాలకు సరఫరాకు విచ్చలవిడిగా క్వారీలు, క్రషర్లు పెరిగిపోయాయి. చాలావాటికి లైసెన్సులు

లేపు. ఈ క్రషర్లనుండి వచ్చే దుమ్ముపడి, పండ్లచెట్ల దిగుబడి దెబ్బ తింటుంది. జీడిమామిడి, మామిడి పూతమీద ఈ దుమ్ముపడి పర పరాగ సంపర్కం లేక అవి ఫలదీకరణం చెందడంలేదు.

ఇటుక బట్టీలు పెరిగిపోయాయి. చెరువులలో ఒండ్రు ఇటుకల తయారీకి బాగా పనికి వస్తుంది. అంతేకాకుండా, రైతులు మట్టి తీసు కోడానికి పొలాలు ఐదేళ్లకు 10000-15000 రూపాయిలకు కౌలు కిస్తున్నారు. సారవంతమైన పై మట్టి అడుగంటి ఐదేళ్ల తరువాత పొలాలు గోతులుగా మారి పనికిరాకుండా పోతున్నాయి.

దోమకాటు పెరిగి బోదకాళ్లు పై లేరియా పెరిగిపోయింది.

నవంబరు, డిసెంబరు నెలలో ఈ వివిధ సమస్యలపట్ల దిబ్బనారు జెడిపేట, ఒమ్మిలి, గడిరాయి, జంపెన, ఘాట్‌రోడ్‌లలో 4 కి. మీ. మామిడిపల్లిలో 3 కి. మీ. పాదయాత్ర, చోడవరంలో మూడు రోజులు జరిపిన యువజనోత్సవం, రిపబ్లికన్ దినోత్సవం నాడు తుమ్మపాల ఉన్నత పాఠశాల, నరిసింగబిల్లిలో జరిపిన ఉత్సవాలు, యువజన శిబిరాలు తుమ్మపాల, బొగ్గులవాడ, దిబ్బపాలెం, పూడేరు, మామిడి పాలెం వరకు 13 కి. మీ. పాదయాత్ర ఈ ప్రాంతం జనంలో ఉత్సా హం రేకెత్తించాయి. ప్రజలు అడిగినన్ని మొక్కలు సరఫరా చేయడం కష్టమైంది. ఈ ఊపు చూసి చెట్టు గుర్తుతో ఎవరన్నా ఎన్నికలలో పోటీ చేస్తే గెలిస్తారనిపించింది.

మాడుగులలో జరిగిన ఉత్సవంలో ఒక విద్యార్థిని అశోకుడు చెట్లు నాటించాడు కాబట్టే అశోక చక్రాన్ని జాతీయ జెండాలోకి తీసుకున్నారని అర్థం చెప్పింది. బొగ్గులవాడలో గ్రామ సర్పంచ్ ఊరి చెరువులో బట్టలు ఉతకడం - స్నానాలు చేస్తే ఉరుకునేది లేదని ప్రకటించాడు. తుమ్మపాలం - మామిడిపాలెం పాదయాత్రలో

కడవరకు 13 కి. మీ., ఒక 70 యేళ్ల వృద్ధురాలు ఉత్సాహంగా నడిచింది.

ఆర్టిక్, (కొత్తూరు) గాంధీపీస్ సెంటర్ బి. సి. టి, ఇన్నర్ వీల్ క్లబ్, జాతీయ సేవా కార్యక్రమం కళాశాల, ఉన్నత పాఠశాల అధ్యాపకులు, ఇండోస్విస్ ప్రాజెక్ట్, సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ వేస్ట్ లాండ్స్, ప్రతినిధులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

సేకరణ : శ్రీమతి ఉషాబాల

# భద్రాచలం రివిన్యూ డివిజన్‌లో భూముల వివరాలు

ఖమ్మం జిల్లా భద్రాచలం రివెన్యూ డివిజన్‌లో

| | పాత భద్రాచలం తాలూకా | నూగూరు తాలూకా |
|---|---|---|
| ఎస్టేట్ గ్రామాలు | 182 | — |
| ప్రభుత్వ గ్రామాలు | 162 | 112 |
| ఫ్రీహోల్డ్ గ్రామాలు | 10 | 3 |
| మహల్ గ్రామాలు | — | 87 |
| మొత్తం | 358 | 202 |

(1) 182 ఎస్టేట్ గ్రామాల్లో 2/70 కింద జరిగిన సెటిల్‌మెంట్ విచారణ వివరాలు

| | గిరిజనులు కేసుల సంఖ్య | భూమి హెక్టార్లు | గిరిజ నేతరులు | భూమి హెక్టార్లు | మొత్తం కేసులు | మొత్తం భూమి హెక్టార్లు |
|---|---|---|---|---|---|---|
| పట్టా జారీ అయినవి | 2248 | 9437-08 | 2194 | 12,004-71 | 4542 | 21,442-19 |
| తిరస్కరించినవి | 88 | 420-11 | 1298 | 4,081-24 | 1386 | 4,501-35 |
| | 3436 | 9857-19 | 3492 | 16,085-95 | 5928 | 25,943-54 |

(2) 162 ప్రభుత్వ గ్రామాలు 3 ఫ్రీహోల్డ్ గ్రామాల్లో 2/70 రైత్వారీ చట్టం కింద సెటిల్‌మెంట్ పట్టా జారీ అయిన వివరాలు

| | గిరిజనులు కేసుల సంఖ్య | భూమి హెక్టార్లు | గిరిజనేతరులు కేసుల సంఖ్య | భూమి హెక్టార్లు | మొత్తం కేసులు | మొత్తం భూమి హెక్టార్లు |
|---|---|---|---|---|---|---|
| పట్టాలు ఇచ్చినవి | 4817 | 16,358-36 | 1078 | 6,188-40 | 5895 | 22,546-76 |
| తిరస్కరించినవి | 1 | 1,92 | 1277 | 6,170-24 | 1278 | 6,172-17 |
| | 4818 | 16,360-20 | 2355 | 12,358-64 | 7178 | 28,718-93 |

(3) 87 మహల్ గ్రామాలు 3 ఫ్రీహోల్డ్ గ్రామాల్లో (నూగూరు తాలూకా) లో 1/69 రెగ్యులేషన్ కింద ఇచ్చిన పట్టాలు.

| | గిరిజనులు కేసులసంఖ్య | భూమి హెక్టార్లు | గిరిజనేతరులు కేసులు సంఖ్య | భూమి హెక్టార్లు | మొత్తం కేసులు | మొత్తం భూమి హెక్టార్లు |
|---|---|---|---|---|---|---|
| ఇచ్చిన పట్టాలు | 1369 | 2,497-60 | 3017 | 7.385-66 | 4386 | 9883-25 |
| తిరస్కరించినవి | 325 | 42.80 | 2307 | 3,028-89 | 2632 | 2577-45 |
| | 1694 | 3,040-30 | 5324 | 10,414-55 | 8156 | 13,400-38 |

(4) నూగూరు తాలూకాలోని 112 ప్రభుత్వ గ్రామాలు 2/70 రెగ్యులేషన్ కింద ఇచ్చిన పట్టాలు.

| | గిరిజనులు కేసుల సంఖ్య | భూమి హెక్టార్లు | గిరిజనేతరులు కేసుల సంఖ్య | భూమి హెక్టార్లు | మొత్తం కేసులు | మొత్తం భూమి హెక్టార్లు |
|---|---|---|---|---|---|---|
| ఇచ్చిన పట్టాలు | 4520 | 6,947-56 | 2008 | 3,975-39 | 6528 | 10,822-95 |
| తిరస్కరించినవి | 117 | 310-97 | 1511 | 2,262-46 | 1628 | 2,577-43 |
| | 4637 | 7,258-53 | 3519 | 6,141-85 | 8156 | 13,400-38 |

విచారణలో ఉన్న కేసులు — 29

పునర్విచారణకోసం పంపినవి — 76

ఖమ్మం జిల్లాలో 904 షెడ్యూల్డు గ్రామాలున్నాయి

వీటిలో గల ప్రభుత్వ భూములు 4,04,621-00

వ్యవసాయానికి పనికిరాని భూములు 1,07,256-00

యల్. టి. ఆర్. విచారణ :-

8,050 కేసులలో 28,748 ఎకరాలు గిరిజనులకు భూమి అప్పగించడమైనది. వీటిలో 594 కేసులకు సంబంధించిన భూమిలో మళ్ళీ గిరిజనేతరులు ప్రవేశించినట్లు తెలిసింది.

| భద్రాచలం రెవిన్యూ డివిజన్‌లో మండలాలు | రెవిన్యూ గ్రామాల సంఖ్య |
|---|---|
| 1) దుమ్ముగూడెం | 83 |
| 2) భద్రాచలం | 71 |
| 3) కూనవరం | 56 |
| 4) వరరామచంద్రపురం | 62 |
| 5) చింతూరు | 89 |
| 6) వాజేడు | 61 |
| 7) వెంకటాపురం | 72 |
| 8) చర్ల | 74 |

* మహల్ గ్రామాల్లో సెటిల్మెంటు పట్టాలను రద్దుచేసి డైరక్టర్ సెటిల్మెంటు అధికారులను ఇటీవలే జిల్లా కలెక్టర్‌లకు బదిలీచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయినాయి.

# గోదావరి ప్లైవుడ్ ఫ్యాక్టరీపై గిరిజనుల పోరాటం

## మా ఇళ్ళు కొట్టొద్దు - మా పొట్ట కొట్టద్దు !

అడవిని పరిశ్రమలకు దోచిపెట్టడంలో గిరిజనుల బ్రతుకు తెరువును గమనించకుండా ప్రభుత్వం ప్రవర్తిస్తున్నది అనడానికి స్పష్టమైన ఉదాహరణ అడవులలోని మామిడి, పనస చెట్లను గోదావరి ప్లైవుడ్ ఫ్యాక్టరీకి కట్టబెట్టడం, అడవులలో ఉండే వేలాది గిరిజనులకు మామిడి పండ్లు - టెంకలు, పనసపండ్లు దాని పిక్కలు 5, 6 నెలలు పాటు ఆహారం. గత 7, 8 సంవత్సరాలుగా ఈ చెట్లను కబళిస్తూ 400 మందికి జీవనోపాధి కల్పిస్తున్న ప్లయివుడ్ ఫ్యాక్టరీ వేలాది గిరిజనుల పొట్ట కొడుతున్నది.

ప్రభుత్వం ఇలా విచక్షణారహితంగా ఫ్యాక్టరీకి పర్మిట్ ఇవ్వడం గర్హించదగిన విషయంగా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం అంగీకరిస్తున్నప్పటికీ ఈ చెట్లు నరికివేతను ఆపగల సాధనం. సమాధానం వారి దగ్గరలేదు. ప్రభుత్వం ఈ పర్మిట్లను రద్దు చేసుకునేవరకు శాంతియుతంగా ఆందోళన జరపడ మొక్కటే గిరిజనులకు మిగిలిన దారి.

ప్లైవుడ్ ఫ్యాక్టరీకి ఇలా మామిడి పనసచెట్లు నరకడానికి అనుమతి జూన్ 30 దాకా పొడిగించారు. ఇంకా 1200 చెట్లు నరికి సుమారు 2500 CMT కలపను, పరిమసింగారం (గూడెం మండలం), ఎగవలస, సట్లవాడ (మారేడుమిల్లి మండలం) కూపులనుండి ఫ్యాక్టరీకి తరలించవలసి ఉంది. గొడ్డలి వేటు పడకుండానే మనం ఈ చెట్లను కాపాడుకోవాలి, కూపులలో కలప నరికే వారు కూడా గిరిజనుల

వంటి బీదలే కాబట్టి దయయుంచి ఈ పనికాక వేరొక పని చూసుకొని— తోటి పేదవారి పట్ల తమ సంఘీభావాన్ని ప్రకటించవలసిందిగా కోరుచున్నాము.

అడవిని ఉపయోగించుకోవడంలో గిరిజనుడి ప్రయోజనాలను బలి పెట్టడానికి ఇది ఒక మచ్చుతునక ఇటువంటి చర్యలకు – వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించడం మిగిలిన అన్యాయాలను ప్రతిఘటించడంలో మొదటి మెట్టు అవుతుంది.

జాతీయ సమస్య :

లోతట్టు కొండ ప్రాంతాలకు గోదావరిలో కలిసే కొండవాగులు నదులు పాములేరు, సోకులేరు, సీలేరు, కొల్లేరు, శబరి మధ్యనున్న అడవిని ప్రభుత్వం ముందు చూపులేక విచక్షణా రహితంగా నరికించడం వల్ల మధ్యలో అడవులు అడ్డులేక ఈ మధ్య వరదలకు ఈ నదులు విజృంభించాయి. వాటి ప్రవాహం తీరు పూర్తిగా మారిపోయింది. లోపల కొండలన్నీ పులి పంజాతో బలంగా కొట్టిన జంతువు మీద గాయాలవలే మట్టి పెళ్ళలు విరిగిపడి భయంకరంగా కన్పిస్తున్నాయి. కొన్నిచోట్ల పేపరుమిల్లు మొదలైనవారు వేసిన బాటలు కూలి మనుషులు మరణించడం కూడా జరిగింది. మరికొన్ని వర్షాలకు ఇలా కొండ చరియలు కొట్టుకుపోతే వచ్చే 4, 5 సంవత్సరాలలో ధవళేశ్వరంవద్ద గోదావరి బ్యారేజు పూర్తిగా ఇసుక, మట్టితో పూడిక పడిపోతుంది. గతంలో ఇలాగే మాచ్ ఖండ్ జలవిద్యుత్ ప్రాజెక్టు పూర్తిగా పూడిక పడిపోయి విద్యుచ్ఛక్తి నిలిచి పోయింది.

అడవులు అంతరించడం కేవలం గిరిజనుల మనుగడ సమస్య మాత్రమే కాదు. ఇది ఒక జాతీయ సమస్య, ప్రభుత్వం ముందుచూపు లేకుండా అడవిని ఇంకా తరలిస్తే, వచ్చే ప్రమాదాలు మన అదుపులో

ఉండవు. అందువల్ల ప్రజలందరూ స్పందించ వలసిన అవసరం వచ్చింది.

## అటవీ యాజమాన్యంలో గిరిజనులకు భాగస్వామ్యం :

మొత్తం అడవి యాజమాన్యంలో గిరిజనుడికి తగిన భాగస్వామ్యం కల్పించే వరకు ఈ ఉద్యమం ఆగదు. నడుముచుట్టు మొలతాడు లాగా ప్లాంటేషన్స్, రిజర్వ్‌లైన్ వేసి కొన్ని గిరిజన గ్రామాలను పూర్తిగా రిజర్వ్‌లో కలిపి గిరిజనులు మసలేందుకు వీలులేకుండా చేయడం స్థానిక అటవీశాఖ వారి ఘనకార్యం, అటవీశాఖ చేసే ఇటు వంటి ఘనకార్యం, అటవీశాఖ చేసే ఇటువంటి ఏకపక్ష ప్రజా వ్యతిరేక నిర్ణయాలను పూర్తిగా ప్రతిఘటించాలి. ఏదో పరిట్లను, పట్టాలను అడ్డు పెట్టుకొని ఆధారాలకు మించి అడవిని దొంగతనంగా నరికి వేయడం రవాణా చేయడం జరుగుతున్నది. దీన్ని అరికట్టడం ప్రభుత్వం వల్ల అయ్యే పని కాదు. ఎక్కడ నరికివేత జరుగుతున్నా ఆ వివరాలన్నిటినీ ప్రభుత్వం ప్రజల ముందుంచాలి. అందరి కళ్ళు మూసి దొంగతనంగా విచ్చల విడిగా నరకడం అప్పుడు సాధ్యం కాదు.

## అడవిని దోచేది మిల్లులు - మొక్కలు పెంచేది పేదలు :

ప్లాంటేషన్స్ పేరిట దొంగరవాణా వల్ల కొండలను బోడి కొండలు చేశారు. ఇటువంటిచోట్ల రిజర్వ్ అయినాసరే తమ ఇష్టం వచ్చిన మొక్కలు పెంచుకునే అధికారం ఉంది. దీనికింకా ప్రభుత్వం ఉత్తర్వులు రాలేదట. పెంచే చెట్లలో అధిక శాతం వాణిజ్య ప్రయోజనాలను తీర్చేవై ఉండాలట. మొక్కలు పెంచడానికి కూడా ఉత్తర్వులు కావాలనడం చాలా హాస్యాస్పదమైన విషయం. వాణిజ్య ప్రయోజనాలకు తగిన చెట్లు ఆ పరిశ్రమలు పెంచుకోవాలి. ఆ పెంచు కున్న అడవిని మాత్రమే పరిశ్రమలైనా, ప్రభుత్వమైనా వాడుకోవాలి.

అడవిని విచ్చలవిడిగా నరికే ప్రభుత్వానికి, కొండపోడు మానమని గిరిజనులకు చెప్పేందుకు నైతికమైన అర్హత లేదు.

వచ్చే సంవత్సరం నుండి అడవిని నరికేదిలేదని జిల్లా అధికారులు అంటున్నారు. ఇది ఎంతవరకు ప్రభుత్వం ఆమోదిస్తుందో తెలియదు. ఇకముందు నరికివేత లేకుండా ప్రజలు ఆందోళన చేయవలసిన అవసరం ఆసన్నమైంది. నరుకు పనులలో పనిచేసేవారికి ఇతర పనులు కల్పించాలి.

పరిశ్రమలకు అడవిని దోచిపెట్టే ప్రభుత్వం గిరిజనుల నిత్యావసరాలకు కావలసిన కలపను కూడా ఇవ్వడం లేదు. తన ఇంటికోసమో - వ్యవసాయ పరికరాలకోసమో - వెదురుకోసమో అడవిమీద ఆధారపడిన గిరిజనుడు అడవిలో దొంగలాగా బతకవలసి వస్తోంది. ఈ ధోరణి మారాలి. ఈ సరఫరాలు కావాలి.

ప్రభుత్వం అవకతవక నిర్ణయాలు చేయకుండా ఉండాలంటే బలమైన ప్రజా ఉద్యమం అవసరం. ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి అడవులు వంటి సహజ సంపదకు శ్రీరామరక్ష. సమాజంలో తమ పాత్ర ఎటువంటిదైనా సరే అధికారులు - అనధికారులు వివిధ వర్గాల ప్రజలు ఈ ఆందోళనలో పాలు పంచుకోండి.

ఏప్రిల్ 1987

ఇట్లు,
"శక్తి"
రంపచోడవరం.

— * —

కార్మికులు వేసిన కరపత్రం

# మామిడి నరకుట ఆపవద్దు.

# మా పొట్టలు కొట్టవద్దు

(1) ఏజన్సీ ప్రాంతంలో రంపచోడవరం మండలంలోని రంప చోడవరం గ్రామమందు గోదావరి ప్లైవుడ్స్ ఫ్యాక్టరీ అను పెద్ద సంస్థ ప్రభుత్వ భాగస్వామ్యముతో (A. P. I. Dc.) 1973 సం॥రములో స్థాపించడమైనది.

(2) సదరు ఫ్యాక్టరీ ఈ ఏజన్సీ ప్రాంతంలో స్థాపించుట వలన గిరిజనులకు గిరిజనేతరులకు ఉపాధి కల్గుటయేగాక, పరోక్షంగా, ప్రత్యక్షంగా సుమారు 1000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగినది. మరియు సదరు ఫ్యాక్టరీ ఉన్నందువలననే ఈ ఏజన్సీ ప్రాంతము చాలవరకు అభివృద్ధి చెందుటకు గూడ దోహదమైనది. ఇది జగమెరిగిన నగ్నసత్యం.

సదరు ప్లైవుడ్స్ ఫ్యాక్టరీ ప్లైవుడ్స్ ఉత్పత్తి చేయుటకు మామిడి చెట్ల కలప, ఇతర జాతుల కలప సప్లయి చేయుటకు గవర్నమెంటు వారికి మేనేజ్‌మెంట్ వారికి ఒప్పంద అంగీకారం జరిగినది. దీని ప్రకారమే ప్రభుత్వము వారు మారేడుమిల్లు మండలంలోని ఫారెస్టు కూపులలోనుండి కలపను సప్లయి చేయుచున్నారు. ఫ్యాక్టరీ సక్రమంగా నడుచుచున్నది.

సదరు ఫ్యాక్టరీ సక్రమంగా నడుచుచున్న సమయంలో "శక్తి" అను ఒక సంస్థ కొంతమందిని, మారేడుమిల్లి మండలంలోని, నివాసులు కాని గిరిజనులను అడ్డుపెట్టుకొని వారిద్వారా సదరు ఫ్యాక్టరీకి,

మామిడిచెట్ల కలపను సప్లయి చేయువద్దని, వాటిని నరకొద్దని, పిటిష నులు, రిట్సు పెట్టి, ఈ రేగింపులు నినాదాలు ఈమధ్య జరిపించడమైనది. కాని సదరు "శక్తి" సంస్థ చేసిన ఆరోపణలు నిరాధారమైనవి. వాటితో ఎంతమాత్రం నిజంలేదని తెలియజేస్తున్నాము.

మామిడిచెట్ల మూలంగా గిరిజనులు నష్టపోతున్నారని, వాటి టెంకలద్వారా వాటి గుజ్జుద్వారా వారికి ఆహారపోషణ కల్గుచున్నదని "శక్తి సంస్థ" ప్రకటించడం చాలా విచారకరమైన విషయం మరియు ఈనాడు ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికొరకు వారికి కావలసిన వసతులు కల్పించి, వారికి ఆహారమునకు సరిపడు నిత్యావసర వస్తువులు సప్లయి చేస్తూ కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నారు. మరి ఈ డబ్బంతా ఏమైపోతుంది? ఈ డబ్బంతా గిరిజనుల అభివృద్ధికొరకు తోడ్పడటంలేదా? మరి గిరిజనులు మామిడిచెట్లు టెంకలు గుజ్జు తిని బ్రతుకవలసిన అవసరము ఎందుకొచ్చింది. ప్రభుత్వమువారు ఇంత సేవలు చేస్తున్నప్పటికిని, వీరు మునుపటివలెనే వుండాలి, వారు అభివృద్ధి చెందగూడదన్న ఉద్దేశంతోనే వీరికిని సమాజంలోవున్న ప్రజలకును, మధ్య పెరుగుతున్న మంచి సంబంధాలు తెంచివేయుటకు కొన్ని దుష్టశక్తులు, వారి స్వప్రయోజనాలకు, అమాయకులను అడ్డు పెట్టుకొని రాజకీయంగా వ్యవహరించుచున్నదని స్పష్టంగా అర్థమా తుంది. దీని విషయమై ప్రజలు అప్రమత్తతో వుండాలని విజ్ఞప్తి

వాస్తవానికి సదరు ఫ్యాక్టరీకి సప్లయి చేయుచున్న మామిడిచెట్ల కలపకు అసలు వాటికి పిందెలుగాని, కాయలుగాని కాయవు మరియు గిరిజనులకు సంబంధం లేనిచెట్లు వారి గూడులకు ఎక్కడో దూరంగా వున్న పెద్ద ఫారెస్టు గ్రూపులలో నుండి చెట్లును నరికి కలప సప్లయి చేయుట జరుగుచున్నది. మరియు 1 హెక్టారు 20 సం॥లకు ఒకసారి అనగా 2½ వివశాలకు ఒకసారి 1 చెట్టు చొ॥న మార్కు చేసి నరుకుట

జరుగుచున్నది. దీని ప్రకారముచూస్తే గిరిజనులకు గాని, ఆ గ్రామాల ప్రజలకు గాని, ఎలాంటి నష్టం జరుగుటలేదు. ఇది కేవలం శక్తి "సంస్థ" ప్రజలను తమ దోవ పట్టించుటయే అని అర్థమాతుంది!

సదరు ఫ్యాక్టరీకి సప్లయి అగుచున్న చెట్లకు, పూతలు కాయలు కాసే స్టేజిదాటి పరిపక్వస్థితికి వచ్చిన పెద్ద చెట్లకే గవర్నమేంటువారు ఫ్యాక్టరీవార్కి చెట్లను మార్కుచేసి ఇస్తున్నారు. విచక్షణారహితంగా కనబడిన అన్ని మామిడిచెట్లను ఫ్యాక్టరీవార్కి ఇవ్వడంలేదు. ముదిరిన చెట్లను సెలక్షన్ పద్ధతిమీద 20 సం॥ముల కొకసారి 2 1/2 ఎకరాలకు ఒక చెట్టు చొ॥న నరికినందువలన అదేవిధంగానే, కొంతవరకు వాటి మీద ఆధారపడిన గిరిజనులకు గాని, సంరక్షించుకొనుటకు ఒకే ఒక సక్రమమైన పద్ధతి దీనిని అర్థం చేసుకోకుండా, ఫారెస్టు కన్సర్వేషన్ యాక్టును అర్థం చేసుకోలేక తప్పుడు భాషలు ఇస్తూ ఫారెస్టు అంటె ఏమిటో ఫారెస్టువలన వచ్చే ప్రయోజనాలు ఏమిటో తెలియక 'శక్తి సంస్థ' అను పేరుతో చలామణి అవుతున్న సోషల్ వర్కర్స్ అని పేరు పెట్టుకొని అందరిని వంచిస్తున్న ఈ సామాజిక ప్రజలు అడవికిగాక, అటవిక జాతులకుగూడ అపారమైన ద్రోహంచేస్తున్నారు, ఇది ప్రజలందరు గమనించవలసిన విషయం!

(౩) ప్రస్తుతం ఫ్యాక్టరీకి సప్లయి అగుచున్న మామిడిచెట్ల కలపను శక్తి సంస్థ ద్వారా పిటీషనులు రిట్సువేసి చెట్లను నరకొద్దని ఆర్డరుద్వారా కలపను ఆపివేయుట జరిగినది. కాని సదరు కలప, ఫ్యాక్టరీకి సప్లయి కానియెడల ఫ్యాక్టరీ పూర్తిగ మూత వేయవలసి వుంటుంది. ఫ్యాక్టరీ మూతవేసినట్లయితే దానిమీద జీవనోపాధి చేసుకొనే వారి కుటుంబాలను పోషించుకుంటున్న కార్మికులు, సుమారు 1000 మంది ఉద్యోగాలు కోల్పోయి నిరాశ్రయులై వుండగలరు. కార్మికులతో గాని, కార్మికుల యూనియన్ నాయకులతో గాని

చర్చించకుండా ఈ శక్తి సంస్థ తెలిసి తెలియని తప్పుడు రిపోర్టులు, తప్పుడు రిట్న్లు వేసి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని గోదావరి ప్లయిఉడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ విమర్శిస్తుంది! దీనికి పూర్తిగ శక్తి సంస్థయే బాధ్యత వహించవలసి వుంటుంది.

కాబట్టి కార్మికులకు సంభవించుచున్న ఈ దుర్ఘటనను, కార్మికులందరు ఐక్యంగా పోరాడాలి. అవసరమైతే తమ ప్రాణాలైన అడ్డుపెట్టి ఈ సమస్య తేలేవరకు ధర్నాలు పికెటింగులు చేయుటకు గూడ సిద్ధంగా వుండగలమని తెలియజేయుచున్నాము కాబట్టి దయవుంచి, ప్రభుత్వమువారు. కార్మికులు కర్షకులు ప్రజలందరు మా కార్మికులకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని అరికట్టుటకు, మా కార్మికుల పోరాటానికి పూర్తి మద్దత్తు ఇవ్వగలరని ఆశిస్తూ మనవి చేయుచున్నాము!

ఇట్లు
గోదావరి ప్లయివుడ్ ఎంప్లాయీస్ యూనియన్
రంపచోడవరం

# మామిళ్ళు కొట్టవద్దు

ప్లైవుడ్ ఫ్యాక్టరీవారు ఏగవలసి, వాలమూరు, కూపులలో మళ్ళీ చెట్లు నరికే ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు సం॥ల క్రితం మామిడి, నేరేడు, పనస, చెట్లు నరుకు ఆపుచేయ వలసిందిగా కొందరు గిరిజనులు కోర్టుకు వెళ్ళినారు. ప్రజలకు ఏమాత్రం ఉపయోగం వున్నప్పటికి మామిడిచెట్లను కొట్టవద్దని, పండ్లు కాయనటువంటి, బాగా ముదిరిపోయిన చెట్లను, మాత్రమే కొట్టుకో వచ్చని హైకోర్టు వుత్తరువులు యిచ్చింది.

ఫ్యాక్టరీలోవారు హైకోర్టులో వాదించుకొంటూ ఏడు ఎకరాలకు ఒక చెట్టును, అదీ 20 సం॥లకు ఒకసారి నరుకుతున్నాం అని చెప్పారు. తాము నరికే వాటిలో మామిడిచెట్లు చాలా తక్కువ. పండ్ల చెట్లు అసలు మేము ముట్టుకోవటం లేదు అని కూడా వీరు వాదించారు. ఈ మాటలు ఎంత అబద్ధాలో మన అందరికీ తెలుసు. ఏడు ఎకరాలకు ఒకటి కాదు. ఎకరానికి ఏడు చెట్లు నరికిన సందర్భాలు కోకొల్లలు. ప్రజలను ఎంతో ఆదుకొనే పండ్లచెట్లను కూడా వీరు నరికివేశారని, "సట్లవాడ" గ్రామపెద్దలు శ్రీ గొర్లె రాఘవేంద్రం గారు హైకోర్టులో వాఙ్మూలం ఇచ్చారు.

ఏగవలసలో చెట్లను విచ్చలవిడిగా నరికి అక్కడ ప్రజలు వేసుకున్న పనసచెట్లను ధ్వంసం చేసారు. వీటిని అటవీశాఖ దృష్టికి తెస్తే అలా నరికినందుకు కొన్ని చెట్లకు ఫ్యాక్టరీకి జరిమానా విధించారు. అలాగే దగ్గర దగ్గర చెట్లను, లేత చెట్లను, కాలవదగ్గరచెట్లను నరికినట్లు సం॥ క్రితమే అటవీశాఖ వారికి చెట్ల నెంబర్లతో సహా ఫిరియాదు చేయటం జరిగింది.

ఫ్యాక్టరీయే కాదు ఎవరు అయినప్పటికీ పండ్లచెట్లు, కాలవదగ్గర చెట్లు ప్రక్కనవున్న పండ్లచెట్లను పడగొట్టే చెట్లను నరక కూడదు.

అలాగే జీలుగుచెట్లు అటవీ ఫలసాయాలను ఇచ్చే చెట్లు, పేము తీగల పొదలు నరుకులో దెబ్బతినకూడదు. జంతువులు తినే పండ్లుగల గొట్టి చెట్లు. వుసిరిక చెట్లు వంటివికూడా నరకకూడదు. నరికే చెట్లలో చెట్టుకు చెట్టుకు 20 మీటర్ల ఎడం వుండాలి. కాలువకు 20 మీటర్ల లోపల ఏ రకం అయిన చెట్లు కూడా నరికివేయకూడదు.

అక్రమంగా చెట్లు నరికిన తరువాత ఫిరియాదు చేసినందువల్ల ఫ్యాక్టరీకి జరిమానా విధిస్తారు కానీ. అందువల్ల ప్రజలకు లాభం ఏమి వుండదు. కాబట్టి ఎటువంటిచెట్టు మనకు అవసరమో, మన అడవు లలో చల్లదనానికి, జంతువులకు, మన కాలువలు ఎండిపోకుండా వుండ టానికి ఎటువంటి నీడ అవసరమో ఆ ప్రాంతాలు దెబ్బతినకుండా మనము ముందే జాగ్రత్త తీసుకోవాలి. ఈ కూపులు ప్రజలు అంతా ముందే తనిఖీచేసి, తమ అనుభవమును బట్టి, పైరూల్సునుబట్టి వ్యతిరే కంగా నరికే ప్రయత్నం ఏదయినా జరుగుతుంటే వెంటనే అడ్డుకోనండి. అధికారులకు ఫిరియాదు చేయండి. తెలియపరచండి. ఫారెస్టువారు కానీ, షైవుడ్‌వారు కానీ మీ మాట వినకుండా వుంటే వెంటనే సబ్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ రంపచోడవరం వారికి ఫిరియాదు చేయవచ్చు.

ఏ చెట్టు నరికినా అడవిలో నీడ దెబ్బతినకూడదు. అదే షరతు మీద ఫ్యాక్టరీకి అనుమతి యివ్వటం జరిగింది. ఇప్పటికే నీడలేక కమలాతోటలు ఎండిపోతున్నాయి. పండ్లచెట్లు నరికివేయడం వల్ల జంతువులకు తిండిలేక, కమలాతోటలుమీద పడి నాశనం చేస్తున్నాయి. దాగుకోనే అడవిలేక "మేకాలు" ఊళ్ళమీద పడిపోతున్నాయి. కాలువలు ఎండిపోతున్నాయి.

మనచుట్టూ జరిగే అన్యాయాన్ని మనము అరికట్టుకోలేకపోతే కొద్ది సంవత్సరములలో అడవి నశించి. ఊటలు యింకి, పండ్లచెట్లు లేక, అల్లాడే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ప్రజలంతా జాగ్రత్తగా అడవిలో నరుకును అదుపుచేయవలసిన అవసరం వున్నది.

కూపులు దూరంగా వున్నాయి. వెళ్ళి చూడటం కష్టమని బద్ధకిస్తే మీ ఖర్మ. నష్టపోయేది మీరు మీ పిల్లలే.

బొడ్లంక సర్పంచ్ పల్లాల రామిరెడ్డి 1979లో మారేడుమిల్లి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి గారికి గోదావరి ప్లయివుడ్ ఫ్యాక్టరీ విచ్చలవిడిగా మామిడిచెట్లు నరుకుతున్నదని ఫిర్యాదు చేశారని, దీనిమీద ప్రభుత్వం ఏచర్య తీసుకోలేదని ప్రఖ్యాత మానవ శాస్త్రవేత్త హేమెండార్ఫ్ ట్రైబ్స్ ఆఫ్ ఇండియా పుస్తకంలో వ్రాశారు.

"గిరిజన సంఘం"
"మారేడిమిల్లి
ఫిబ్రవరి 1989

* * *

గిరిజనుల ఇంటి కలపకు రు. 500/– చొప్పున వసూలు చేస్తున్న ప్రభుత్వం ఒకనాడు, రు. 70/– క్యూబిక్ మీటరుకు కలప కేటాయించింది. ఫ్యాక్టరీమీద జరిగిన ఆందోళన ఈ విషయం పదే పదే అల్లరికాగా ప్రభుత్వం 1988లో క్యూబిక్ మీటరు రేటు రు. 2000/- లు పైగా పెంచింది. గిరిజనులు తెచ్చిన స్టే వల్ల తన నరుకు ఆగిపోయిందని తనకు మిగిలిన చెట్లను రు. 70/- లు చొప్పునే కేటాయించాలని వాదన చేసి ఫ్యాక్టరీ హైకోర్టులో గెలిచింది. కాని అటవీశాఖ సవరించిన రేటుకై పట్టుపట్టి సుప్రీంకోర్టుకు వెళ్ళింది. నరుకు ఆగిపోయింది.

ఈలోగా పండ్లున్న మామిడిచెట్లు నరుకుతున్న ఆధారాలను శక్తి సబ్ కలెక్టర్ ద్వారా అటవీశాఖ ద్వారా దర్యాప్తు చేయించి దర్యాప్తు వివరాలను కోర్టుకు సమర్పించింది.

ముడిసరుకులేని కారణంగా ఫ్యాక్టరీ మూడేండ్లు మూతపడి వుంది.

"శక్తి"

విశాఖ జిల్లా :-

# చెక్ డామ్స్ - చైతన్య స్రవంతి

పెద్ద ఆనకట్టల బదులు చిన్న ఆనకట్టల జాతీయ స్థాయిలో ప్రజావసరాలను తీర్చగలిగే ప్రత్యామ్నాయ విధానాలని నిరూపించే ప్రయత్నంలో చైతన్య స్రవంతి, ఆక్స్‌ఫామ్, ITDA మరియు DRDA వారి నిధులతో చెక్‌డామ్‌లను నిర్మించిది. వాటి మొత్తం ఖర్చు రూ. 19.00 లక్షలు.

| క్ర. సం | చెక్ డామ్ నిర్మించిన స్థలము | లబ్ధి దారుల సంఖ్య | సాగుబడిలోకి వచ్చినభూమి ఎకరాలలో | గ్రామసంఘాల పొదుపుద్వారా | మహిళా సంఘాల పొదుపుద్వారా |
|---|---|---|---|---|---|
| 1 | కొత్తూరు | 50 | 170 | 25,900-00 | 2,245-00 |
| 2 | కొత్తపల్లి | 29 | 86 | 5,010-00 | |
| 3 | రామగడ్డ | 30 | 150 | 10,700-00 | 661-00 |
| 4 | పెంటపాడు | 52 | 140 | 7,000-00 | 839-00 |
| 5 | గౌరాల | 33 | 86 | 1,174-00 | |
| 6 | కొత్తగూడెం | 47 | 151 | | 718-00 |
| 7 | మడిగుంట | 33 | 90 | | 2,199-00 |
| 8 | తాళ్ళకోట | 23 | 74 | | 1,621-00 |
| 9 | సంతాడపల్లి | 8 | 30 | | |

మొట్టమొదటిసారిగా ఈ ప్రాంతంలో నిర్మాణ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనడం, ప్రజల నిధులను భారీ ఎత్తున ఖర్చుచేసి చెక్‌డామ్‌లను నిర్మించడం జరిగింది. సాధారణంగా ఇటువంటి నిర్మాణ కార్యక్రమాలలో ఎక్కువ శాతం డబ్బు కాంట్రాక్టర్లకు, ఇంజనీర్లకు, రాజకీయనాయకులకు చేరుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రభుత్వము మాకు రూ. 13,75 లక్షలను మంజూరు చేసింది.

నిర్మాణ కార్యక్రమాలకు రూ. 17.00 లక్షలు ఖర్చు అయింది. ఈ నిర్మాణంలో జరిగిన జమాఖర్చుల వివరాలను ప్రభుత్వం ఇంకా తేల్చవలసి ఉంది.

అదే ధైర్యంతో గిరిజన సీమ సంక్షేమ సంఘం, తూర్పు గోదావరి జిల్లాలోని మారుమూల ప్రాంతంలోని వట్టిగడ్డ గ్రామ ప్రాంతంలో చెక్ డామ్ నిర్మాణాన్ని చేపట్టింది. ఈ స్థలం కొత్తది కావడం వలన, ప్రభుత్వంవారి అంచనాలు మాకు నష్టం కలిగించేవిగా ఉన్నందువలన, ఆర్థికపరంగా సంస్థ నష్టాన్ని భరించవలసి వచ్చింది. మేము చైతన్య స్రవంతి ద్వారా నిర్మించిన చెక్ డామ్‌లను మావల్లననే ప్లాన్లు గీయబడ్డాయి. కాని వట్టిగడ్డ చెక్ డామ్ మాత్రం ప్రభుత్వం వారు నియమించిన ఇంజనీర్ల ప్లాన్‌ద్వారా కట్టబడింది. సర్‌ప్లస్‌వైర్ నిర్మించకపోవడం వలన 1986లో సంభవించిన వరదల కారణంగా అర్ధనిర్మాణ స్థాయిలో ఉన్న డామ్ కొట్టుకుపోయింది.

డింగిరాయి గ్రామంలో రాతిపలకపై నిర్మిస్తున్న చెక్ డామ్ అటు సాంకేతిక పరంగానూ, ఇటు వ్యవసాయ పరంగానూ వినూతనమైనది. నేటివరకు ప్రభుత్వం దృష్టిపడని ఈ గ్రామంలో 'డామ్' కట్టినందున 180 ఎకరాల భూమి సాగుబడిలోకి వస్తుంది. సంస్థకు ఒక గర్వకారణం. ఈ నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొన్న గ్రామస్థులు తమకు వచ్చిన కూలీ సొమ్ములో కొంత గ్రామ సంఘం, మహిళా సంఘాల ద్వారా పొదుపు చేసుకున్నారు. గ్రామస్థులు ఈ పనులలో పాల్గొన్నందున కాఫీ బోర్డ్‌వారు రోజుకూలీ రు. 12/-కు పెంచవలసి వచ్చింది.

నిమ్మలపాలెం గ్రామంలో నిర్మిస్తున్న చెక్ డామ్ కూడా వే నెల చివరివారంలో పూర్తి అవుతుంది.

పై అన్ని కార్యక్రమాలలోను ప్రజల పాత్ర ముఖ్యమైనది. చైతన్యస్రవంతి సాంకేతిక పరమైన సహాయాన్ని మాత్రమే అందిస్తుంది.

ఆధారం : గిరిజన సంఘటిత 1976 టు 1987

ఖమ్మం జిల్లా :

# పోడు వ్యవసాయదారుల పునరావాస కార్యక్రమంలో "గిరిజన సేవ" అనుభవాలు

ప్రభుత్వం కొండరెడ్లను మొదటి ఆదిమవాసులుగా గుర్తించింది. వాళ్ళు చాలా దశాబ్దాల వెనుకబడి ఉన్నారు. కోయతెగవారు ఈ ప్రాంతంలో ప్రవేశించిన తరువాత ఆ గ్రామం తులసిపాకల, ఎర్రగొండపాకల అనే గుంపులుగా విడిపోయింది. 1979వ సంవత్సరంలో 20 కుటుంబాలు మాత్రమే ఉండేవి. ఈ రెండు గుంపులు రిజర్వు ఫారెస్టులో ఉండేవి. ఆ ప్రజలు తీవ్రమైన అణచివేతకు గురౌతున్నారు. కోయ, కొండరెడ్ల నడుమ దోపిడీ వ్యవస్థ నెలకొని ఉండటం ఆశ్చర్యం వేసింది.

అడవులను నరికి గిరిజన వ్యవసాయ భూములుగా మార్చేందుకు ప్రభుత్వం వ్యతిరేకత కనబరుస్తుంది. నిజానికి చెట్లను నరకటం గిరిజనులకు తమ సంస్కృతికి వ్యతిరేకమైన పద్ధతి అవసరమైతే వారు అటవీశాఖను సైతం ఈ చెట్లను నరికేందుకు వ్యతిరేకిస్తారు. వారు పోడు వ్యవసాయ పద్ధతిని విడిచిపెట్టి, ప్రత్యామ్నాయ విధానాలను అవలంభించి ఉదాహరణంగా నిలవాలి.

రెండు తెగల వారిని ఒకే పొలంలో సామూహిక వ్యవసాయం చేయించాలని భావించాం. కాని స్థానిక ప్రభుత్వ కార్యాలయాల ద్వారా లభించిన సమాచారం ప్రకారం ఆ భూమి కోయవారి ఆధీనంలో ఉంది. రెండు తెగల వారిని వేరుచేసి కార్యక్రమం చేపట్టడం ప్రభుత్వ విధానాన్ని అనుసరించటం మా అభిమతం కాదు.

పూనం వీరయ్యతో సంప్రదింపులు జరిపి 6 ఎకరాల భూమిని సంపాదించాం. తులసిపాకల కొండరెడ్లకు స్థిర వ్యవసాయంలో సంవత్సరం పాటు శిక్షణను అందించాం. ఈ సమయంలో మా ప్రమేయాన్ని కొండరెడ్లు వ్యతిరేకించారు. నేటికి వారితో మా సంబంధాలు సజీవంగా ఉన్నాయి. పిపుల్ ఫర్ ది సాలిడారిటీ ఆఫ్ వరల్డ్ సంస్థ ఈ కృషికి చేయూత నిచ్చింది.

!979వ సంవత్సరం ఖమ్మం ఐ టి డి ఎ ప్రాజెక్టు ఆఫీసర్ గారితో ఒక ఒడంబడికకు వచ్చి ఆ గుంపు ప్రజలను స్థిర వ్యవసాయం చేపట్టే టట్లు చేసేందుకు, నీటిపారుదల సౌకర్యం కల్పించేందుకు ఒక ఒప్పందం చేసుకున్నందున 1.00 లక్ష రూ. ఐ టి డి ఎ మంజూరు చేసేందుకు అంగీకారం తెలిపింది.

ఒప్పందం ప్రకారం ఈ క్రింది పనులను ఐ టి డి ఎ చేపట్టాలి

1. మిట్టవాడ గ్రామంలో నీటి పారుదల సౌకర్యాన్ని కల్పించి యర్రగొండపాకల కొండరెడ్లు వ్యవసాయానికి నీటి వనరులు కల్పించాలి.

2. తులసిపాకల కొండరెడ్ల ఉపయోగానికి సిరసనపల్లి గ్రామంలో చిన్న చెరువును తవ్వించాలి.

3. ఆయకట్టు కట్టించాలి.

గిరిజన సీమ చేయవలసిన పనులు

1. పరస్పర సంభాషణలను జరిపి సాగు భూమిని సమకూర్చ గలగాలి.

2. వ్యవసాయానికి అవసరమయ్యే పనిముట్లను పెట్టుబడిని పెట్టాలి.

3. పొలాన్ని దున్నేందుకు ఎడ్లను, పాలకోసం ఆవులను, గేదెలను సమకూర్చటం.

ఐ టి డి ఎ వాగ్దానం చేసిన చెరువు మినహా 1982-83 సంవత్సరం మధ్యకాలంలో అన్ని కార్యక్రమాలు జరిగాయి.

పునరావాస కార్యక్రమానికి వ్యతిరేకంగా ఫారెస్టువారు పెట్టిన కేస్

కొండరెడ్డిలకు పునరావాస కార్యక్రమం కల్పించడం జాతీయ సిద్ధాంతము. దాని ప్రకారం 20 ఎకరాల స్థలంలో కొద్ది చెట్లు పీకి చదును చేయడం జరిగింది. నాగలిని ఉపయోగించి భూమిని దున్నటం కొండరెడ్లు అసలు ఎరుగరు. తయారు చేయటం అంతకంటే తెలియదు. వడ్రంగిని పిలిపించి 5 నాగళ్ళను తయారు చేయాలని నిశ్చయించుకున్నాం. అటవీ ఉద్యోగులకు లంచాలు ఇచ్చేందుకు ఇష్టపడక విలువలేని కలపను నాగళ్ళ తయారీకి ఉపయోగించాం. నాగళ్ళ తయారీ, కొండరెడ్లను దున్నటం నేర్పటం చాలా కష్టమైన పని. 1980 జూలై 30వ తేదీన లక్కవరం ఫారెస్టు వారు మా నాగళ్లను లాక్కొనటం జరిగింది. మా కార్యకర్తల మందరం అతని కార్యాలయం ముందు సత్యాగ్రహం చేసాం. ఆరోజు సాయంత్రం మా నాగళ్ళను మమ్మల్ని తీసుకుపొమ్మని తెలిపి మాపై తప్పుడు కేసు పెట్టారు. ఆ కేసు ఈనాటికీ నడుస్తుంది.

'గిరిజనుల సంఘటిత' నుండి

విజయనగరం జిల్లా :

# ఈ నిర్వాసితుల గతి ఏమయింది ?

విజయనగరం జిల్లాలో జంఝావతి రిజర్వాయర్ ప్రాజెక్టు, వెంగళ్రాయ నీరుపారుదల పథకాల కింద మునిగిపోయిన కంబలవలస (107 మంది) పిల్లిగూడ (48) లక్ష్మీపేట (60) పాతరాజుకుప్ప(75) (కొమరాడ మండలం); కొద్దవలస (45) పందిరిమామిడివలస, చిన చీపురువలస (49) పసుపువానివలస (26) (సాలూరు మండలం)లోని 483 మంది జనాభాకు కుమ్మరిగుంట, కొదిపాం, మామిడిపల్లి, అంటి వలస గ్రామాల్లో ఆశ్రయం కల్పించాలని పార్వతీపురం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సంకల్పించింది.

ఈ గ్రామాల్లో :-

| | |
|---|---|
| పందిరిమామిడివలసలో | పదవ తరగతి చదివే గిరిజన పిల్లలు పదిమంది |
| కుద్దడివలసలో | 5వ తరగతి చదివేవారు నలుగురు |
| పెదచెరువువలసలో | ఇద్దరు పదవ తరగతి చదివే పిల్లలు |
| పసుపువానివలసలో | ఒకరు 7వ తరగతి చదివేవారు |
| లక్ష్మీపేటలో | ఏడవ తరగతి చదివేవారు ఒకరు |
| | ఇంటర్మీడియట్ చదివేవారు ఒకరు ఉన్నారు. |

రెండు వందల మంది గిరిజనులకు కేటాయించేందుకు ఎకరం పదివేలు రూపాయలు చొప్పున వంద ఎకరాల పొలం సేకరించాలని వీటికి నీటిపారుదల సౌకర్యం కోసం పది సామూహిక బావులు తవ్వించాలని, మిగిలిన 183 మందికి చేపలు పట్టుకోడానికి వలలు, ఫైబర్ పడవలు ఒక్కో ప్రాజెక్టు కింద పదేండ్ల పాటు, చేపలు వేలం పాటలో పాడుకోవడానికి 15,000 రూ॥లు చొ॥ మత్స్యశాఖవారికీ; చేపలు పట్టడంలో శిక్షణ, భూముల అభివృద్ధి వీటన్నింటికి గాను నలభై మూడు లక్షల రూపాయలు సుమారు కేటాయించాలని 1988-89 కార్యాచరణ ప్రణాళికలో ప్రతిపాదించారు

—o—

# వస్తు మార్పిడి నుండి - క్రెడిట్ కార్డు దాకా

రాష్ట్రంలో 32 లక్షలమంది గిరిజనులు సేకరించే అటవీ ఫలసాయం చింతపండు, సీకాయ, చీపుళ్లు, జిగురు వగైరాలకు మార్కెట్టు సౌకర్యం కల్పించే అధికారం గల ఏకైక సంస్థ గిరిజన సహకార సంస్థ (గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్, జి. సి. సి.) రాష్ట్రమంతటా దీనికి సుమారు 800 డిపోలు వున్నాయి. అటవీ ఉత్పత్తుల కొనుగోలుతో పాటు నిత్యావసర వస్తువుల విక్రయం కూడా ఈ డిపోలు చేపట్టాయి. డిపో సగటు టర్నోవరు 1989లో రు. 35,133/- లు ఉన్నాయి. 1989లో రు. 1,423.97 లక్షల విలువైన అటవీ ఫలసాయం రు. 115.83 లక్షల వ్యవసాయ ఉత్పత్తులను ఈశాఖ గిరిజనుల నుండి కొనుగోలు చేసింది.

అడవితల్లి పిల్లలైన గిరిజనులు సేకరించే ఈ ఉత్పత్తుల మీద అటవీశాఖకు చెల్లించాల్సిన సీనరేజీ గిరిజన సంక్షేమశాఖ సర్దుబాటు చేస్తుంది కొంతభాగం సిబ్బంది జీతాలను కూడా ఈ శాఖ భరిస్తుంది. కాని రహదారి సౌకర్యాలు కరువైన ఏజన్సీ ప్రాంతాలలో రవాణా ఇతర ఖర్చులు 15 శాతం దాకా గిరిజన సహకార సంస్థ తను గిరిజనులకు ఇచ్చే ధరలోనుండి మినహాయిస్తున్నది. గిరిజనుల ఊళ్ళలో, పొలాల్లో కాసే చింత పనస ఫలసాయం మీద అటవీశాఖ సీనరేజి కట్టించుకోవడం అన్యాయం.

ఈ 15 శాతంలో లోడింగు ఖర్చులు 3 శాతం నికరం రవాణా ఖర్చులు 5 శాతం పెట్టుబడి మీద 5 శాతం భవనాలు, వాహనాలు అరుగుదల 2 శాతం మార్కెట్టు ధరల హెచ్చుతగ్గుల లోటు 3.5 శాతం దాకా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ క్రెడిట్ బ్యాంకునుండి తీసుకున్న అప్పు 1984 సం॥కు 15 లక్షలు, 1985 సం॥కు 20 లక్షలు, 86 లో 36 లక్షలు సంస్థపై వడ్డీ 10 శాతం చెల్లించింది. బలహీన వర్గాలకు వాణిజ్య బ్యాంకు ఇస్తున్నట్లు రు. 4 శాతం వడ్డీకి ఈ అప్పు లభ్యమయితే ఆ మేరకు గిరిజనుడి ఉత్పత్తుల కొనుగోలు రేటు పెంచే వీలవుతుంది.

అలాగే రహదారుల భవనాల శాఖకు ఇచ్చినట్లు సంస్థ డిపోలు ఆఫీసుల రిపేరు ఖర్చులను రెండు శాతం; జాతీయ మార్కెటింగు సమాఖ్య - ఈ భవనాల నిర్వాహణ ఖర్చు ఇప్పుడు ఇస్తున్నట్లు 50 శాతంనుండి 70 శాతం కాక పూర్తి ఖర్చు భరించినట్లయితే ఆ మేరకు గిరిజనులకు లభిస్తుంది. అలాగే సరుకు తరుగుదల, ఆరుదల తగ్గించుకొనడానికి సంస్థ ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. కొనుగోలు ధరలు నిలకడగా ఉండాలంటే కొంత ప్రత్యేక నిధిని అందుకోసం ఏర్పరచాలి. కొనుగోళ్ళు ఎప్పుడూ కొనసాగడం, కొనుగోలుధర నిలకడ దెబ్బతింటే సంస్థ పరువుపోతుంది. దళారీలు విజృంభిస్తారు.

షెడ్యూల్డు కులాల, తెగల ఉత్పత్తులను మార్కెట్టుచేసే సంస్థల్లో అన్నిరకాలైన వాణిజ్యపన్నులు (టర్నోవర్ టాక్సు, పర్చేజ్ టాక్సు) మినహాయింపు వుంది. పై రాయితీలను ఇంతవరకు ఈసంస్థ రాబట్టుకోలేకపోవడానికి ముఖ్యకారణం గత ఐదు సంవత్సరాలలో నలుగురు మేనేజింగ్ డైరెక్టర్లు మారడం. ఈ రాయితీలన్నీ సమకూరితే సిబ్బంది వ్యయాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం జమచేస్తే రవాణాకయ్యే నికరం ఖర్చు 5 శాతం తగ్గింపుతో దగ్గర మార్కెట్టు రేటు గిరిజనుడికి చెల్లించవచ్చు. ఈ రాయితీలు సహకార రంగములోని ఇతర సంస్థలు పొందుతున్నవి. అవి ఈ సంస్థ ఇంకా సాధించుకో

లేకపోవటంవల్ల గిరిజనుడు నష్టపోతున్నాడు. మార్కెట్టు ధరలు, తూకాలు, నాణ్యమైన సేకరణ పద్ధతులు ఇతర సహకార సంస్థలు పనిచేసే విధానం; వీటిగూర్చిన చైతన్యం గిరిజనులలో పెరగకపోతే ఈ రాయితీ సౌకర్యాలవల్ల ఒరిగేది ఏమి ఉండదు. దురదృష్ట వశాత్తు ఈ రంగంలో అటు గిరిజన సంక్షేమశాఖ గాని, ఈ గిరిజన సహకార సంస్థకాని ఇంతవరకు చేసిన కృషి పూజ్యం. ఇంకా గిరిజనులు వస్తు మార్పిడి దశలోనే ఉన్నారు. తూకము, బరువు తమ సరుకును రాబట్టవలసిన రేటు, కొనేవాడు ఎంతచెబితే అంత. గ్రామంలో ఉమ్మడిగా స్ప్రేయర్లు, ట్రాక్టర్లు ఇస్తారేకాని, ఉమ్మడిగా ధర్మకాటాలు అడగాలనీ, పంచిపెట్టాలని ఎవరికీ తోచడంలేదు. అంతేకాదు. ఎంతో ఉత్పత్తి ముడిసరుకుగానే దిగువకు తరలిపోతున్నది. లేదా ఇతర ప్రాంతాలవారి హస్తగతం అయిపోయింది. ఉదాహరణకు పాడేరు శ్రీకాకుళం మన్యంలో గిరిజనులు పిక్క తీయకుండానే చింతపండు అమ్ముతారు. నల్లమల చెంచులు జిగురు బాగా తీస్తారు. కాని, గ్రేడు చేయడం తెలియదు. జిగురుకు ఈమధ్య గిరాకీ పెరిగింది. దీని విలువను గుర్తించి నైపుణ్యాన్ని సంపాదించుకునే లోగానే గోదావరి జిల్లాలలో ఈ జిగురు తీయడాన్ని నిజామాబాద్ నుండి వలస వచ్చిన వాళ్ళ హస్తగతం అయింది. ఇపుడిపుడే వీరిపట్టు సడలుతున్నది.

ముమ్మర కార్యచరణ పథకం కింద సుమారు 2,000 హెక్టార్లలో ఈ జిగురు ఇచ్చే చెట్లు పెంచేందుకు నిధులు కేటాయించారు. వెంటనే జిగురు తీయడంలో గిరిజనుల అభిరుచి పెంచి గిరిజనేతరులను తగ్గించకపోతే పథకంలో భాగంగా పెంచే చెట్లు కూడా వారికే దక్కుతాయి.

ఈ జిగురు అమ్మకంలో కష్టనష్టాలను అధిగమించి కార్పొరేషన్ అఖిల భారత గిరిజనోత్పత్తుల సమాఖ్య (ట్రైబల్ మార్కెటింగు

ఫెడరేషన్ ద్వారా ఎగుమతికి ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోగలిగింది. అయితే వచ్చే లాభంలో 20 శాతం సమాఖ్య కివ్వాలి. దీని రాయితీ కావాలని సంస్థ కోరిక. జిగురు ధర పెంచకపోతే దొంగ రవాణా తగ్గదు.

విశాఖ మన్యంలో గట్లకోత అరికట్టడానికి పెంచిన కితనార ముడిసరుకు నుండి నార తయారీని ప్రోత్సహించాలి. రంపచోడవరంలో కితనార నాటకుండా గిరిజనాభివృద్ధిసంస్థ కితనార వస్తూత్పత్తి యూనిట్ ప్రారంభించడంతో అది మూల పడింది. ఒకవైపు ఈ సహకార సంస్థ తేనెపెట్టెల పెంపకం పెద్ద ఎత్తున చేపడుతుంటే గిరిజనాభివృద్ధి సంస్థ ఎరువులు పురుగుమందులు వాడకాన్ని ప్రోత్సహిస్తున్నాయి. పురుగు మందుల వాడకం తేనెటీగలకు హానికరకం. ఇటువంటి విషయాలను జాగ్రత్తగా గమనించవలసిన అవసరం ఉంటుంది పండి ఎండిన తరువాత చింతపండు, సీకాయ దులపడం ప్రారంభిస్తారు. అదేరోజుల్లో చెట్లు మళ్ళీ పూతమీద ఉంటాయి. పండు దులిపేటప్పుడు పూత రాలిపోయి మరుసటి సంవత్సరం కాపు తగ్గిపోతుంది. శీతలకేంద్రాల్లో నిలవచేయడం ద్వారా కొరత రోజుల్లో అధిక ధర రాబట్టే ప్రయత్నాలు ఎంతవరకు సాధ్యమో గమనించాలి.

ఇక్కడ తాటినార తయారీ మార్కెట్ సౌకర్యం ప్రయత్నాలు ఇంకా ప్రారంభ దశలో ఉన్నాయి. అదిలాబాదు జిల్లాల్లో ప్రత్తి వ్యాపారంలో ఒకప్పుడు ఈ సంస్థ బాగా నష్టపోయింది. ఇటువంటి నష్టాలను ఒక కోటి రూ.ల మేరకు శాసనసభా సంఘం 1984లో రద్దు చేసింది.

కేవలం అటవీ ఉత్పత్తులకే పరిమితంకాకుండా విశాఖ జిల్లాలో విప్పలి మోడి, తూర్పు గోదావరిలో తాటినార, వరంగల్లు జిల్లాలో పొగాకు, అదిలాబాదులో ప్రత్తిని కొనుగోలు చేయడానికి అను

లివ్వడానికి ఈ ఉత్పత్తులకు తగిన మార్కెట్ అన్వేషణకు సంస్థ ప్రయత్నాలు ప్రారంభించింది.

గిరిజన సహకార సంస్థకు అనుబంధంగా ప్రాథమిక సహకార సంఘాలున్నాయి. వీటిల్లో సభ్యత్వం గిరిజనులకే పరిమితం. అయితే ఇందులో గిరిజనులు కూడా పరిమిత సంఖ్యలోనే సభ్యులుగా ఉన్నారు. వీటికి 1983 నుండి ఎన్నికలు నిర్వహించలేదు. కార్పొరేషన్‌లో ఉన్నవారు అంతా నామినేటెడ్ సభ్యులే. అందువల్ల అధికారులు కూడా బదిలీ అయితే అంతకుముందు ప్రయత్నాలన్నీ మూలపడిపో తున్నాయి. సభ్యుల సంఖ్య తక్కువగా ఉన్నందువల్లనే పర్చేజీ టాక్సునుండి సంస్థ మినహాయింపు పొందలేకపోయింది. ఈ సంస్థలో గిరిజనులందరూ సభ్యులు కావాలి.

మేలిరకం సరుకు దొంగరవాణా అవుతుందని నాసిరకం సరుకే తమకు కొనుగోలుకు వస్తుంది. అటవీ ఫలసాయం సంస్థ కొనితీరాలి. కాబట్టి కొనకతప్పడంలేదని అధికారులు అంటుంటారు. కొనుగోలు ధర సగటు నాణ్యతను బట్టి నిర్ణయిస్తారు. కాకవాడ ప్రాంతంలో చింతపండు మేలిరకం కాబట్టి ప్రైవేట్ వర్తకులు ఎక్కువధర ఆశ చూపించి దొంగరవాణా చేస్తున్నారు. ఇటువంటి మేలిరకం ఉత్పత్తుల మార్కెటింగుకు వేరే విధానాలు అవలంభించాలి. అదేకాక ఎక్కువ ధర చెప్పినప్పటికీ తూకం, చెల్లింపులో ప్రైవేట్ వర్తకులు మోసగిస్తారు. ఈ తేడా అర్థం చేసుకునే జ్ఞానాన్ని గిరిజనుడిలో పెంచాలి.

గిరిజనాభివృద్ధి సంస్థలు స్వంత బాకా కొంత తగ్గించుకొని గిరిజనులలో యీ వివేకం పెంచే కృషి చేయాలి. ఈ సంస్థలో గిరిజనుడి అనుబంధం స్థిరపరచడంలో భాగంగా గిరిజనులందరికీ "గిరికార్డ్" పేరుతో క్రెడిట్ కార్డు యాజమాన్యం ఇస్తున్నది. దాంట్లో గిరిజనుడి

ఆస్తులు - అతడు ప్రతి సంవత్సరం అమ్ముతున్న అటవీ ఫలసాయం -
అతనికి ఇవ్వదగిన ఋణం ఈ వివరాలు దాంట్లో ఉంటాయి. గిరిజన
సహకార సంస్థ ఒక బ్యాంక్ గా ప్రతి డిపో ఒక బ్యాంక్ శాఖగా అభివృద్ధి
చేసి ఒక ప్రక్క తక్షణ ఋణసౌకర్యం - కొనుగోలు అమ్మకాలు
మరొక ప్రక్క ఏర్పాటు చేయాలని ప్రయత్నం సాగుతుంది. ఇది
ఫలిస్తే చాలావరకు దళారీలు, దొంగరవాణా బెడద తగ్గుతుంది. సంస్థ
డిపో లున్న చోట బీడీ ఆకు సేకరణ కూడా అటవీశాఖవారు వీరికి
అప్పగించడం ఉత్తమం.

ప్రజల చైతన్యమే, ప్రభుత్వ, అధికారుల సంకల్పాలను
ముందుకు తీసుకుపోతుంది. గిరిజన ప్రాంతంలో ఈ చైతన్యం ఇంచు
మించు నిండు సున్న. జన సమూహానికి లేని అవగాహన వారి నాయ
కులకు కొత్తగా రాదు. అవగాహనలో పెరుగుదల లేని నాయకులు
అన్నిట్లో పెత్తనం కావాలంటారు. కాని జనంలో ఆలోచన పెంచ
లేరు. మార్కెటింగ్ పరిజ్ఞానం, విజయవంతంగా నడుస్తున్న వివిధ
సహకార సంస్థలకు పర్యటనలు ఏర్పాటు చేయాలి. ప్రత్యక్షంగానో
పరోక్షంగానో స్వచ్ఛంద సంస్థల సహకారం స్వీకరించాలి.

1990 లో కరక్కాయల కొనుగోలు రేటు కె. జి. 250 రూ
అంటే గతం కంటె బాగా పెరిగింది,

1985 లో ఇప్పగింజల రేటు కె. జి. 3 నుండి 1989 లో
రూపాయలకు పెరిగింది. సంస్థ, ఇప్పనూనె తీసే యూనిట్
నెలకొల్పడానికి ఖాదీ గ్రామోద్యోగ సంస్థ అంగీకరించింది.
నూనెను ఈ సంస్థ తన సబ్బుల తయారీలో ఉపయోగించుకోవచ్చు

జి. సి. సి. అడుసులు కొనడంలో చాలా అభివృద్ధి సాధించిం
marketing) ప్రైవే
నాఫెడ్ (National cooperative

(Tribal cooperative marketing federation) ద్వారా అమెరికాకు ఎగుమతి చేస్తున్నది. అమెరికాలో దీన్ని పశువుల మేతగా వాడతారట.

ఏజెన్సీలో వర్తకులు అటవీ ఫలసాయంలో ౭0 శాతం, ఆహార ధాన్యాలలో 98 శాతం కొనుగోలు చేయగలుగుతున్నారు. 50 శాతం నిత్యావసర వస్తువులను వారు అమ్ముతున్నారు సుమారు 60 కోట్ల రూపాయలు ఏజన్సీ వ్యాపారంలోని అమ్మకాలలో జి. సి. సి. ది 2 శాతం మాత్రమే.

జి. సి. సి. లో రాష్ట్ర ప్రభుత్వం వాటా రు. 1.39 కోట్లు. సరియైన నిర్వహణ ఫలితంగా 1989 నుండి జి. సి. సి. ఆర్థిక పరిస్థితి మెరుగైంది. సహకార బ్యాంకులనుండి అప్పులు తీసుకోవడం తగ్గించారు. 1989 చివరి వరకు జి. సి. సి. ఆస్తులు 39.90 కోట్లు. 1987లో రు. 2.46 కోట్లు నష్టం నుండి 1989 నాటికి నష్టాన్ని పూడ్చుకొని రు. ౯.49 కోట్ల లాభంలోకి రాగలిగింది. తగినంత పెట్టుబడిలేక సరియైన రేటు వచ్చేదాకా నిలువ చేసే ఆర్థిక వనరులు లేకపోవడం గతంలో నష్టాలకు కొంత కారణం. 1987 నాటికి సిబ్బంది ఖర్చులు 11.37 శాతం. 1989 నాటికి ఇది 9.5 శాతంకు తగ్గింది. సిబ్బంది జీతాలకు ప్రభుత్వం 1989 లో సమకూర్చింది రు. 40 లక్షలు. కాని కొండకోనల్లోపలకు నిత్యావసర వస్తువుల రవాణాకు చాలా వ్యయం అధికంగా భరించవలసి వస్తున్నది. ఈ ఖర్చు పెట్టుకోవలసిన బాధ్యత పౌరసరఫరా కార్పొరేషన్ వారిది.

ఖాదీ గ్రామీణ సంస్థకు ఈ క్రింది ఉత్పత్తుల తయారీకి జి.సి.సి. నిధులు కోరింది. ఇప్ప, కుసుమ, కరంజి, వేప, గింజల నూనెను

వినియోగించుకొని సబ్బుల తయారీకి కితనార, అరటినార, తాటినార పరిశ్రమ, వనమూలికల సేకరణ, తేనెపెట్టెల పరిశ్రమ, కొండచీపుళ్ళ తయారీ, సీకాయ సబ్బుల తయారీ.

మరో రెండువందల డిపోలు, 18 ప్రాథమిక సహకార సంఘాలు, బ్రాంచి కార్యాలయాలు ఆరు డివిజనల్ ఆఫీసులు, మూడు ప్రాంతీయ కార్యాలయాల ప్రారంభానికి ప్రతిపాదనలు పంపారు. వీటి ప్రారంభానికి రూ. **1.54** కోట్లు ప్రతి సాలుకు వ్యవసాయం రూ. **2.35** కోట్లు అవుతుంది. ప్రతి 2000 మంది గిరిజనులకు ఒక డిపో/బ్యాంక్ ఏర్పాటు చేయాలని సంస్థ లక్ష్యం.

# మామిళ్ళ విషయంలో మాట్లాడని ప్రభుత్వం

1971 నుండి ఈ ప్రాంతంలో మామిళ్ళు అక్రమంగా నరకడం జరుగుతుంది. గుజ్జుమామిడివలసలో ఇలా అక్రమంగా నరుకుతున్నందుకు నిరసనగా స్వర్గీయ చిన్నం శాంతయ్య నాయకత్వం మారేడుమిల్లిలో గిరిజనులు విల్లమ్ములు ధరించి ఊరేగింపు అప్పట్లో జరిపారు. అప్పటి కలెక్టర్ శ్రీ పి. యస్. కృష్ణన్ వెంటనే గ్రామం వచ్చి ఈ మామిడిచెట్ల నరకు కొంత అరికట్టారు కాని అది తాత్కాలికమే అయింది.

1979 లో మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా మారేడుమిల్లి వచ్చినప్పుడు అప్పటి బొడ్లంక సర్పంచ్ పల్లాల రామిరెడ్డి ప్లైవుడ్ ఫ్యాక్టరీ చేస్తున్న ఈ మామిడిచెట్ల నరుకు ఆపవలసిందని ఒక వినతి పత్రం ఇచ్చాడు. కాని ఏమీ ఫలితం లేకపోయింది అని ట్రైబ్స్ ఆఫ్ ఇండియా (1988) అనే పుస్తకంలో ప్రొఫెసర్ హైమెండార్ఫ్ విస్తారంగా వ్రాశారు.

1987 లో చిప్కో నాయకుడు చండీప్రసాద్ భట్ తూర్పు గోదావరి అడవులలో పర్యటించడంతో ఉత్తేజితులైన గిరిజనులు హైకోర్టులో రిట్ వేశారు.

ఈ ప్రజా ఉద్యమానికి మద్దతుగా—

గతంలో జరిగిన నరుకు నిబంధనలు అతిక్రమించిన సంఘటనలు జిల్లా అటవీశాఖాధికారికి శక్తి సంస్థ ఫిర్యాదు చేసింది. ఈ యేడు అటువంటి అక్రమ నరికివేత జరుగకుండా ప్రజలలోను, అధికారులను ముందే హెచ్చరించింది. ఏగవలస గ్రామ ప్రజలు ఏగవలస కూపులో తమకు పనికివచ్చే చెట్లకు గుర్తులు కూడా పెట్టారు. కాని ప్రజలు

వెళ్ళిపోగానే 1402, 1302, 1320, 1334, 1435, 1 15, 1323, 1298, 1352, 379 నెంబర్లు గల చెట్లు నరికి వేశారని, శక్తి సంస్థ అటు ఫారెస్టు రేంజర్‌కు, ఇటు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుకు ఫిర్యాదు చేసింది. అసలు ఈ నెంబరు గల చెట్లను ఫారెస్టు డిపార్ట్‌మెంటు నరకడానికి కళ్ళు మూసుకొని గుర్తు పెట్టిందని ఆరోపించింది. అరగాడ లోని రొలయ్యలోవలో ఎన్యూమరేషన్ అక్రమం అంటూ చెట్ల నెంబర్లు ఉదహరిస్తూ ఫిర్యాదు చేసింది.

ఫ్యాక్టరీ కార్మికులకు 7 నెలలుగా జీతాలు లేవని, ఇపుడు తాము నరుకు ఆపించే ప్రయత్నం ద్వారా ఫ్యాక్టరీకి ముడిసరుకు అందకుండా చేస్తున్నారని కొందరు కార్మికులను రెచ్చగొడుతున్నారని శివరామకృష్ణ అన్నారు. కార్మికులను నష్టపరచే ఉద్దేశ్యము తమకు లేదని నిబంధనల ప్రకారం నరుకు కొనసాగించమని మాత్రమే తాము వత్తిడి చేస్తున్నామని శక్తి స్పష్టం చేసింది.

కార్మికులు కోరే పక్షంలో ఈ ఫ్యాక్టరీని కార్మికులకే అప్ప గించవలసిందిగా తాము కూడా ప్రయత్నం చేయగలమని, ఇటీవల సుప్రీంకోర్టు మూతపడిన కమాని ట్యూబ్స్ కంపెనీని కార్మికులకే అప్పగించిన సందర్భాన్ని శక్తి గుర్తు చేసింది. కోర్టువారు పండ్లచెట్లు నరకవద్దని నిబంధన ప్రకారం మాత్రమే నరుకు సాగించాలని ఉత్తర్వు లిచ్చారు.

# ఒరిస్సా గిరిజనుల గూర్చిన -
# స్థానిక గిరిజనుల అనుభవాలు

## ఆంధ్ర గిరిజన ప్రాంతాలలో ఒరిస్సా గిరిజనులు

భాషా రాష్ట్రాల నిర్మాణం జరుగుచున్నప్పుడు తెలుగు మాట్లాడు వారికి ఆంధ్ర రాష్ట్రమని, ఒరియా మాట్లాడు వారికి ఒరిస్సా రాష్ట్రమని రాష్ట్ర విభజన జరిగినది. అట్టి తరుణములో మల్కానగిరి తాలూకాను ఒరిస్సా రాష్ట్రములో చేర్చడం జరిగింది. ఏ రాష్ట్రమునకు సంబంధించిన ప్రజలయొక్క భవిష్యత్తును తీర్చిదిద్దుట ఆ రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించ వలసియున్నది.

కాని, ఒరిస్సా గిరిజనులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్ర గిరిజనులతో సమానంగా గృహ నిర్మాణ పథకముల యందును ఒరిస్సా గిరిజనులకు కల్పించుచూ, వసతి, ఋణ సౌకర్యములు, విద్యా సౌకర్యములు, ఉద్యోగములు మొదలగు వాటిని ఒరిస్సా గిరిజనులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పించుచున్నది. నేటికీ ఆంధ్ర గిరిజన ప్రాంతములలో 50 శాతం వరకు ఒరిస్సా గిరిజనులు నివసించుచున్నారు. వీరిలో ముఖ్యమైన ఒరిస్సా గిరిజన తెగలు బగత, పోర్జ, కొండదొర, కమ్మరి మొదలగువారు.

ఈ ఒరిస్సా గిరిజనులు విచక్షణా రహితంగా అడవులను నరికివేయుట చేత, గిరిజన ప్రాంతములలో వర్షములు కూడ కొరవడినవి. ఒరిస్సా గిరిజనులు ఆంధ్ర గిరిజన ప్రాంతములలో నివసింపకూడదని కాదు. భారతీయ పౌరుడు భారతదేశములో ఎక్కడనైనా జీవించ వచ్చును. కాని వర్తకమో, లేక వేరే వృత్తియో చేసి జీవించవలయును. కాని, భూ, గృహ, విద్యా, ఉద్యోగ సౌకర్యములకు రాష్ట్రేతర గిరిజనులకు కల్పించుటచేత, రాష్ట్ర, గిరిజనులకు, భూ,

గృహ, విద్య, ఉద్యోగ సౌకర్యములలో సగము వరకు మాత్రమే అనుభవించుటకు అవకాశమున్నవి. ఒరిస్సా గిరిజనులను- 1) కమురు తోట, 2) దబ్బతోట, 3) గంగవరం-కాలనీలలో కేవలం ఒరిస్సా గిరిజనులు మాత్రమే ఉన్నారు.

ఒరిస్సా గిరిజనులు ఆంధ్రప్రదేశ్ లో నివసించుటచేత, గిరిజన ప్రాంతములలో ప్రస్తుతం ఉన్న అల్లకల్లోలములకు ముఖ్యకారణమై యున్నది.

గిరిజనులు నివసించు గృహముల పైకప్పు అడవులలో దొరుకు గడ్డితో కప్పుకొందురు. కాని ఒరిస్సా గిరిజనులు ఆ ప్రాంతాలలో ఎక్కువగా నివసించుటచేత, గడ్డిభూము లన్నియు వారి పశువులు పాడు చేయుటచేత, గడ్డి కరవై, తలదాచుకొనుటకు గృహ నిర్మాణము కూడ చేసుకొనలేక పోవుచున్నారు.

ఒరిస్సా గిరిజనులు చెట్లను విచక్షణారహితంగా నరికివేయుటచేత, అనావృష్టి ఏర్పడి, పంటలుతగ్గి, జీవనోపాధికి ఇబ్బంది పడుచున్నారు.

నేడు విద్యాలయములలో ఒరిస్సా గిరిజన విద్యార్థులు కూడా ఎక్కువగా యుండుటచేత, ఆంధ్ర గిరిజన విద్యార్థులకు సీట్లు దొరకక బాధపడుచున్నారు.

వృద్ధాప్యపు పెన్షన్లు ఆంధ్ర గిరిజనులకన్నా ఒరిస్సా గిరిజనులకే చెల్లించబడుచున్నవి. ఇంతవరకు పెన్షన్‌కు నోచుకోని ఆంధ్ర గిరిజనులు ఇంకా ఎందరో యున్నారు.

కావున, పై విషయాలను ప్రభుత్వం వెంటనే పరిశీలించి ఒరిస్సా గిరిజనుల ఉనికి వలన, ఆంధ్రప్రదేశ్ గిరిజనుల ప్రయోజనాలు దెబ్బ తినకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై వుంది.

— * —

విజయనగరం జిల్లా :

# టేకు తోటల కోసం గిరిజనులను తరిమివేసిన అటవీశాఖ ప్రతాపం

విజయనగరం జిల్లాలో మక్కువ మండలం కుడంగి గ్రామంలో అటవీశాఖ టేకు తోట వేయడం ప్రారంభించడంతో గిరిజనులు తిరగబడ్డారు.

కుడంగి గ్రామంలో సర్వే నెం. 178 లో 25-35 సెంట్లు భూమి గలిగిన 49 గిరిజన కుటుంబాలు వ్యవసాయం చేసుకుంటున్నాయి. అటవీశాఖ ఈ భూమిలో టేకు తోట వేయడం ప్రారంభించినపుడు వారు అడ్డుకున్నారు. 1980 అటవీ సంరక్షణ చట్టం రాకముందే గిరిజనులు చేసుకున్న పోడు భూములనుండి వారిని తొలగించవద్దనే ప్రభుత్వ మెమో నెం. 26531/ఫారెస్టు-1/87-1, ది. 28-12-87 లక్ష్యం చేయకుండా టేకుతోట వేయడం వారు కొనసాగించారు.

18-5-89 న దుగ్గేరు చక్కవలస గ్రామాల్లో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసరు పర్యటనలో దుగ్గేరు, చక్కవలస గ్రామాల గిరిజనులు ఈ సమస్యను వారి దృష్టికి తెచ్చారు. ఫారెస్టు రేంజు ఆఫీసరుకూడా అక్కడ ఉన్నారు. పోడు భూముల జోలికి అటవీ శాఖ పోదని వారికి రేంజు ఆఫీసరును సంప్రదించి గిరిజనులను సమాధాన పరచడం జరిగింది.

కాని ఇందుకు వ్యతిరేకంగా అటవిశాఖ టేకు మొక్కలు అదే పొలంలో వేయడం కొనసాగించింది. ఇంత సున్నితమైన ప్రజా సమస్య అధికారుల మాట గూర్చి అటవిశాఖాధికారి కన్సర్వేటరుతో గాని కలెక్టరు, సబ్ కలెక్టరులతో గాని ప్రస్తావించలేదు.

18-12-62 న తయారు చేసిన ఫెయిర్ అడంగల్ ప్రకారం అల్లగరువు (గూడు (గ్రామాల్లో సిసింగ్ ఈ (గూడుపుంగోడి) ని 17,041.76 ఎకరాల్లో 6,177.06 ఎకరాలు పోరంబోకుగా నమోదై ఉంది. కాని సర్వే నెం. వారీగా విస్తీర్ణం చూపించేటప్పుడు సర్వే నెం. 178 లో 16000 ఎకరాలు పోరంబోకుగా రిజర్వు ఫారెస్టుగా చూపించడం జరిగింది. ఈ 'ఎ' రిజిస్టరు 31-12-67 న తయారు చేశారు.

ఈ అంకెల్లో ఏదో పొరబాటున్నట్లు స్పష్టమౌతున్నది. ఈ పొరబాటు సవరించుకోకుండా జి.వో.యం.ఎస్. నం. 237 యఫ్. అండ్ ఆర్. డి. (ఫారెస్టు-III) అటవీశాఖ ది. 9-7-1974 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ అటవీ చట్టం 1967 సెక్షన్ 15 కింద రిజర్వు ఫారెస్టుగా ఈ పోరంబోకును ప్రకటించడం జరిగింది. కాబట్టి ముందీ అంకె తగువు తేల్చాలి. అదీకాక పోరంబోకు ప్రక్కనున్న గిరిజనుల జిరాయితీ పొలాలను కూడా ఈ సర్వే నెంబరులోనే పొరబాటున కలిపేశారేమో కూడా పరిశీలించాలి.

1957 అటవీ చట్టంలో నిబంధనలను విస్మరించి పొలాలమీద కొందరికి గల హక్కులను విస్మరించి, రద్దుపరచి రిజర్వుగా ప్రకటించారేమో పరిశీలించాలి.

సీతగడ్డ ప్రక్కన మూడు గిరిజన కుటుంబాలు పోడు చేస్తున్నవి. ఈ పోడు భూములు చాలా పాతకాలం నాటివని చూస్తేనే తెలుస్తుంది. ఆశతో పోడుకోసం అడవి అంతా నరికేస్తున్నారనేది కళ్ళు మూసుకుపోయి మాట్లాడేమాట. ఈ పొలంలో గడ్డి కూడా వేసుకున్నారు. ఇప్పుడు టేకు మొక్కలు వేసినచోట కొండకింజలు పండించేవారు. కె. నీలయ్య, లోడు రామయ్య, సంగన్న పొలాలు అటువంటివే. గిరిజనులు పోడు ఇంకా పెరిగే అవకాశం ఉన్నచోట దాన్ని అరికట్టి దానికి టేకు తోట వేయడం మొదలు పెట్టినట్లుగా కనిపిస్తుంది.

గిరిజనుల సాయంతోనే వాళ్ళ కేమీ చెప్పకుండా తోటలువేసే కార్యక్రమం మొదలు పెట్టారు. ఈ తోటలకు హద్దులు వేయడంలో నారయ్య, కె. డరుకు, కె. దొర, కె. రత్న, టి. లక్క, కె. ఎంగు అనే గిరిజనులను ఉపయోగించుకున్నారు. వాళ్ళకో రూపాయి కూడా ముట్టచెప్పలేదు. వాళ్ళు తమకు ఈ చదునైన భూములకు పట్టాలిచ్చి వాలు భూములు అటవీశాఖ ఉంచుకుంటుం దనుకున్నారు. తీరా హద్దులేసిన తరువాత గిరిజనులను కొండల్లోకి పోయి ఈ భూములు తోటలకు వదిలేయ వలసిందిగా బెదిరించారు.

ఆర్. సి. నెం. 101/65; ది 9-11-83 లో సి. సూర్యనారాయణమూర్తి అనే ఫారెస్టు సెటిల్మెంటు ఆఫీసరు (విశాఖపట్నం) పార్వతీపురం రేంజి ఆఫీసరుకు దుగ్గేరు బ్లాకు రిజర్వు ఫారెస్టుగా ప్రకటించినట్లు ఉత్తరం వ్రాశారు. 9-11-83 న చేసిన ప్రకటన 9-7-74 నుండి అమలు జరుగుతున్నట్లు భావించాలని కూడా ఆ ఉత్తరం చెపుతుంది. అసలు ఈ ప్రకటన గురించి ఆ పోలాల్లో ఉన్న గిరిజనులకు తెలియదు. ఆ మేరకు రికార్డులను సవరించలేదు. ఇంకా చెప్పాలంటే ఈ ప్రకటనలో మేడంగికి అనుబంధంగా 123 ఎకరాలున్నట్లు చూపించారు. ఇప్పుడున్న వ్యవసాయం ఊరంతా కలుపుకొని 200 ఎకరాలకు మించదు. కాబట్టి దీన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. ఇవన్నీ తనిఖీ చేసుకోకుండా అటవీశాఖ గిరిజనుల పొలాలు అసహనంతో ఆక్రమించాలనుకోడం మంచి పనికాదు. పైగా ప్రక్కన పోలీసు స్టేషన్లో క్లయిమ్ నెం. 33, 34 లో గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులు ఈ అక్రమ వ్యవసాయం ప్రోత్సహిస్తున్నట్లు ప్రథమ దర్యాప్తు పత్రం (FIR) తయారు చేశారు. 1-8-1989 న 12 మంది గిరిజనులను అరెస్టు చేశారు.

గిరిజనుల సాయం తీసుకోక పోవడం - 1980 కి ముందు గిరిజనుల పోడు భూముల జోలికి పోవద్దనే ప్రభుత్వ మెమో ఖాతరు చేయక పోవడం.

ప్రభుత్వంలోని పాలనాధికారుల మీదనే కేసు పెట్టడం నీటన్నింటితో ఒక అశాంతియుతమైన చికాకు ఏర్పరచే వాతావరణం ఏర్పడింది.

మేడంగి కొండకు ఎగువన సర్వే నెం, 178 మైనర్ సర్క్యూట్ భూమిలో పోడు చేస్తున్న గిరిజనులు 32 మంది.

| | | ఎకరాలు-సెంట్లు |
|---|---|---|
| 1) | శ్రీ కొండతమర రత్తు<br>తండ్రి కొండతమర దేబు | 1-50 |
| 2) | శ్రీ కొండతమర దేరుకు<br>తండ్రి కంగు | 0-50 |
| 3) | శ్రీ కొండతమర దేబుసామంతు<br>తండ్రి లక్ష్మజన్నే | 4-00 |
| 4) | శ్రీ కొండతమర మణి<br>తండ్రి భీమసామంతు | 0-60 |
| 5) | శ్రీ కొండతమర ముత్యాలు<br>తండ్రి సన్నాము | 1.00 |
| 6) | శ్రీ కొండతమర చుకురు<br>తండ్రి లోజు | 0-50 |
| 7) | శ్రీదారపు కెంబు<br>తండ్రి సన్యాసి | 1-00 |
| 8) | శ్రీ కొండతామర పల్సె<br>తండ్రి నర్సి | 0-50 |
| 9) | శ్రీ పాలక సుజును | 1-00 |
| 10) | శ్రీ కొండతామర దొంబు | 0-50 |
| 11) | శ్రీ మెల్లిక దాసిదు<br>తండ్రి మద్దు | 0-50 |

| | | ఎకరాలు—సెంట్లు. |
|---|---|---|
| 12) | శ్రీ మల్లిక సూర తండ్రి సన్ను | 0-50 |
| 13) | శ్రీ మల్లిక కుసును | 1-00 |
| 14) | శ్రీ మల్లిక మరియ | 0-60 |
| 15) | శ్రీ కొండతామర బందు | 0-60 |
| 16) | శ్రీ కొండతామర సొన్న | 0-30 |
| 17) | శ్రీ కొండతామర దాసు | 0-50 |
| 18) | శ్రీ కొండయమర మల్లి | 0-50 |
| 19) | శ్రీ తడంగి లాజు | 0-40 |
| 20) | శ్రీ కొండతామర సింగు | 0-45 |
| 21) | శ్రీ కొండతామర సంబురు | 0-65 |
| 22) | శ్రీ కొండతామర సరతి | 0-40 |
| 23) | శ్రీ సీదారపు రామయ్య | 0-20 |
| 24) | శ్రీ సీదారపు కాడియ్య | 0-25 |
| 25) | శ్రీ పలకా నందు | 0-30 |
| 26) | శ్రీ కొండతామర అంట్రి | 0-20 |
| 27) | శ్రీ సీదారపు సుశీల | 0-20 |
| 28) | శ్రీ సీదారపు హరి | 0-25 |
| 29) | శ్రీ సోడిపల్లి కుమిటి | 0-20 |
| 30) | శ్రీ కొండతామర బిత్తా | 0-45 |
| 31) | శ్రీ కొండతామర చినయిదా | 0-25 |
| 32) | శ్రీ కొండతామర రత్న | |

ఇదే సర్వే నెంబరు అదే కొండ దిగువున పోడు చేస్తున్నవారు 17 మంది.

| | | రములు-సెంట్లు |
|---|---|---|
| 1) | శ్రీ కొండతామర కామయ్య<br>తండ్రి ముగిరి | 1-00 |
| 2) | శ్రీ కొండతామర సంగన్న<br>తండ్రి దేబు | 0-80 |
| 3) | శ్రీ కొండతామర నీలయ్య<br>తండ్రి బీరుసామంతు | 1-50 |
| 4) | శ్రీ కొండతామర చిన కొంగు<br>తండ్రి సుల్లు | 4-00 |
| 5) | శ్రీ కొండతామర ఎందు<br>తండ్రి సన్నుము | 0-40 |
| 6) | శ్రీ కొండతామర పీరన్న<br>తండ్రి డెంబు | 4-00 |
| 7) | శ్రీ తడంగి నంద<br>తండ్రి సింగురు | 1-50 |
| 8) | శ్రీ కొండతామర ముత్యాలు<br>తండ్రి సన్నాము | 1-50 |
| 9) | శ్రీ పాలిక లిజ్జు<br>తండ్రి చిట్టూ | 1-50 |
| 10) | శ్రీ కొండతామర డెరుకు<br>తండ్రి గిన్న | 4-50 |
| 11) | శ్రీ కొండతామర కామయ్య<br>తండ్రి ముంగిరి | 0-40 |
| 12) | శ్రీ కొండతామర సర్తి<br>తండ్రి సీతన్న | 3-50 |
| 13) | శ్రీ కొండతామర ఇంగు<br>తండ్రి జంత్రి | 2-00 |

ఎకరములు-సెంట్లు.

14) శ్రీ కొండతామర లూద్రా 3-00
తండ్రి కామయ్య

15) శ్రీ కొండతామర మణి 3-00
తండ్రి భీమసింగు

16) శ్రీ కొండతామర దేబుసామంతు 6-00
తండ్రి లక్కుసామంతు

17) శ్రీ మెల్లిక దేవు 1-00
తండ్రి లింగు

ఇదే సర్వే నెంబరు అదే కొండపైన, దిగువన రెండుచోట్ల పోడు చేస్తున్నవారు - 3.

1) శ్రీ కొండతామర దేబుసామంతు
తండ్రి లక్కు జన్ని

2) శ్రీ కొండతామర మణి
తండ్రి భీమసామంతు

3) శ్రీ కొండతామర ముత్యాలు
తండ్రి సన్నము

# భూమి తగువులలో మడత పేచీలు

తూర్పు గోదావరి జిల్లా పెద్యాల్లు ప్రాంతంలో ప్రభుత్వ గ్రామాలు 128, ఎస్టేట్ గ్రామాలు 21. ముఠా గ్రామాలు 394, ముఖాసా గ్రామాలు 6 మొత్తం 549 గ్రామాలు.

ప్రభుత్వ గ్రామాలు 1902 తరువాత 1932 సర్వే సెటిల్మెంటు జరిగింది. 1955 లో భూమి రికార్డు అచ్చువేయడం కూడా జరిగింది. కాబట్టి యల్ టి ఆర్ చట్టం (1959) అమలు పరచడంలో ఎటువంటి ఇబ్బంది లేదు.

ఎస్టేట్ గ్రామాలు :-

ఎస్టేట్ ఎబాలిషన్ చట్టం 1948, రెగ్యులేషన్ 4/1951 ప్రకారం ప్రభుత్వం ఎస్టేట్ రద్దు చేసింది. 4/1951 రెగ్యులేషన్ ద్వారా 1948 ఎస్టేట్ ఎబాలిషన్ చట్టాన్ని పెద్యాల్లు ప్రాంతాలకు వర్తింప చేశారు. 1952 లో ఎస్టేట్లను రద్దు చేసి ప్రభుత్వం ఈ గ్రామాలను స్వాధీనం చేసుకుంది.

అయితే చాలా కాలం వరకు ఎటువంటి సర్వే జరగలేదు. 1948 చట్టం ఎస్టేట్ భూములను రైత్వారీ మరియు సెటిల్మెంట్ కిందికి తీసుకురావలసిన విధానాన్ని, విధించవలసిన శిస్తు ఇతర విషయాలను వివరిస్తుంది. రెగ్యులేషన్ 4/1951 లోని సెక్షన్ 2 గిరిజనేతరులకు పట్టాలు జారీ చేయడంలో ఎటువంటి అభ్యంతరాలు విధించలేదు. 1-7-1945 నుండి ఆక్రమణలో ఉన్నవారు పట్టాకు అర్హులని సెక్షన్ 11, ఎస్టేట్ రద్దు చట్టం చెప్తుంది.

ఈ మధ్య కాలంలో అంతకుముందు అనేక అక్రమ పద్ధతుల ద్వారా గిరిజనుల పొలాలను గిరిజనేతరులు స్వాధీనం చేసుకున్నారు. 1970 వరకు ఎటువంటి సెటిల్మెంటు లేకుండానే జరిగిపోయింది.

II 2/70 రైయ్యత్వారీ చట్టంలో రెండు షరతులున్నాయి.

1) ఈ రెగ్యులేషన్ అమలులోకి వచ్చే తేదీకి ముందు 8 ఏళ్లుగా గిరిజనేతరుల స్వాధీనంలో ఉండాలి.

2) అటువంటి స్వాధీనం 1959 భూబదలాయింపు క్రమబద్ధీకరణ చట్టానికి వ్యతిరేకంగా ఉండరాదు.

ఈరెండు షరతులను సెటిల్మెంట్ అధికారులు పట్టించుకోకుండా దేవీపట్నం మండలంలోనే ఎస్టేట్ గ్రామాల్లో 3000 హెక్టార్ల భూమికి గిరిజనేతరులకు సెటిల్మెంటు పట్టాలు మంజూరు చేశారు.

ముఠా గ్రామాలు :-

2/69 రెగ్యులేషన్ ప్రకారం ముఠాలు రద్దుచేసి రైత్వారీ పట్టాలు ఇచ్చారు. ఇక్కడ కూడా 2/70 లో విధించినట్లుగా రెండు షరతులు విధించారు.

2700 హెక్టార్ల భూమికి గిరిజనేతరులకు అక్రమంగా పట్టాలిచ్చారు. ఇక్కడ కూడా 59 చట్టాన్ని విస్మరించి గిరిజనేతరులకు పట్టా లిచ్చారు.

ముఖాసాలు :-

1/89 రెగ్యులేషన్ ప్రకారం ముఖాసాలు రద్దయినాయి. ఇంకా సెటిల్మెంట్ జరగలేదు.

III ఈ 2/69 2/70 రైత్వారీ చట్టం ప్రకారం సెటిల్మెంటు ఆఫీసరు పట్టా లిచ్చేటప్పుడు 1959 చట్టంలో ఈ క్రింది అంశాలను చాలా అరుదుగా పరిశీలనకు తీసుకొన్నట్లు కనిపిస్తున్నది.

1) 1959 చట్టాన్ని బట్టి కేసులు విచారించే అధికారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తప్ప సెటిల్మెంటు ఆఫీసర్‌కు లేదు. (అయినప్పటికీ ఈ చర్చ తామే చేసి గిరిజనేతరుడికి పట్టా ఇవ్వడం సబబేనని తీర్మానం చేసి సెటిల్మెంటు ఉత్తర్వులు జారీ చేసేవారు)

2) అంతేకాక రెగ్యులేషన్ 1/70 ప్రకారం తను గిరిజనుడి పొలం ఆక్రమించలేదన్న విషయం గిరిజనేతరుడు నిరూపించుకోవాలి. లేకపోతే అది గిరిజనుడి భూమికిందనే లెక్క. కాబట్టి గిరిజనుడు పట్టాకోసం దరఖాస్తు చేయనంత మాత్రాన, గిరిజను డెప్పుడు ఆ పొలం చేయలేదని భావించి అది ఆధారంగా గిరిజనేతరుడికి పట్టా ఇవ్వడం సరైనది కాదు. ఇది 1/70 చట్టంలోని PRESUMPTION ను ఉల్లంఘించడమే.

రిట్ పిటీషన్ 2169/81 ది. 16-12-1987 లో హైకోర్టు సెటిల్మెంటు పట్టాల అవకతవకలను కూడా విచారించే అధికారం యల్ టి ఆర్ అధికారులకున్నాయని తీర్పు చెప్పగా

2/69, 2/70 ద్వారా సెటిల్మెంట్ పట్టాలిచ్చిన సందర్భాలలో పట్టా రద్దుకోసం డైరెక్టర్ సెటిల్మెంటు ముందు అప్పీలు చేయడంతప్ప ఈ పట్టాలను విచారించే అధికారం యల్ టి ఆర్ కు చట్టం ఇవ్వడం లేదని రిట్ పిటిషన్ 3199/86 లో తరువాత తీర్పెల్లో కూడా స్పష్టం చేసింది. పట్టాలు రద్దు చేసిన తరువాత మాత్రమే గిరిజనేతరుడిని భూమినుండి తొలగించాలని కోర్టు సూచించింది.

కోర్టు ఈ రకమైన నిర్ణయం ప్రకటించినందున, 2/69, 2/70 రెగ్యులేషన్ కింద గిరిజనేతరులకు అక్రమంగా పట్టా లివ్వడం ద్వారా గిరిజనులకు జరిగిన అన్యాయం సరిదిద్దడానికి మూడు మార్గాలున్నాయి.

1) పట్టాలపై విచారణ చేసే డైరెక్టర్ సెటిల్మెంటు అధికారాన్ని జిల్లా కలెక్టర్ కిచ్చి త్వరితగతిని సెటిల్మెంట్ పట్టాలను విచారించడం.

2) 2/69, 2/70 సెటిల్మెంటు రద్దుచేసి — మళ్లీ సెటిల్మెంటు జరిపించడం. ఇది చాలా ఖర్చు శ్రమతో కూడిన వ్యవహారం.

3) యల్ టి ఆర్ (59) నిబంధనలకు లోబడి ఉండాలని 2/69 2/70 రైత్వారీ చట్టాలను సెక్షన్ 5 ను సవరించడం.

ఈ మూడింటిలో ఏదో ఒక నిర్ణయం తీసుకోకపోతే గిరిజనులకు భూముల అప్పగించే ప్రయత్నం ముందుకు సాగదు.

ప్రభుత్వం ముఠాలలో, మహల్‌లలో ఇచ్చిన పట్టాలను మాత్రం రద్దుచేసే డైరుక్టర్ సెటిల్మెంట్ అధికారాలను ఇటీవలే జిల్లా కలెక్టరుకు అప్పగించింది. ఎస్టేట్ పట్టాల విషయం ముట్టుకోలేదు.

అయితే కలెక్టర్ డైరెక్టర్ సెటిల్మెంటు అధికారాలు ఉపయోగించి పట్టాలు రద్దు చేయగానే, గిరిజనేతరులు కమీషనర్ సెటిల్మెంటుకు గాని కోర్టుకు గాని వెళతారు. ఆ రకంగా వివాదం పెరుగుతోంది. బోలెడు డబ్బుపోసి గిరిజనేతరులు కోర్టుచుట్టూ తిరుగుతారు. కాబట్టి రెగ్యులేషన్‌ను సవరించి సాగులోనికి పట్టాలను, 1960-70 మధ్య ఏజన్సీలో నివాసం లేనివారి పట్టాలను శాశ్వతంగా రద్దుచేసి నికరంగా వివాదస్పదమైన పట్టాలను తేల్చడం, వాటిమీద ఒక కాల పరిమితిలో తీర్పు జరగాలని చట్టంలో నిబంధన విధించడం; కలెక్టరు పట్టాలు రద్దుచేసిన వెంటనే కోర్టు నుండి లేదా కమీషనర్ నుండి తుది తీర్పు వెలువడే భూమి గిరిజనుడి అధీనంలోనే ఉండేటట్లు, చూడడం ఈ విచారణ, సవరణలు ఎస్టేట్లకు వర్తింప చేయడం అవసరం.

—•••—

# హక్కులు కోల్పోతున్న గిరిజనులు

బలహీన వర్గాలకు సాధారణంగా ఉన్న సమస్యలకు, గిరిజనుల సమస్యలకు కొన్ని మౌలికమైన తేడాలున్నాయి. కూలీ నాలీ బతుకు వెట్టిచాకిరి యజమాని దయాదాక్షిణ్యాల మీద ఆధారపడిన మనుగడ. గ్రామాలను వదిలి బతుకు తెరువుకు నగరాలకు వలసపోవడం ఇవి దిగువ ప్రాంతంలో బలహీన వర్గాల సమస్యలు కాగా—కొండలలో, అడవులలో బతికేగిరిజనులు సాధారణంగా వెట్టిచాకిరికి, నగరాలకు వలసిపోవడానికి ఇష్టపడరు. తాను సాగులోకి తెచ్చుకున్న భూమి అప్పులకింద ఆక్రమిస్తే, గిరిజనుడు ఆ భూమిని వదిలి - లోతట్టున ఉన్న మరో కొండ మీద మళ్లీ అడవి నరికి చేను చేసుకోవడం (పోడు వ్యవసాయం) మొదలు పెడతాడు. కాస్తా కూస్తో భూమి పోగొట్టుకున్న హరిజనుడు వేరే దారిలేక ఆపొలంకొన్న ఆసామి కిందే వెట్టివాడుగా మారిపోతాడు. లేదా నగరాలకు వలసపోతాడు. మరోచోట బంజరు చేసుకుందామనుకుంటే గ్రామాలలో అదంత తేలికైన పనికాదు. పెద్దలు, అధికారులు పడనివ్వరు. అందరూ భూమిగల వాళ్లయితే మా పొలం పనులు ఎవరు చేస్తారు. అనే భయంతో భూస్వామ్యవర్గాలు స్వతంత్రంగా బతికే ప్రయత్నాలను సాగనివ్వరు. అందుకే గ్రామాలలో బీదలు నగరాలకు వలసపోతారు. అడవులలో పరిస్థితి వేరు. అయితే అడవులన్నీ "రిజర్వు" చేశారు. దట్టమైన అడవి నరికితే తప్ప పోడు వ్యవసాయంలో కొద్దిగానన్నా పంట చేతికిరాదు. కాబట్టి అడవులలోకి పోవడానికి అటవీశాఖ ఒప్పుకోదు. కొన్ని గ్రామాల మీదుగానే ఈ అటవీశాఖవారు రిజర్వు ఫారెస్టు సరిహద్దు గీశారు. గ్రామాల చుట్టూ ఉన్న అడవులు నరికి. వాటికి బదులు గిరిజనులకు కూలీ తప్ప కూడుపెట్టని యూకలిప్టస్, టేకు తోటలు నాటారు. కాబట్టి గిరిజనుడు బతకాలంటే అటవీశాఖను ఎదిరించక తప్పదు. రాష్ట్రం మొత్తం

మీాద ఒక లక్ష ఎకరాల రిజర్వు ఫారెస్టు భూములలో గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తున్నారు. వీరు రోజు అటవీశాఖ బెదిరింపులను ఎదుర్కొనవలసి వస్తుంది. తెలుగుదేశం ప్రభుత్వం అటవీ సంరక్షణ చట్టం (1980) రాకముందు గిరిజనులు చేసుకున్న కొండ పోడు లన్నీ వారికే దాఖలు పరిచాలని ఒక ఉత్తర్వు జారీ చేసింది. దీని ప్రకారం సర్వేలు కూడా కొన్నిచోట్ల జరిగాయి. కాని ఈ భూములను వదులు కోవడానికి అటవీశాఖ ఒప్పుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం అనుమతి కూడా కావాలి. రిజర్వులోని పోడు భూములలో చెట్టు పట్టా పథకం అమలు పరచడానికి అనుమతిని, నిధులను అటవీశాఖ నాలుగేండ్ల క్రితమే అడిగింది. కాని అది కేంద్ర ప్రభుత్వం అనుగ్రహానికి నోచుకో లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆ విషయంలో శ్రద్ధలేదు. పైగా చెట్టు పట్టా అంటూ ఒక హక్కు కల్పిస్తే ఆ తరువాత దానిని వ్యవసాయా నికి మారుస్తాడేమో అనే భయం కూడా అటవీశాఖ వారికి ఉన్నది. ప్రస్తుతం అంతర్జాతీయ ఆహారాభివృద్ధి నిధి సంస్థ (IFAD) ద్వారా అభివృద్ధి పరచదలచినది. రిజర్వ్ బయట రెవిన్యూ భూములలో పోడు భూములను మాత్రమే ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకునేంతవరకు రిజర్వులో పోడు భూములు అలాగే ఉండవు. అవి క్రమంగా మట్టి కొట్టుకొనిపోయి బోడి కొండలై పోతున్నవి.

అలాగే విశాఖ మన్యం సామంతులు చేస్తున్న భూమిగూర్చి ఒరిస్సా - ఇటు ఆంధ్ర ప్రభుత్వాలు ఏమీా పట్టించుకోవడం లేదు. వారి జీవితం దుర్భరమై - ఆ భూములు అడవులు క్రమంగా క్షీణించి పోతున్నది.

అన్ రిజర్వులో భూమి కూడా వంటచెరకు వ్యాపారులు, పడవల తయారీ వ్యాపారులు, ఫర్నీచర్ వాళ్ళు, ప్లైవుడ్, పేపర్ మిల్ ఫ్యాక్టరీలు, బొగ్గుల వ్యాపారులు చేశారు. వారందరూ తమ దొంగ

రవాణాలన్న అటవీశాఖవారి ఠాణాలను, లంచాలతో దాటించేవారు. ఇవేళ అన్ రిజర్వులో తుప్పలుతప్ప చెట్లు లేవు.

ఇలా మైదాన ప్రాంతాలవారు, పుల్లవ్యాపారం పేరిట ప్రవేశించి అడవులను ఖాళీ చేశారు. ఈ దొంగ వ్యాపారాన్ని గిరిజనులకు బాగా అలవాటు చేశారు. ఈ వ్యాపారులు డబ్బుకోసం ఏ పని పడితే ఆపని చేయడం, గంజాయి పండించడం కూడా గిరిజనులకు అలవాటు చేశారు. డబ్బుకు బానిసలను చేశారు. అడవులు అంతరించి నందువల్ల మట్టికొట్టుకొని వచ్చి ఆనకట్టలు పూడిక పడుతున్నవి. జల విద్యుత్తు కూడా మందగించింది ప్రకృతిని చెరిచి - దానిమీద బ్రతికే అమాయకులను బానిసలను చేసిన ఆధునిక యుగం, ఆహారానికి ఇంధనానికి, మంచి గాలికి. ఆఖరుకు గంజాయిదమ్ముకు అలమటించే రోజు ఎంతో దూరంలో లేదు.

తమ భూములను దిగువ వారు ఆక్రమిస్తూ వ్యాపారాలు పెంచుకొంటూ అడవులలోకి వస్తుంటే గిరిజనులలో కొండల లోపలికి ముడుచుకుపోతున్నారు. ఏజన్సీలో 1902, 1932, తరువాత 1970 సర్వే సెటిల్మెంటు జరిగాయి. 1970 సెటిల్మెంటుతో సాగుకు పనికి వచ్చే భూములన్నీ మైదాన ప్రాంతాలవారికే దాఖలు పడ్డాయి. భూమి పోగొట్టుకున్న గిరిజనుడికి భూమి తిరిగి అప్పచెప్పేందుకు (1917, 1959, 1970) చట్టాలున్నాయికాని, సెటిల్మెంటు పట్టాలు రద్దు చేయకుండా ఆ పట్టాదార్లను తొలగించవద్దని మహా ఘనత వహించిన హైకోర్టువారు తీర్పులమీద తీర్పులు ప్రకటించి యున్నారు. ఈ సెటిల్మెంటు పట్టాల రద్దు, పెద్ద సామాజిక విప్లవం వస్తే తప్ప ఏ ప్రభుత్వమూ చేపట్టలేదు. అక్రమంగా సంపాదించుకున్న ఈ సెటిల్మెంటు పట్టాలను రద్దు చేసే ప్రయత్నాలను వదిలి, ఈ పట్టాదార్లందరూ యథేచ్ఛగా భూములమ్ముకోవడానికి వీలుగా 70 చట్టాన్ని

రద్దు చేయాలని గత ప్రభుత్వం చేసిన ప్రయత్నం అందరకూ తెలిసినదే. పరిశోధనా సంస్థల సర్వే బట్టి గిరిజన ప్రాంతాలలో ఆరు లక్షల ఎకరాలు గిరిజనేతరుల ఆక్రమణలో ఉన్నాయి.

ప్రస్తుతం ముఠాలలో పట్టాలు రద్దు చేసేందుకు సెటిల్‌మెంట్ డైరెక్టర్ స్థాయి అధికారాలను జిల్లా కలెక్టర్లకిచ్చారు. అయితే ఇప్పటి వరకు 1959 చట్టం కింద తీసుకొన్న చర్యలమీద గిరిజనేతరులు కోర్టు కెళ్ళేవారు. ఇప్పుడు పట్టాల రద్దు వివాదాల మీద కోర్టు కెళతారు. కమీషనర్ సెటిల్‌మెంటుకు అప్పీలు చేస్తారు. చాలా కాలం పడుతుంది. గిరిజనుడిలో నిరాశ కూడా పెరుగుతుంది.

రాజులు, చక్రవర్తులు కాలం నుండీ కూడా గిరిజనులను పాలకులు మన్నించేవారు. సైన్యంలో బల్లేలు, విల్లుకాండ్రదళం గిరిజనులదే. గిరిజన ప్రాంతంలోని అడవులలోనే యువరాజులకు, సైన్యాధికారులకు సైనిక రక్షణ (వేట మొదలైన వాటిద్వారా) ఇచ్చేవారు. అంతేకాదు. మన ప్రాచీన విశ్వవిద్యాలయాలు, గురుకులాలు అడవులలోనే ఉండేవి (మన నాగార్జున కొండ, శ్రీశైలం అటువంటివే). గిరిజనుల పోరాట శక్తిని బ్రిటీష్ ప్రభుత్వంతో సహా అన్ని ప్రభుత్వాలు రుచి చూసాయి. బ్రిటీష్ ప్రభుత్వం రెవిన్యూ, పోలీసు, ఫారెస్టు, న్యాయవిధానాలు నచ్చని గిరిజనులు 8వ శతాబ్దిలో దేశమంతటా తిరగబడడం మొదలు పెట్టారు. ఈ ప్రజలను పరిపాలించడానికి ప్రత్యేక చట్టాలు అవసరమని నాటి పాలకులు గుర్తించారు. గిరిజనుల సాంఘిక, ఆర్థిక పరిస్థితిని బట్టి గిరిజనులున్న ప్రాంతాన్ని షెడ్యూల్డు ప్రాంతంగా ప్రకటించి వాటిని పరిశీలించడానికి కొన్ని ప్రత్యేక చట్టాలు రూపొందించి వాటిని అమలు పరచే విధానాలు ఏర్పరిచారు.

గిరిజన సమాజం ఒక పరస్పర అవగాహనతో మెలిగే సమాజం. అప్పులు వారు పుచ్చుకుంటారు కాని వాటిని తీర్చేందుకు మనలాగ కోర్టులు,దావాలు,డిక్రీలు జప్తులు వీటిలో మోళీలు గిరిజనులు ఎరుగరు. ఇప్పటికీ లేవు. అలాగే జైలు శిక్ష గిరిజనులకు నచ్చదు. వెలివేయడం కులాచారంగా విధించే శిక్ష. అలాగే సారా, కల్లు వ్యాపారం గిరిజనులు ఎరుగరు. కల్లు పోయడం అతిథి సత్కారం ఇప్పటికి వారికి సురాభోగంపై చట్టరీత్యా ఎటువంటి ఆంక్షలు లేవు.

గిరిజనులు హిందూ ఆరాధనా భావాలకు చెందినవారైనప్పటికీ వారి సంస్కృతులలో కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. గిరిజనులలో బహుభార్యత్వం ఉన్నది. దిగువవారికివలే, పెళ్లి పెళ్లాలు, ఉంచుకున్న ముండలు, వీరికి వేరే వేరే హక్కులు ఉండవు. కులాంతర వివాహం చేసుకుంటే కులభ్రష్టు డౌతాడు. ఇప్పుడు కులతప్పులు లేవు కాబట్టి ఏ కులం పిల్లను చేసుకున్నా, మారుమనువైనా సరే సమానంగా వాటా పెట్టాలి. అందరికీ సమాన గౌరవం ఇవ్వాలి. పెళ్లాలు, ఉంపుడు గత్తెలు అని వర్గీకరించి స్త్రీలను లైంగికంగా దోచుకొనే వీలు కలిగించే హిందూ వివాహ చట్టం గిరిజనులకు వర్తించదు.

అలాగే హిందూ వారసత్వం చట్టం కూడా గిరిజనులకు వర్తించదు. పిల్లలు లేకపోతే పెంచుకోవడం ఉందిగాని ఇంటిపేరు మార్చుకోవడం దత్తత చేసుకోవడం గిరిజనులలో లేదు. వారికి వంశాభిమానం ఎక్కువ. శ్మశానంలో కూడా వంశానుగతంగా ఒకేచోట పూడ్చిపెడతారు. కాబట్టి ఒకడు దత్తతపోయి ఇంటిపేరు మార్చుకోవడం వంశద్రోహంగా భావిస్తారు. చచ్చినప్పుడు దినకర్మ చుట్టాలలో ఎవడైనా చేస్తాడు. తలకొరివి ఎవడు పెడతారనే ఆందోళన వారిలో లేదు. ఆస్తికంటే ప్రకృతిలో దొరికే ఫలసాయం మీద బ్రతికేవారు. కాబట్టి వారికి ఆస్తి హక్కుకు సంబంధించిన ఈ చట్టాలు

వర్తించవు. అయితే క్రమంగా ఈ విలువలు అంతరించి నగటు సమాజపు విలువలను దృష్టిలో ఉంచుకొని చేసే చట్టాలు గిరిజన ప్రాంతాలలోకి చొచ్చుకొని వస్తున్నాయి. ఈ దిగువ చట్టాలకు, ఆచారాలకు సమన్వయం కుదరనప్పుడు గిరిజనులు అశాంతికి గురి అవుతున్నారు.

మన రాజ్యాంగములో పది అధికణాలు ఉన్నాయి. వాటిలో రెండు అధికణలు (షెడ్యూల్డు) 5, 6, కేవలం గిరిజన ప్రాంతాలకు సంబంధించినవే. మన రాజ్యాంగ నిర్మాతలు, బలవంతులు ప్రవేశించ గల శాసన సభకు గిరిజన ప్రాంతాలను పరిపాలించే అధికారాలను ఇవ్వలేదు. గిరిజన సభ్యుల సలహాతో, తన విచక్షణను ఉపయోగించి ఎవరి వత్తిడులకు లొంగకుండా అధిక సంఖ్యాకుల ఆమోదంతో పని లేకుండా చట్టాలను మార్చే అధికారం ఈ షెడ్యూల్డు ద్వారా రాష్ట్ర గవర్నరుకు మన రాజ్యాంగం ప్రసాదించింది. రాజ్యకాంక్ష తప్ప రాజ్యాంగం మీాద నిష్ఠ లోపించిన పాలక వర్గాలు వారి గవర్నర్లు ఈ రెండు షెడ్యూల్స్‌ను ఏనాడో విస్మరించాయి. ఫలితంగా అనేక రంగాలలో గిరిజనులు తమ ప్రాంతాలలో అధిక సంఖ్యలో ఉన్నప్పటికి దిగువ వారితో పోటీ పడలేకపోతున్నారు.

మన రాష్ట్రంలో రిజర్వేషన్ల మేరకు 15 శాసనసభా స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాలు షెడ్యూల్డు ప్రాంతంలోని మండలాధ్యక్ష పదవులు, పంచాయితీ సర్పంచ్ పదవులు మాత్రమే గిరిజనులకు లభిస్తున్నాయి. కాని సహకార సంఘాలు, కర్షక పరిషత్ మొదలైన సంస్థలలో గిరిజన ప్రాంతంలో వారి అధిక జనాభాకు తగినన్ని స్థానాలకు ఎన్నికయ్యే విధంగా రిజర్వేషన్లు కల్పించకపోవడం వల్ల ఈ పదవులు వీరు అల్పసంఖ్యాకులైనప్పటికీ బలవంతులైన దిగువవారే కైవసం చేసుకొని తమ పొలాలు, వనరులు అభివృద్ధి పరుచుకుంటున్నారు.

ఏజన్సీ ప్రాంతంలో డిగ్రీ, జూనియర్ కళాశాలలలో సీట్లు 7% మాత్రమే గిరిజనులకు రిజర్వు చేస్తున్నాయి. ఫలితంగా అత్యధిక మార్కులతో పాసైన గిరిజనుడు సీటు సంపాదించుకోలేక పోతున్నాడు. ఏజన్సీ ప్రాంతంలో ఎక్కువ సీట్లను హాస్టల్ సదుపాయాలను కల్గించకపోవడం వల్ల, జాతీయ సేవాపథకం, యన్ సి సి శిక్షణ సౌకర్యం లేకపోతే ఆ అదనపు మార్కులు రాక ఉన్నత విద్యలో గిరిజనుడు దెబ్బ తింటున్నాడు.

రాష్ట్రంలో గణనీయంగా గిరిజన జనాభా కలిగిన సుమారు ఏడు వందల గ్రామాలను షెడ్యూల్డు ప్రాంతంలో చేర్చవలసి ఉన్నది. వాటిని ఆదుకోనేందుకు ఏజన్సీ చట్టాలు అక్కడ వర్తించవు. దిగువ నాయకుల పలుకుబడితో ఆ గ్రామాలు అభివృద్ధిలో న్యాయం జరగడం లేదు. ఒక ప్రాంతంలో (గిరిజనులకు) ప్రత్యేకమైన హక్కులు ప్రక్కనేవున్న గిరిజన గ్రామాలకు షెడ్యూల్డు కాలేదనే సాకుతో ఆ హక్కులు వర్తించకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం గర్హించ దగినది. ఈ గ్రామాలు షెడ్యూల్డు కాకుండా స్వార్థపర శక్తులు అడ్డుకొంటున్నాయి.

పెద్దపల్లి, అదిలాబాద్ రెండు నియోజక వర్గాలలోకి రెండు లక్షల ఏభై వేలు, అదిలాబాద్ జిల్లా గిరిజనులు విడిపోయారు. వారి అందరిని ఒకే నియోజక వర్గంలోకి తీసుకొస్తే వారికి తమపట్ల శ్రద్ధ వహించే పార్లమెంటు సభ్యుడ్ని ఎన్నుకొనే అవకాశం ఉంటుంది.

అదే విధంగా పార్వతీపురం పార్లమెంటరీ షెడ్యూల్డు నియోజక వర్గంలోని గిరిజనేతర శాసనసభ నియోజక వర్గాలను తొలగించి, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజక వర్గంలోని గిరిజన శాసనసభ నియోజక వర్గాలకు కలపాలి. భద్రాచలం పార్లమెంటరీ నియోజక

వర్గం (ఎస్ టి) నుండి గోపాలపురం (ఎస్ సి) శాసనసభా నియోజక వర్గాన్ని తొలగించి, శృంగవరపుకోట (విజయనగరం జిల్లా) శాసన సభా నియోజక వర్గానికి చేర్చాలి.

మండలాల విభజనలో గిరిజన ప్రాంతాలను ఇష్టం వచ్చినట్లు చీలదీసారు. ఫలితంగా మొత్తం 139 మండలాలలో గిరిజనులుంటే సుమారు 43కి మించి పూర్తి గిరిజన మండలాలు లేవు. రాష్ట్రంలో గిరిజన ప్రాంతమంతా ఆదిలాబాద్ జిల్లాలో వరంగల్ జిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా వరకు ఏకఖండంగా ఉన్నప్పుడు వారందరి ఉనికి, ఓట్ల బలానికి తగిన పరిపాలనా వ్యవస్థను, నియోజక వర్గాలను ఏర్పరచ వలసిన బాధ్యతను విస్మరించి వారిని అన్నిచోట్ల అల్పసంఖ్యాకులను చేసినాము.

ఇది గిరిజనులకు చట్టబద్ధంగా జరుగుతున్న అన్యాయాలు. సాంఘికంగా నైతికంగా, జరుగుతున్న అన్యాయాలు మరోసారి ప్రస్తావిద్దాం.

ప్రకృతిని దోచుకునే జీవన విధానాలు, సంస్కృతిని ధ్వంసంచేసే అక్రమణలు మానవాళి మనుగడకు ముప్పుతెస్తాయి:

బలహీనుల నోరునొక్కే పాలక వర్గాలు పదవీ భ్రష్టులు కాక తప్పదు. చరిత్ర తీర్పును ఎదుర్కోక తప్పదు.

# జలవిద్యుత్ పథకాలు
# పర్యావరణానికి తెస్తున్న ప్రమాదాలు

మాడుగుల కొండలలో పుట్టి ఆంధ్ర, ఒరిస్సాల సరిహద్దుగా ప్రవహించేది మాచ్ ఖండ్ నది. కొండకంబేరు రిజర్వ్‌లో పుట్టే గురుప్రియనది మాచ్ ఖండ్‌లో కలిశాక ఇది సీలేరు గామారి మోటు దగ్గర శబరిలో కలుస్తుంది. ఆ సంగమం ఆంధ్ర, ఒరిస్సా, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు. గురుప్రియ, సీలేరు తూర్పు కనుమల్లో రాళ్లు కొండలమధ్య ప్రవహిస్తాయి. డుడుమా దగ్గర 550 అడుగుల ఎత్తయిన జలపాతం దగ్గర జోలాపుట్‌లో 102 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. బలిమెల ఆనకట్ట ఇంకా కింద చిత్రకొండ దగ్గర కట్టారు. ఇంకా కింద ఎగువ సీలేరు, దిగువ సీలేరులలో ఇంకా రెండు జలవిద్యుత్ కేంద్రాలు నిర్మించారు.

మాచ్ ఖండ్ నది ప్రవహించే మల్కనగిరి బలిమెల రేంజిలలో గల రిజర్వ్ అడవిలో 1500 చ కి మీ దట్టమైన అడవి వుంది. ఇక్కడ వర్ష పాతం సంవత్సరానికి 2000 మిల్లీమీటర్లు. దట్టమైన అడవులన్నీ బలిమెల ఎగువ సీలేరు రిజర్వాయర్ల కింద మునిగిపోయాయి.

వేగిస, బండారు మద్ది, చింత, చిరుమాను, మామిడి, నేరేడు, చెన్నంగి, జిట్రేగివంటి మహావృక్షాలు అడ్డ, గిల్లతీగలు, ఉసిరిక, రేగు, గొట్టే, వెదురు వీటిమధ్య తిరిగే అడవిదున్నలు, ఎలుగుబంట్లు, కొండ గొర్రెలు, పులులు, చిరుతపులులు ఇంకా ఎన్నో వృక్షాలు జంతువులకు ఈ అడవులు స్థావరాలు. ఒరిస్సా ప్రభుత్వం బలిమెలలో 160 చ కి మీ లలో ఒకటి, కొండకంబేరులో మరొకటి (4?0 చ కిమీ) అభయారణ్యాలు ఏర్పరచాలని ప్రతిపాదించింది.

బలిమెల ఆనకట్టలు :-

1. బలిమెల ఆనకట్టలో రెండు భాగాలున్నాయి. ఒకటి బలిమెల డామ్, దీని నీటిని ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలు సగం సగం పంచుకుంటాయి.

2. బలిమెల జలవిద్యుత్ ప్రాజెక్టు రిజర్వాయర్‌లో తన వాటాగా వచ్చే 50 శాతం నీటిమీద ఒరిస్సా ప్రభుత్వం 8 జనరేటర్లతో 480 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే పవర్ హౌస్ నిర్మించింది.

బలిమెల ప్రాజెక్టుకు అవసరమైన భూమి 42,5,000 ఎకరాలలో 3,00,000 ఎకరాలు దట్టమైన అడవులనుండి 12,500 ఎకరాలు ప్రభుత్వ ప్రైవేటు భూమి అడవుల నుండి స్వాధీనం చేసుకున్నారు. 450 చ కి మీ భూమి, అడవి రిజర్వాయర్‌లో మునిగిపోయింది.

1. నిర్మాణం ప్రారంభించిన తేదీ 1961
2. డామ్ ప్రారంభించినది జూన్ 1977
3. పూర్తి అయింది ఫిబ్రవరి 1980
4. నిర్మాణం జరిగేటప్పుడు దొరికిన ఉపాధి 3,500 మందికి
5. ప్రస్తుతం ఉపాధి 1,500 మంది
6. ఎడమ కాలువ (గొట్ట కొండకాలవ) 82,608 కి మీ
   కుడికాలవ (తమస కాలువ 79,810 కి మీ)
7. బలిమెల కింద సాగయ్యే భూమి 1.90 లక్షల ఎకరాలు
8. పొట్టేరు నీటిపారుదల ప్రాజెక్టు స్థలం – మల్కానగిరి – మోటు ప్రాంతాలు

9. బలిమెల ప్రాజెక్టు వల్ల ధ్వంసమైన అడవి విస్తీర్ణం 46,000 హెక్టార్లు (సుమారు)

10. ఒరిస్సా ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా చెట్లు నాటిన విస్తీర్ణం 5073.89 హెక్టార్లు

11. ఇప్పుడు చెట్లు నాటుతున్న విస్తీర్ణం 527 హెక్టార్లు

12. బలిమెల కింద మునిగిన గ్రామాలు - 91

నిర్వాసితులైన కుటుంబాలు మొత్తం 1907 కుటుంబాలలో

13. మునిగిపోకముందు ప్రజలకున్న సాగుభూమి విస్తీర్ణం 1507 కుటుంబాలు గిరిజనులవి. 1000 హెక్టార్లు

14. గిరిజనుల కోసం సేకరించిన భూమి 5832 ఎకరాలు (రిజర్వ్ నుండి)

15. ఇప్పటికి ప్రభుత్వం వసతి కల్పించిన కుటుంబాలు 846 కుటుంబాలు 586 గిరిజనులవి

16. మిగిలిన కుటుంబాలు, వారే వీలైన చోట్లకు తరలిపోయారు.

17. కాలనీలోకి దిగడానికి ఇష్టపడే కుటుంబాలు 200
ఈ కుటుంబాల కోసం సేకరించిన భూమి 100 హెక్టార్లు

18. ప్రాజెక్టులో ఉపాధి పొందిన గిరిజనులు - సరియైన సమాచారం లేదు. ఒక వందమంది ఉండవచ్చు.

గంజాం ఇతర కోస్తా జిల్లాల నుండి చాలా మంది గిరిజనులు గిరిజనేతరులు వచ్చి స్థిరపడ్డారు.

19. నిర్వాసితులకు పంచిన భూమి 0.2 ఎకరాలు ఇంటికి, 0.5 ఎకరాలు వ్యవసాయం, 3000 రు గృహనిర్మాణం 100 భూమి చదును చేసుకోవడానికి, 100 రు తరలిపోవడానికి.

**1982 నాటి పరిస్థితి :**

రిజర్వాయర్ చుట్టూ చెట్లు చేమా అంతరించి భూమి కొట్టుకు పోతున్నది. నిర్వాసితులైన కుటుంబాలు మళ్లీ 5000 ఎకరాలలో పోడు ప్రారంభించారు. పదివేలమంది స్థానిక గిరిజనులలో కేవలం 100 మంది కంటె తక్కువ మాత్రమే ప్రాజెక్టులో ఉపాధి సంపాదించు కున్నారు. చాలామంది గిరిజనేతరులు వసలవచ్చి స్థిరపడ్డారు.

ఒరిస్సా ప్రభుత్వం రు. 70,14,972–15 ఖర్చుతో 30–11–1981 నాటికి 5073 హెక్టార్లలో మొక్కలు పెంచినట్లు చెపుతున్నది. మొక్కలకు సరియైన సంరక్షణలేదు. ఎక్కువ చచ్చిపోయాయి. వీటిలో స్థానిక గిరిజనులను తీసుకోలేదు. ఏడిగూ మదకామి అనే కోయ గిరిజనుడు ఒకప్పుడు చిత్రకొండ అంతా అడవి దున్నలతో నిండి ఉండేదని, ఇప్పుడు ఒక్క జంతువులేదని చెప్పాడు. పానో సంక్రాంతికి ఆచారం ప్రకారం చేసే అఖండ వేటకోసం ఎంతో దూరం గుంటవాడ పప్లూరు – కప్పతూటి కొండలదాకా పోవలసి వస్తున్నది.

జలిమెల ప్రాజెక్టు పర్యావరణం మీద దుష్టభావాన్ని చూపిం డం ప్రారంభించింది. నిర్వాసితుల గిరిజనులకు తృప్తికరమైన పునరా వాసం కల్పించడంలో విఫలం కావడంవల్ల ఈ సమస్య మరింత జటలమై ప్రమాద పరిస్థితు లేర్పడినాయి.

హెచ్. కె. దివాకర్

బాంబే నాచురల్ హిస్టరీ సొసైటీ

1982 ఆంధ్ర విశ్వకళాపరిషత్ తూర్పు కనుమల సదస్సు సంచికలో

***

కోరాపుట్ జిల్లా :

# మారుతున్న సమాజం - అడిగే ప్రశ్నలు

కోరాపుట్ ఒరిస్సాలో పశ్చిమాన ఉన్న జిల్లా. 1981 జనాభా లెక్కల ప్రకారం ఇక్కడ 55 శాతం గిరిజనులు. దామన్ జోడిలో అల్యూమినియం తవ్వకంతో ఈ జిల్లాలో పారిశ్రామికాభి వృద్ధి చోటు చేసుకుంది. ఒరిస్సాలో కోస్తా జనం 1980 దశకం 'చలియా గాడీ దామన్‌జోడీ' (దామన్‌జోడీ బస్సు రెడీ) అనుకుంటూ ఈ అభివృద్ధి కోసం వలస వచ్చారు.

ఈనాటి కోరాపుట్ గిరిజనులు ఆడరు, పాడరు, వాళ్ళ బతుకు ఈ వలస వచ్చిన ప్రజలమధ్య అటు ప్రకృతి అడవి జంతువుల మధ్య ఒక సవాల్‌గా మారింది. ఈ కష్టాలలో వారికి ఉన్న వినోదమల్లా - తిట్టుకుంటూ కూచోడం - తాగడం - పిల్లల్ని కనడం - దరిద్రమే ఈ బతుకుల బాణి

పని అంటే దానికి వేళపాళా ఉండదు. తెల్లారిన దగ్గర్నుంచీ పనే. అలాగే నెలలు, సంవత్సరాలు లెక్కలుండవు. దున్నడం విత్తడం పంటల పండుగ చేసుకోవడం ఇదే వరుస. విచిత్ర మేమంటే బయటి ప్రపంచంలో బతికేటప్పుడు కూడా ఇదే ధోరణి.

ఎమర్జెన్సీలో 20 సూత్రాల పథకం కింద చేయించిన పనుల్లో రోజుకు ఒక రూపాయి కూలీ. వాళ్ళు ఇలాగే పొద్దుటినించీ రాత్రి దాకా విసుగూ - విరామం - సెలవు లేకుండా పని చేసేవారు.

సమీపంలో మార్కెట్ ఇంకా ఇతర దిగువ గ్రామాలవారి తూకాలు కొలతలు వీళ్ళకు తెలియవు. వాళ్ళ భాష అది తెలుగైనా

ఒరియా ఐనా వీళ్ళకు రాదు. ఈ ప్రపంచం వాళ్ళకు అద్భుతంగా కనిపిస్తుంది. కాని వాళ్ళ ఉనికికి ఇది శాశ్వతంగా గండికొడుతుందని వాళ్ళకు తెలియక పోవచ్చు.

ఈ సంతల్లో వ్యాపారాలలోనే కాదు – వారిని చిన్నచూపు చూసేది. ఈ చిన్నచూపు ఊళ్ళలో ఒక వరవడి అయిపోయింది. అప్పులిచ్చేవాళ్ళు, పోలీసులు, కాంట్రాక్టర్లు వారి చుట్టాలు ప్రభుత్వ బస్సులో వారిమీద వాళ్ల ఆడవారిమీద వేసే అసభ్యమైన జోకులు వంకర మాటలు – ఎంతో జుగుప్స కలిగిస్తాయి.

కోరాపుట్ గూర్చి చెప్పాలంటే బోండాజాతి వారితో మొదలెట్టాలనిపిస్తుంది. చాలా లోపలి కొండలలో ఉన్న వీరికి 1960 దాకా బయటి ప్రపంచంతో సంబంధాలు తక్కువే. బయటి ప్రపంచం వారికి సంబంధం కల్పించటానికి ఒక రెవిన్యూ కమీషనర్ వేసిన పథకం చాలా ఆసక్తిని కలిగిస్తుంది. అందువల్ల షాహుకారుకు ఏదో ఆ కమీషనర్ బోండో గ్రామంలో ఊళ్లోకల్లా ముసలివాడిని ఎన్నుకొని నీవు మహారాజువని ఒప్పించాడు. నిజానికి ఎటువంటి అసమానతలు, అధికారాలు లేని ఆ తెగలలో మహారాజుకు ప్రత్యేకత ఏం ఉంటుంది? ఆ ప్రత్యేకత కోసం ఆయనకు ఒక సింహాసనం (ఒక కొయ్యకుర్చీ – దాన్ని నేను చూశాను) ఒక కత్తి ఇచ్చారు. ఇలా నెమ్మదిగా వాళ్లలో ఒక అసమానతకు పునాది వేశారు. ఆ మహారాజైన ముసలాడు తాను ఊళ్లోకల్లా దరిద్రుడినని – ఆ మహారాజ 'గిరి' నా కొద్దని నాతో మొత్తుకున్నాడు.

పరిశ్రమల కోసం ఈ ప్రాంతాన్ని 'తెరవక' ముందు కూడా సంతల్లో బోండాలు చింతపండు – పంటలను చిటికెడు ఉప్పు, ఆముదం నూనెకు, కిరసిన్ నూనెకు మార్చుకోవడంలో దోపిడీ జరుగుతూనే

ఉండేది. ఇప్పుడు అదేం తగ్గకపోగా కొత్త దోపిడీ కూడా ప్రారంభ మైంది. బోండాలలో గడుసరులు బ్యాంకుల్లో ప్రభుత్వం దగ్గర అప్పులు, సబ్సిడీలు సంపాదించి ఎక్కువ వడ్డీలకు తిప్పుతున్నారు.

బోండాలవి మాతృస్వామ్య కుటుంబాలు. భార్య సాధార ణంగా భర్తకంటె వయసులో పెద్దదై ఉంటుంది. ఆడవాళ్ళ తల నున్నగా గొరిగించుకుంటారు. అది వారి ఆచారం. ఆడవాళ్లు జుట్టు పెంచుకోగూడదు, ఇతర అలంకరణాలు చేసుకోరాదు అని ఒకప్పుడు వాళ్ళ రాణి శాసించిందట. బహుశా బోండాలు తరచు తోటి తెగ లతో ఒకప్పుడు యుద్ధాలు చేయవలసి వచ్చేది. దానికి అసౌకర్యంగా ఉంటుందని ఈ ఆచారం పెట్టారేమో. పట్టణాలు చూస్తున్న బొండాలు తమ వాళ్లు జుట్టు పెంచుకోవాలని చీర కట్టుకోవాలని కోరుకుంటున్నారు.

అస్సాం ప్లాంటేషన్‌లో పనిచేసి వచ్చిన ముసలాడిని ఒకడిని నాకు చూపించారు. జైపూర్‌లో ఒక లేబర్ కాంట్రాక్టర్ వీళ్లను తీసికెళ్లాడు. ఎప్పుడు వెళ్లారో ఎంతకాలం పనిచేశారో వాళ్లకు గుర్తు లేదు. కనీసం ఒక సంవత్సరం పనిచేసినట్లు అనిపించింది. వాళ్లు చాలా డబ్బు తెచ్చుకున్నాం అని మెరిసే కళ్ళతో చెప్పారు. ఆరాతీస్తే వాళ్ళు ఒక అతి చిన్న చాక్లెట్ డబ్బాలాంటి దాంట్లో పదిపైసల బిళ్ళలు తెచ్చుకున్నారు. రోజు కూలీ, నెలలు, పనిగంటలు ఇవన్నీ తెలియని వీళ్ళను ఆ కాంట్రాక్టరు బాగానే చౌకగా వాడుకున్నాడు.

వాళ్ళలోకి కొత్త దేవుళ్లు పూరి జగన్నాథస్వామి వగైరాలను కూడా ప్రవేశ పెట్టారు. ముఖ్యంగా స్కూలు చదువులు దిగువ సంస్కృతిని ఘనంగా చిత్రీకరిస్తుంటాయి.

సముద్రమట్టానికి ఐదువేల అడుగుల ఎత్తులో ఉన్న కుటియా గ్రామానికి వెళ్ళాను. ఈ బాక్సైట్ ఖనిజం గొడవ వచ్చేవరకూ

సలు ఈ గ్రామం ఎవరికీ తెలియదు. ఇప్పుడు ఒరిస్సా ఆంధ్ర ప్రదేశ్‌లు ఈ చుట్టుపట్ల గ్రామాలు మావంటే మావని సుప్రీంకోర్టు దాకా వెళ్ళారు.

అంతేకాదు - ఈ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి డబ్బు ఖర్చుచేసి స్కూళ్ళు - రోడ్లు, సారాదుకాణాలు - చౌకధర డిపోలు పెడుతున్నారు. ఒకసారి ఆంధ్ర, ఒరిస్సా పోలీసులు ఒకరిమీద ఒకరు కాల్పులు జరుపుకున్నారు. బాక్సైట్ ఖనిజం మీద ఆశతో ఈ పోటీ పెరుగుతోంది. ఈ స్కూళ్ళలో చదువుకోడానికి బోండాలకు ఒరియా గాని, తెలుగుగాని రాదు.

కోదులు దూడకు పాలు సమృద్ధిగా ఉండాలని వారు పాలు తకరు. భూదేవతను నాగలితో చీల్చి కష్టం కలిగించేందుకు వెరచి, కాము చెట్లు నరికిచేసి పోడు వ్యవసాయం చేస్తామని చెప్పారు. అడవిని దొంగతనం చేసేవాళ్లను వదలి తమను పట్టుకొని దండిస్తున్నారని వాళ్ళు బాధపడుతుంటారు.

మాధిలి గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు భూయాన్ తెగవాడు లక్ష్మణ్‌నాయక్ కూతురు కౌసల్యను కలిసాను. కౌసల్య ఆమె భర్త బాగా తాగి ఉన్నారు. ఆమె పెన్షన్ ఆపేసినందుకు ప్రభుత్వాన్ని తిట్టి పోసింది. మహాత్మాగాంధీ కూతురు ఇందిరాగాంధీ (!) విధవరాలుగదా అని ఆమెకే ఎప్పుడూ ఓటేస్తున్నానని చెప్పింది.

ఇక్కడ ఒక ఆశ్చర్యకరమైన సంఘటన చూశాను. ఒక కోదు తన కొడుకుని హత్యచేసి పోలీసుస్టేషన్‌కు స్వయంగా వచ్చి ఒప్పుకున్నాడు. నాకు మొదట్లో బోధపడలేదు. కాని అసలు విషయమేమంటే కల్లునిచ్చే సాలపచెట్టు, కోదువాడికి భార్య అవుతుంది. తన సొంత సాలపచెట్టును కొడుకు ఎక్కాడు. తండ్రి సాలపచెట్టును

కొడుకు ఎక్కువ తల్లిని చెరచడంగా కోయలు భావిస్తారు. అందుకు కొడుకును తండ్రి ఆ విధంగా (హత్యచేసి) శిక్షించవలసి వచ్చింది.

మాధిలి పెద్దసంత అక్కడ ప్రభుత్వ సహకార సంఘం వారి షాపు గిరిజనులు తెచ్చే ఉత్పత్తులను షావుకార్లకంటె సరసమైన ధరే చెల్లిస్తుంది. కాని వారి షాపుముందు పెద్ద క్యూ. తూకాలు, లెక్కలు చాలా గందరగోళంగా ఉంటాయి గిరిజనులకు. షావుకారుకు చకచకా అమ్మేసి మిగతా టైం అంతా సంతల్లో తమ నేస్తాలతో సరదాగా గడుపుతారు. ఎక్కడో దూరం నుండి సంతకొస్తే పదిమందిని కలసి కాస్త సంతలో సరదాగా గడపకుండా ఈ టైం అంతా ఆ ప్రభుత్వ షాపు - అక్కడ గొడవ బొత్తిగా అర్థం కాదు - అక్కడొచ్చే లాభ మేమిటో నష్టమేమిటో - తెలిసిన షావుకారుకు పడేసి పోవడమే వాళ్లకు సులువుగా కనిపిస్తుంది.

గోంగ్లా గ్రామం భూయాన్ తెగవారిది. ఒక భూయాన్ కష్టపడి ఒక అరటితోట వేసుకున్నాడు. తరువాత అతనికి ప్రభుత్వం 500 రూపాయలు అప్పు ఇచ్చింది. దాంట్లో 200 రూ. బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసరు తీసుకున్నాడు. కాని బ్యాంకువాళ్ళు రు. 500 లకు వడ్డీ కట్టాలంటారేమిటి ? నేను మూడు వందలకే వడ్డీ కడతాను అంటాడు. అతనికేం చెప్పాలి ?

మల్కనగిరిలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇక్కడ చాలా బంగ్లాదేశ్ శరణార్థుల కాలనీలు కనిపిస్తాయి. వాళ్ళు స్థానిక గిరిజనుల పొలాలు, తోటలు చిన్న చిన్న అప్పులిచ్చి లాగేసుకున్నారని తెలిసి చాలా బాధవేసింది. ఈ శరణార్థులు - స్థానిక గిరిజనుల మధ్య సంబంధాలు దెబ్బతిని ఉద్రిక్త పరిస్థితి ఏర్పడి ఉంది.

కాకిరిగుమ్మలో కొన్ని గొట్టపు బావులు కనిపించాయి. గిరిజన మహిళలు మైళ్ళకొద్దీ దూరం వెళ్ళకుండా ప్రభుత్వం కనీసం

ఈ సౌకర్యం కల్పించారనుకున్నాను: తీరా చూస్తే ఆ గొట్టపు బావులలో నీళ్లు లేవు. గంగాప్రధాన్ అనే మోతుబరిని చూశాను. ఆయన గిరిజనుడే, పరజా జాతివాడు. కాని ఇప్పుడు ఆయన ధనవంతుడు. అందుకని ప్రధాన్ అని దిగువ భూస్వాములు తగిలించుకునే బిరుదు తగిలించుకున్నాడు. ఆయన తన మేలుజాతి పశువులమంద గూర్చి చాలా గర్వంగా చెప్పుకుంటాడు. ఆయనకు చౌకగా కూలీజనం దొరుకుతున్నారు. కాబట్టి ఆయన చాలా హాయిగా ఉన్నాడు.

పాపదహాండిలో ఆశ్రమ స్కూల్కు గాథ గుండె కలచివేస్తుంది. గిరిజనులు ఆ స్కూల్లు తమకే విధంగాను పనికిరాదని భావిస్తారు. పిల్లలు ఏదన్నా పనికి అక్కరకు వస్తారు అని వాళ్ళ ఉద్దేశ్యం. ఈ స్కూళ్ళలో ఉచిత మధ్యాహ్న భోజనం ఒక ఆకర్షణ. కాని భోజనం కోసం స్కూలు పిల్లలు పంతులుగారి స్వంతపనులు చేసిపెట్టాలి. ఆ భోజనం చేసిన వెంటనే పిల్లలు కొన్ని సందర్భాలలో మరణించారని తెలిసింది.

దామన్‌జోడిలో మరో విషయం తెలిసింది. ఒక జాతీయ బ్యాంకు ప్రారంభించారు ఇక్కడ. ప్రారంభోత్సవ సందర్భంగా ఒక జీపు ట్రాక్టర్ ఉన్న మోతుబరికి బ్యాంకు వాళ్ళు అప్పు ఇచ్చారు. అది చూసి ఒక హరిజనుడు తనకు కూడా అప్పు కావాలని అధికారిని అడిగాడు. ఆ హరిజనుడి అవగాహన ప్రకారం ఆ మోతుబరి కంటె తనకే నిజంగా అప్పుకోసం అగచాట్లు పడవలసిన అవసరం ఉంది. ఇస్తారుగదా అనుకున్నాడు. కాని బ్యాంకు అధికారి నీకు భూమి ఉందా? అప్పుడు అది హామీ పెట్టాలి అని చెప్పాడు. కాని భూమి ఉంటే అప్పుకోసం తిరగవలసిన పనేమిటి? అని ఎదురడిగాడు హరిజనుడు. అప్పుడు అధికారి నీలాంటివాళ్ళు ఒక జట్టుగా ఒకరికొకరు హామీ ఇస్తే అప్పు ఇవ్వొచ్చు అని చెప్పారు. అదేమిటో అర్థంకాని హరిజనుడు నిరాశతో వెనక్కి తిరిగాడు.

జిల్లా తూర్పున ఉన్న గునుపూర్ దగ్గర కుచిండి గ్రామంలో నీలకంఠ గోమాంగిగో అనే స్వాతంత్ర్య యోధుడిని కలిశాను. ఆయన సవర 1947-48 లో ఆంధ్ర - ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దు గొడవ ప్రస్తావన వచ్చినప్పుడు ఎక్కడ ఉన్నా ఒక్కటే. ఎక్కడైనా పరిస్థితులింతే అన్నాడు. ఒక కాంగ్రెస్ వోటర్ ఎమర్జెన్సీ రోజుల్లో లోపలి గిరిజన గ్రామంలో జరిగిన సభగూర్చి చెప్పుకొచ్చాడు. ఆ సభలో చెట్లు కాపాడాలని - కుటుంబ నియంత్రణ పాటించాలని ఉపన్యాసాలిచ్చారు. చెట్లు కొట్టి అమ్ముకోకపోతే తమకు బతుకు తెరువు లేదని - ఐదారుగురు పిల్లలను కన్నా ఒక పిల్లవాడు మాత్రమే బతుకుతున్నాడని ఒక కోదు ఆ ఉపన్యాసకులను ప్రశ్నించాడు.

ఈ రెండు ప్రశ్నలు మన బోధలు - పథకాలు ఈ ప్రజలకు ఎంత అర్థరహితమో స్పష్టం చేస్తాయి. గోపీనాథ మహంతి పోరజా ప్రజలమీద వ్రాసిన 'అమృత సంతానం' అనే నవలలో అన్న మాటలు ఈ సందర్భంగా సరిపోతాయి. ఈ గిరిజనులకు మనవల్ల ఏదన్నా జరిగింది అంటే అది ఒకటే; జీవితం మరింత భారం కావడం, అటువంటి ప్రజలకు మనం 21 వ శతాబ్దం గూర్చి సుత్తి వేస్తున్నాం. వాళ్లింకా 20 వ శతాబ్దానికి కూడా చాలా దూరంలో ఉన్నారు.

కల్పనాశర్మ

ఎకనామిక్ పొలిటికల్ వీక్లీ 5-12-1990

* * *

ఒరిస్సా రాష్ట్రంలో గిరిజనులు మొత్తం జనాభాలో 22.4 శాతం అంటే రాష్ట్రం లోని ప్రతి ఐదుగురిలో ఒకరు గిరిజనుడన్నమాట. కోరాపుట్ కాలహండి బొలంగీర్ సంబల్పూర్ ఫుల్బానీ గంజాం సుందర్‌ఘర్ మయూరభంజ్ కెయింజోహార్ డెంకనాల్ జిల్లాల్లోని

కొండ ప్రాంతాలలో గిరిజనులు విస్తరించి ఉన్నారు. కోరాపుట్ జిల్లా జనాభాలో వీరి శాతం 52.

జిల్లాలో వంశధార నాగావళి ఇంద్రావతి కోలాబ్ మాచ్ ఖండ్ బలిమెల, సీలేరు, ఎగువకోలాబ్ - ఎగువ ఇంద్రావతి విద్యుత్ - సేద్యపు నీటి పథకాలు చాలామంది గిరిజనులను నిర్వాసితులను చేశాయి.

ఇవికాక బంగ్లాదేశ్ శరణార్థుల పునరావాస పథకం మల్కానగిరిలో తీసుకొచ్చి పెట్టారు. బలవంతులైన స్థానిక గిరిజనులను వాళ్లు నలుచుకు తింటున్నారు. వీరికి ఇళ్ళు, పొలాలు అమర్చి పెట్టడానికి వేల ఎకరాల అడవి ప్రభుత్వం నరికి వేసింది. ఇటీవల శ్రీలంక తమిళ ఉగ్రవాదులకు కూడా భారత ప్రభుత్వం మల్కానగిరి అడవులలోనే ఆశ్రయం కల్పించింది. వీరందరూ అడవిని ఖాళీ చేస్తున్నారు. రాయగడలో పేపరుమిల్లులు - నౌరంగపూర్ మంగళం టింబర్ మిల్లు, తేరువలిలో ఇండియన్ మెటల్ అండ్ ఫెర్రో అల్లాయ్ ఫ్యాక్టరీ - దామనజోడి నేషనల్ అల్యూమినియం లిమిటెడ్ కంపెని ఈ వ్యాపారాలకోసం వచ్చిన జనం అవసరాలను తీర్చడంలో అడవులు ఆహుతైపోయాయి. ప్రస్తుతం రిజర్వులో 13 శాతం అడవి ఉన్నదంటున్నారు. అదీ అనుమానమే.

ఆదివాసుల జనాభా క్రమంగా తగ్గుతున్నది. గత రెండు శతాబ్దాలలో వెడ్డాలు, కిరాటులు అనే తెగలు అంతరించాయి. 1961-71 మధ్య 36.7 శాతం గిరిజనేతరుల జనాభా పెరిగింది. వీరంతా పరిశ్రమలు, భూములు వ్యాపారాల కోసం వలస వచ్చారు.

# గిరిజనులను చీలదీసిన మండలాలు

రాష్ట్రంలో షెడ్యూల్డు తెగల జనాభా 33.15 లక్షలు అంటే రాష్ట్ర జనాభాలో సుమారు 7% మండలాలు ఏర్పరచే టప్పుడు మొత్తం 1091 మండలాలకు 65 మండలాల అధ్యక్ష పదవులు షెడ్యూల్డు తెగలకు రిజర్వ్ చేశారు. వీటిల్లో 47 ఏజన్సీ ప్రాంతంల్లో ఉన్నాయి.

ఒకటిగా ఉన్న గిరిజన గ్రామాలను వివిధ మండలాలలోకి చీల దీయడం పట్ల కొన్ని మండలాలలో తమ జనాభా అధికంగా ఉన్నప్ప టికీ మండలాధ్యక్ష పదవులను, గ్రామ పంచాయతీ అధ్యక్ష పదవులను రిజర్వ్ చేయకపోవడం పట్ల గిరిజనులలో చాలా అసంతృప్తి పెరుగుతున్నది.

రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు ఏజన్సీ ప్రాంతాలలో 139 మండలాలలో ఉన్నారు. ఏజన్సీ ప్రాంతాలు ఇటు శ్రీకాకుళం నుండి వరంగల్ వరకు అదిలాబాదు జిల్లాలో ఏక ఖండంగా ఉన్నాయి. ఇప్పుడున్న షెడ్యూల్డు గ్రామాలు కాక ఇంకా 450 గ్రామాలను షెడ్యూల్డు చేయవలసి ఉన్నది. షెడ్యూల్డు గ్రామాల గిరిజనులకు ఉన్న చట్టాలు ఈ 450 గ్రామాలను వర్తించడం లేదని కాబట్టి ఈ గ్రామాలు వందలాది సంవత్సరాలుగా దోపిడీకి గురౌతున్నాయని గిరిజన సంక్షేమ శాఖ ఈ గ్రామాలను షెడ్యూలు చేయడం గూర్చిన ప్రతిపాదనలు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పరిశీలనలో ఉన్నాయి. ఈ పరిస్థితిలో ఉన్న గ్రామాలను కూడా చీల్చి చాలా మండలా లలో గిరిజనులను మండలాల విభజనలో అల్ప సంఖ్యాకులను చేశారు.

ఉదాహరణకు విజయనగరం జిల్లాలో గిరిజనులు అధిక సంఖ్యలో గల మండలాలు 1. గుమ్మలక్ష్మీపురం(83.9%) 2. కురుపాం(68.6%) 3. కొమరాడ (34.8% 4. జియ్యంవలస (20.4%) 5. పాచిపెంట

(39.9%) 6. సాలూరు (28.3%) 7. మక్కువ (21.0%). అయితే మక్కువ మండలాధ్యక్ష పదవి మాత్రమే గిరిజనులకు రిజర్వ్ చేశారు. జిల్లాలో 301 షెడ్యూల్డు గిరిజన గ్రామాలు 67 షెడ్యూల్డు చేయ వలసిన గిరిజన గ్రామాలు ఉన్నాయి. సాలూరు, పాచిపెంట, కురుపాం, మండలాలలో 80 గదబ గ్రామాలను చీలదీసారు. ఈ గ్రామాలు షెడ్యూల్డు చేయవలసి ఉంది. ఈ గిరిజనుల గ్రామాలను జాగ్రత్తగా సర్ది ఉంటే వారి ప్రతి మండలంలో ఓటుబాంక్‌ను నిర్మించుకో గలిగే వారు. వారి అభివృద్ధి గూర్చి పర్యవేక్షించడానికి గిరిజనాభివృద్ధి సంస్థ లకు కూడా వీలు కలిగేది.

శ్రీకాకుళం జిల్లాలో మెలియాపుట్టి మండలం ఒకటే గిరిజను లకు రిజర్వ్ చేశారు. అయితే సీతంపేట, కొత్తూరు, హీర మండలం, పాతపట్నం, భామిని, వీరఘట్టం, పాలకొండ, సరుబుజ్జిలి, సారవకోట, బూర్జ, టెక్కలి మండలాలలో గిరిజన గ్రామాలు హెచ్చు సంఖ్యలో ఉన్నాయి.

విశాఖ జిల్లాలోని మన్యంలో 11 మండలాధ్యక్ష పదవులు షెడ్యూల్డు తెగలవారివి. కాని కొండలకింద మాడుగుల (21 గ్రామాలు) చీడికాడ (1), రోలుగుంట (8), నాతవరం (2), రావి కమతం (3), అనంతగిరి (36), గొలుగొండ (8), దేవరపల్లి (12) లో గల గిరిజన గ్రామాలను రెండు మూడు మండలాల్లో సర్దవచ్చు.

ప్రస్తుతం 42 పూర్తి షెడ్యూలు మండలాలలో మాత్రమే అభివృద్ధి సంస్థలు భూముల గూర్చిన చట్టాలు అమలు జరుగుతున్నాయి. మిగిలిన మండలాలలో గిరిజనుల పరిస్థితి దిగజారి – అశాంతికి దారి తీస్తున్నది.

షెడ్యూలుకాని గ్రామాలలో గిరిజనుల భూమికి రక్షణ లేదు. ఈమధ్య రికార్డ్ ఆఫ్ రైట్స్‌వుణ్యమా అని ఈ గ్రామాలలో ఏనాడో

ఎంతకో కొంతకు గిరిజనుల పొలాలు కొన్న గిరిజనేతరులు ఇప్పుడు స్టాంప్‌డ్యూటీ కట్టి పట్టాదారు పాస్ పుస్తకాలు సంపాదించుకుంటున్నారు.

మండలాలను గిరిజనులకు అనుకూలంగా సర్దడం గిరిజనులు మెజార్టీగా ప్రాంతంలో ఉన్నా, పరిసర ప్రాంతంలో ఉన్నా వారి భూములకు రక్షణ కల్పించడం తక్షణం జరగకపోతే ఈ ప్రాంతాల భవిష్యత్తు శాంతియుతంగా ఉండబోదు.

('మండలాలు విభజనలో ముక్కలైన గిరిజన గ్రామాలు' — అనే 80 పేజీల పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంఘం కేతాఫ్ శక్తి, రంపచోడవరం వారు ప్రచురించారు. ప్రచురణ చందా కాపీకి రు. 10/- లు.)

రాష్ట్రంలో మెజార్టీ తెగల జనాభా 1987 జనాభా లెక్కల ప్రకారం 83.16 లక్షలు అంటే రాష్ట్ర జనాభాలో 7.1 శాతం మండలాలు ఏర్పరిచే టప్పుడు మొత్తం 1091 మండలాలకు 65 మండల ప్రజాపరిషత్ అధ్యక్ష పదవులను గిరిజనులకే కేటాయించారు. వీటి 47 మెజార్టీ లేదా ఏజన్సీ ప్రాంతంలో ఉన్నాయి. మెజార్టీ ప్రాంతంలోని ఆ మండలాలు వరుసగా

శ్రీకాకుళం జిల్లా - మెలియాపుట్టి.

విజయనగరం జిల్లా - మక్కువ.

విశాఖ జిల్లాలో ఏజన్సీ - 11 మండలాలు.

తూర్పు గోదావరిలో - ఏడు ఏజన్సీ మండలాలు.

పశ్చిమ గోదావరిలో - జీలుగమిల్లి, బుట్టాయగూడెం.

ఖమ్మం జిల్లాలో - ముల్కపల్లి, యల్లందు, కామేపల్లి, గార్ల, బయ్యారం, గుండాల, ఏకులపల్లి, పాల్వంచ, జూలూరుపాడు, చుంద్రుగొండ, ఎన్కూర్, వేలేర్‌పాడు, పినపాక, దుమ్ముగూడెం, భద్రాచలం, మణుగూర్, కూనవరం, వరరామచంద్రపురం, చింతూరు, వాజేరు, వెంకటాపురం, చర్ల.

ఆదిలాబాద్ జిల్లాలో – సిరిపూర్, జైనూర్, నర్నూర్, ఉట్నూరు, ఇందరవెల్లి.

ఇక రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో షెడ్యూల్డు తెగలకు మండల ప్రజాపరిషత్ అధ్యక్ష పదవులను ఈ క్రింది మండలాలలో రిజర్వు చేశారు. అవి :

1. కృష్ణా జిల్లాలో ఎ. కోడూరు, 2. గుంటూరు జిల్లాలో బొల్లపల్లి, 3. ప్రకాశం - ఉలవపాడు, 4. నెల్లూరు - అల్లూరు, 5. చిత్తూరు - బుచ్చినాయుడు కండ్రిగ, 6. అనంతపూర్ - కదిరి, 7. కర్నూలు - తుగ్గపల్లి, 8. కరీంనగర్ - ముత్తారం, 9. నిజామాబాద్ - గాంధారి, 10. మెదక్ - కౌడేపల్లి, 11. నల్గొండ - దామచెర్ల, లింగాల, 12. రంగారెడ్డి - కులకచర్ల.

శ్రీకాకుళం జిల్లా :-

# అవినీతిపై జనచేతన పోరాటం

సీతంపేట సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థవారు పసుపు పంట ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఒక్కొక్క గిరిజనరైతుకు 150 కె జి చొప్పున వెయ్యిమందికి సరఫరా చేయడానికి కావలసిన విత్తనం సరఫరాకోసం 15 మంది గిరిజన కాంట్రాక్టర్లను, మార్చి 1988 లో ఎంపిక చేశారు. విత్తనం బస్తాకు 75 కె.జిల చొప్పున మండల డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు సరఫరాచేసి రశీదు తీసుకొని గిరిజనాభివృద్ధికిస్తే వారువిత్తనం ఖరీదుకు చెక్కులిస్తారు. విత్తనం కె. జి. ధర 4.75/-

ప్రాజెక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ (పి. ఎ. ఓ.) వెంకటేశ్వరరావు అక్రమంగా సొమ్ము చేసుకోడానికి అనేక అవినీతికరమైన పద్ధతులు అవలంభించాడు. విత్తనం రేటు మార్కెట్‌లో రు. 2-50/- మాత్రమే కాని, రు. 4,75/- నిర్ణయించారు, దీనిలో కె జి.కి 0-25 పైసలు యం.డి ఓ కు 0-50 పైసలు, పి.ఎ.ఓకు కమీషనుగా ముడుతుంది. కాంట్రాక్టర్లదగ్గర క్రితం సంవత్సరం కె.జి కి ఒకరూపాయి కమీషన్ వసూలు చేశామని - ఈ సంవత్సరం ధర తక్కువగా ఉన్నందున 0-75 పైసలు మాత్రమే తీసుకుంటున్నామని ఈకమీషన్ కోసమే మార్కెట్టు రేటుకంటే ఎక్కువ ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇది అక్రమం అని తెలిసినా దీన్ని పై అధికారులకు తెలియపరిస్తే వచ్చే ఇబ్బందులకు భయపడి గిరిజన కాంట్రాక్టర్లు బయపడలేదు.

ఈ కమీషన్ వసూలుకు అనేక పద్ధలను పి.ఏ.ఓ. అవలంభించ సాగాడు. ఆయన జట్లుజట్లుగా కాంట్రాక్టర్లను కలిపి చెక్కులను ఇచ్చే వాడు. 24-5-1990 న ఐదుగురు కాంట్రాక్టర్లకు చెక్కు-ఇచ్చి నిమ్మక సుగ్రీవులు అనే గిరిజనకాంట్రాక్టరు ద్వారా రూ. 5,000/- కమీషన్

వసూలు చేశాడు. రెండోసారి 26-5-1990 సవర మల్లేసు, సవర గంగన్న, సవర అప్పన్నల నుండి వరసగా రు. 1250/- రు. 5,000/- రు. 7,600/- పులిపుట్టి వి. డి. ఓ, వి. ప్రకాశరావు ద్వారా మండల కోపరేటివ్ ఆఫీసర్ యం. కృష్ణారావు ద్వారా వసూలు చేశారు.

కొంతమంది కాంట్రాక్టర్లు కమీషన్ ఎగకొడుతున్నారని ఈసారి పి.ఎ.ఓ. నిమ్మక అయోధ్య సవర బుడ్డయ్యలకు చెక్కులిచ్చి వాళ్ళను సీతంపేటలో విశాఖగ్రామీణ బ్యాంక్‌కు స్వయంగా తన జీపులో తీసుకెళ్ళాడు. సవర బుడ్డయ్య సొమ్ముతీసుకొని గదుసుగా బ్యాంకినుండి జారుకున్నాడు. కాని నిమ్మక అయోధ్యనుండి వి.డి.వో. ప్రకాశరావు రెండు 50 రు. కట్టలు (10,000) బలవంతంగా లాక్కుని పి.ఎ.ఓ.తో సహా జీపులో వెళ్ళిపోయాడు, డబ్బులాక్కోవడం గూర్చి బ్యాంక్ అధికారులకు ఫిర్యాదుచేస్తే ఆగొడవేదో బయట చూసుకోమని చెప్పారు. నిమ్మక అయోధ్య ప్రాజెక్టు ఆఫీసరుకు ఫిర్యాదు చేయడానికి వెళ్ళుతూ దారిలో 'ఈనాడు' విలేఖరి సాయం కోరాడు. వారు పి.ఎ.ఓ.ను నిలదీయగా ఆ సొమ్ము తిరిగి ఇచ్చేస్తానని అల్లరి చేయవద్దని కోరాడు. కాని ఇవ్వలేదు. అయోధ్య జనచేతన కార్యకర్తలు జిల్లా కలెక్టరునుకలిసి విషయమంతా వివరించారు. అయోధ్య, ఇతర గిరిజన కాంట్రాక్టర్లు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఒక ఊరేగింపు తీసి పోలీసుస్టేషన్ ముందు ప్రదర్శనచేశారు. జూన్ 1 న పి. ఎ. ఓ. ను అరెస్ట్‌చేసి వెంటనే బెయిల్‌మీద విడుదలచేశారు.

2-6-1990 గిరిజన కాంట్రాక్టర్లు, గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన కేంద్రం డెమోక్రెటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, జిల్లా వ్యవసాయ కూలీ సంఘ కార్యకర్తలు, హైస్కూలు నుండి గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయం దాకా ఊరేగింపు తీసి ప్రాజెక్టు ఆఫీసర్ మెమోరాండం సమర్పించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ యస్. రమేశ్ కుమార్, ప్రాజెక్టు ఆఫీసర్‌ను విషయం దర్యాప్తు చేయవలసిందిగా కోరారు. గిరిజనాభివృద్ధి సంస్థ పాలకవర్గం సమావేశంలో 6-6-1990 న 15 రోజులలో దర్యాప్తు పూర్తిచేసి న్యాయం చేస్తానని ప్రకటించారు. కాని ఏమీ చర్యతీసుకోక పోవడంతో శ్రీకాకుళం దాకా యాత్రజరిపి కలెక్టరును కలిశారు. ఒక నెలలో చర్యతీసుకుంటానని కలెక్టర్ ప్రకటించారు.

ఇలా ఏ చర్యతీసుకోకుండా తన పలుకుబడితో పి. ఎ ఓ. నెగ్గుకొస్తున్నాడు. ఇటువంటి అన్యాయాలను ఎదిరించడంతో జనచేతన తోటి సంస్థల సంఘీభావాన్ని కోరుతున్నది.

— 23-7-90 న జనచేతన పంపిన సర్క్యులర్ నుండి.

# ఒరిస్సా రాష్ట్రంలో క్షీణిస్తున్న అడవి

అడవులు ఒరిస్సా రాష్ట్రంలో 38% రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ వివరాల ప్రకారం అడవి 59,555 చ.కి.మీ 1981 నాటికి 53,163 కు తగ్గింది. 1981-83 లో 2,53,163 చ.కి.మీ. ఉండగా 1989 నాటికి 47,137 చ.కి.మీ తగ్గిపోయింది. అంటే గత నాలుగేళ్ళలో 6.026 చ.కి. అడవి అంతరించింది. అడవులు క్షీణించడంలో ఒరిస్సా ప్రథమ స్థానంలో ఉంది.

తరువాత మహారాష్ట్ర 3,358 చ.కి.మీ చొప్పున ఆంధ్ర ప్రదేశ్ లో 2,283 కి మీ. అడవి ఈ మధ్యకాలంలో నశించింది. ఒక్క కోరాపుట్ జిల్లాలోనే 400 కి. మీ. చొప్పున అడవి అంత రిస్తున్నది. 2000 సంవత్సరం నాటికి ఒరిస్సా అడవుల విస్తీర్ణం 16,731 చ.కి.మీ. లకు తగ్గిపోవచ్చు. అంటే ఒకప్పుడున్న 38.2 శాతం అడవి భూములు 10.74 శాతానికి తగ్గిపోతాయన్నమాట.

హీరాకుడ్ పరీవాహక ప్రాంతంలో 39 చ. కి. మీ. అడవి నశించింది. ప్రభుత్వం ఎంత ఘనంగా రక్షిస్తున్నట్టు చెప్పుకున్నప్పటికీ, మాచ్ ఖండ్ బేసిన్‌లో 61 చ.కి.మీ. అడవి నశించింది.

రెంగాలీడామ్ ఎగువన 89 చ. కి. మీ. నశించగా

సలాంబీ డామ్ ఎగువన 64 చ.కి.మీ. క్షీణించింది.

10-6-90 న ఒరిస్సా శాసన సభలో అడవులు క్షీణించడం గూర్చి ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం సందర్భంగా సమాధాన మిస్తూ మంత్రి అద్వాయి ప్రసాద్ సింగ్ రంపపు మిల్లుల మీద ఆంక్షలు విధిస్తామని కోరాపుట్ గంజాం జిల్లాలో అడవుల నరికివేతను నిషేధిస్తా మని చెప్పారు.

(కాని స్మగ్లింగ్ : ప్రజల అవసరాలను ఎలా అరికడతారు ?)

# వదులుతున్న కాలుష్యం - పెరుగుతున్న పూడిక

ఒరిస్సా కాలుష్య నిర్వాహణ బోర్డు కథనం:

నాల్కో కంపెనీలో ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రంలో కాలుష్య జలాలు నాదిరా వాగులోకి వదులుతున్నారు. ఈ విద్యుత్ కేంద్రంలో వచ్చే బూడిదవదలడానికి కంపెనీకి 8?0 ఎకరాల చెరువు ఉంది. ఆ చెరువును మించి ఈ బూడిద నీరు పొంగి పొరలుతుంది. ఈ నదిరా కాలువ బ్రాహ్మణినదిలో కలుస్తుంది. తాల్చేరు థర్మల్ విద్యుత్ కేంద్రం - ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వ్యర్థపదార్థాలను ఈ నాదిరాలోనే వదులుతున్నాయి.

రూర్కెలా థర్మల్ విద్యుత్ కేంద్రంలో వ్యర్థపదార్థాలను కూడా బ్రాహ్మణినదిలో వదులుతున్నారు. ఈ కేంద్రాలకు చాలా నీరు కావాలి. ఆ నీరు బాగా వేడెక్కుతుంది. ఆ వేడినీరును ఇలా జీవనదుల్లో వదుల్తున్నందువల్ల నదులలో జంతుజాలం క్షీణిస్తున్నాయి.

**111** సంవత్సరాలకాలం నిలుస్తుందని కట్టిన హీరాకుడ్‌డామ్ పూడికవల్ల, కాలుష్యంవల్ల పగుళ్ళువిచ్చి **43** సంవత్సరాలకంటే నీరు పారుదల సౌకర్యం అందించలేదు. గత **32** యేళ్ళలో చేరిన పూడిక **1047.37** మిలియన్ల క్యూబిక్ మీటర్లు అంటే రిజర్వాయర్‌లో **35.6** శాతం ఆక్రమించింది.

హీరాకుడ్ రిజర్వాయర్‌లో కలిసే **44** పరీవాహక ప్రాంతాల్లో **14** ప్రాంతాల్లో మాత్రమే భూసార పరిరక్షణ చర్యలు చేపడుతున్నారు. ఈ డామ్ పరీవాహకప్రాంతంలోని **3.26** లక్షల హెక్టార్లలో

చెట్టుచేమ నశించనందువల్ల తక్షణం భూసార పరిరక్షణకోసం 11.68 లక్షల హెక్టార్లలో ప్రయత్నాలు ప్రారంభించాలి.

కలహండి, కోరాపుట్ జిల్లా 4,000 హెక్టార్ల అడవి భూము లలో టీ తోటలు పెంచడానికి ఇండస్ట్రీ డెవలప్మెంటు కార్పొరేషన్ కివ్వాలని ప్రభుత్వం సంకల్పించింది.

—♦♦—

## ఒక కొండను తవ్వడం - ఒక జాతిని సమాధి చేయడం

ఒరిస్సాలో అల్యూమినియం తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాటం :

సంబల్పూర్ బోలంగీర్ కలహండి జిల్లాల సరిహద్దులో గల గంధమాధన రిజర్వ్ అడవులు చాలా ప్రసిద్ధమైనవి.

రామాయణంలో గంధగిరి - గంధమాదనమని బౌద్ధ గ్రంథా లలో పరిమళగిరి మహావిహారంగా ఈ అడవిని వర్ణించారు.

గంధమాదన పర్వతాలలో సంబల్పూర్ జిల్లాలలో నృసింగ నాథుని, చోలవీరులలో హరిశంకరుని దేవాలయాలున్నాయి. నృసింగ నాథుని నేత్రాలు అగ్నిగోళాల్లాగా మె స్తుంటాయి. చత్తీస్పూర్ వంటి దూరప్రాంతాలనుండి అస్థికలు పాపహరణతీర్థంలో కలపడానికి ఇక్కడికే వస్తుంటారు. స్థానికులకు ఇది గంగ, సంవత్సరానికి 10-12 ఉత్సవాలు ఇక్కడ జరుగుతుంటాయి.

గంధమాదన పర్వతం నుండి సుమారు 800 ధారలు పుట్టి 63 వాగులుగా ఏర్పడి ప్రవహిస్తున్నాయి, మహానదిలో కలిసే, ఓంగ్ సుక్తర్ నదులు ఈ గంధమాదనంలో పుట్టినవే.

మూడు కాలువలు కొండలనుండి దూకుతుంటే 30 నుండి 40 అడుగుల ఎత్తుగల నాలుగు జలపాతాలు ఏర్పడ్డాయి. బోటానికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు ఇక్కడ 2700 పుష్పజాతులు 125 రకాల విలువైన వృక్షజాతులు ఉన్నట్లు గుర్తించారు. అనేక వన్యమృగాలు ఈ అడవుల్లో తిరుగుతుంటాయి.

ఈ అడవిలో బౌద్ధులు, సిద్ధులు నివసించినందున వారు దేశ దేశాల నుండి తెచ్చినాటిన అపురూపమైన చెట్లుకూడా ఇక్కడ ఉన్నవి. అందువల్ల ఒకచోట ఇది అడవిగా కాక పెంచిన తోటలాగా కనిపిస్తుంది.

ఈ అడవి మధ్యలో ఊళ్లు లేవు కాని అడవిచుట్టు 250 గ్రామాలు జార్బంధ్ పైక్మాల్ పద్మాపూర్ గైసిలేర్ (సంబల్‌పూర్ జిల్లా) నౌపడా (కలహండి జిల్లా) కప్రిఖోల్ పాటన్‌ఘర్ (బోలంగీర్ జిల్లా) పట్టణాలు ఉన్నాయి.

ఈ గ్రామాల్లో 4 హెక్టార్ల పైన భూమిగలవారు 2 శాతం, 2 హెక్టార్ల లోపుగలవారు 3 శాతం, 40 శాతం ఒక హెక్టార్ లోపు, 33 శాతం మంది 0.8 హెక్టార్లు, అంతకు తక్కువ భూమిగలవారు. 20 శాతం మందికి భూమిలేదు. కాని ఇక్కడ నుండి కూలీకోసం వలస పోయేవారెవరూ లేరు. ఇక్కడ అడవిమీద ఆధారపడి వీరంతా జీవనాధారం సాగిస్తారు.

వ్యాపారులు, అధికారులు, సారాదుకాణాలు, బీడీఆకు వ్యాపారులు అటవీఫలసాయం కొనుగోలుచేసే దళారులు అన్నిచోట్ల ఉన్నట్లే ఇక్కడా ఉన్నారు.

30 – 40 రకాల దుంపలు, ఇప్ప, సాల్ చెట్లు, ఇతర ఆహార పదార్థాలు ఈ అడవిలో బీదప్రజలకు సమృద్ధిగా దొరుకుతాయి.

ఈ ఆహారం ఏరుకోడానికి, పశువులు మేపుకోడానికి వెళ్ళేవాళ్ళు తమతో చద్దిమూట తీసుకొనిపోరు. అడవిలో దొరికే బాత్ కెందు చెట్లగింజలు ఏరుకొని - ఉడకబెట్టుకొని తింటారు. అది అచ్చు అన్నం లాగే ఉంటుంది. ఇక్కడ ప్రజలు ఆచారం ప్రకారం తప్ప విచ్చల విడిగా వేటాడరు.

ఈ ధారల నీటిని మళ్ళించుకొని పొలాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించుకొంటారు. రసాయనిక ఎరువులు అలవాటులేని ఈ ప్రాంతం పంటలకు నగరాలలో మంచి ధర ఉంది వడ్డీ వ్యాపారులు అప్పు పెట్టి 100 శాతం వడ్డీ కింద పంటలు జమ కట్టుకుంటారు.

ఈ అడవుల నుండి బ్రజరాజనగర్‌లో బిర్లావారి పేపర్ మిల్లుకు ముడిసరుకు సరఫరా అవుతుంది. కాని దీనివల్ల అడవికి పెద్దగా నష్టం కనిపించదు; 1971 లో ఇక్కడ 20 లక్షల టన్నుల అల్యూమినియం, మైకా, ఖనిజం ఉన్నదని ప్రభుత్వం ప్రకటించడంతో వత్తిడి మొదలైంది.

1976 ప్రభుత్వ రంగంలోనే భారత్ అల్యూమినియం కంపెనీకి (బాల్కో) 3584 హెక్టార్ల ప్రాంతానికి మైనింగ్ లీజ్ కోసం దరఖాస్తు చేసింది. హడావుడిగా వారికి లైసెన్స్ మంజూరైంది. 1983 మేలో ఒరిస్సా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ప్రజలు మైనింగ్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపారు. ముఖ్యమంత్రి కారు మీద రాళ్ళు పడ్డాయి. 1985 వరకు ఎటువంటి ప్రతిఘటన రాలేదు. బాల్కో తన ఏర్పాట్లు అవసరమైన కట్టడాలు ఏర్పరచుకో సాగింది. ఈ లోగా గ్రామస్థులకు ఈ కంపెనీ మైనింగ్ పరిణామాలు క్రమంగా అర్థం కాసాగాయి. మొదట్లో ఈ కంపెనీ అంటే ఇష్టపడ్డవారు కూడా వ్యతిరేకత చూపడం మొదలెట్టారు.

కొందరు హైకోర్టులో కంపెనీ మీద - దానికి లైసెన్సు ఇచ్చిన ప్రభుత్వం మీద ప్రజాహిత వ్యాజ్యం వేశారు. ఈ లోగా నృసింహ నాథుని విగ్రహం దొంగిలింప బడింది. 'బాల్కో' హస్తం దీంట్లో ఉందని ప్రజలు అనుమానించారు.

జూన్ 1985 నృసింహనాథుని మందిరం దగ్గర విడిది చేసిన జాతీయ సేవా పథకం విద్యార్థులు-ఊరూరా తిరిగి ఈ తవ్వకం వల్ల నష్టాలు ప్రచారం చేశారు. గంధమాదన సంరక్షణ యువ పరిషత్ అనే ఒక యువ సంస్థ ఏర్పడింది.

ఇంకా మైనింగ్ ప్రారంభం కాకముందే రోడ్లు వేయడం, రైల్వే లైను, రోప్ వే, ఉద్యోగుల కాలనీకి మంచినీటి రిజర్వాయర్, ఇవన్నీ చేపట్టేసరికి అడవులు నరికివేయడం, వాతావరణం మారడం, కాలవలు పూడుకుపోవడం, ధూళికాలుష్యం, అడవులుపోయి క్రూరజంతువులు ఊళ్ళమీద పడడం ప్రారంభమైంది. ఈ పరిస్థితులకు తల్లడిల్లిన ప్రజలు ప్రత్యక్ష చర్యకు దిగారు. బాల్కో రోడ్ మీద వాహనాలను నిలిపివేశారు - పనిలోకి వెళ్ళకుండా కూలీలను అడ్డుకున్నారు. కార్య కర్తలు జైళ్ళపాలైనారు. జైళ్ళపాలైనది ఎక్కువగా మహిళలే.

మొదటి నుండి కంపెనీవారు తాము తవ్వేది కేవలం కొద్ది భూ భాగంలో మాత్రమేనని, పూర్తిగా యంత్రాలతో నడిచే గని కాబట్టి ఎటువంటి ప్రమాదం ఉండదని చెపుతూనే ఉన్నారు గాని, ప్రజలు వినిపించుకొనే పరిస్థితిలో లేరు.

కంపెనీ ఛత్తీస్‌ఘర్ నుండి కూలీలను తెచ్చినప్పుడు గ్రామస్థులు వారితో ఇది మీకు గంగ మీ తండ్రుల అస్థికలు ఇక్కడికి తెచ్చి కలుపు తారు. మీరే తేల్చుకోండి. ఈ గంగను ఉంచుతారో, పూడ్చుతారో అని హెచ్చరించారు. వాళ్ళు వెళ్ళిపోయినా, ఎక్కువ కూలీ ఇచ్చి

ఇంకా లేబర్‌ను తెచ్చారు. కేసులు పెట్టారు. 1300 మందిని అందులో ఎక్కువ మంది స్త్రీలను కంపెనీవారు - వారిని సమర్థిస్తూ పోలీసులు హింసించారు.

చిప్కో ఉద్యమ నాయకుడు సుందరలాల్ బహుగుణ 1986 ఫిబ్రవరిలో ఐదు రోజు లిక్కడికి వచ్చి తిరిగారు. హిమాలయాల నుండి ఒక సాధువు వచ్చి ఈ గంధమాదన పర్వతానికి వచ్చి పడిన విపత్తు ప్రచారం చేస్తున్నాడని ప్రచారమైంది. ఆయన విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రొఫెసర్లు, పత్రికా విలేకర్లను కలిశారు. కాలువలు ఇంకిపోవడం రైతులు కూడా గ్రహించి ఉద్యమంలోకి దిగారు.

1986లో ఢిల్లీలో ఉన్న కొందరు ఒరిస్సావాసులు గంధమాదన రక్షక కమిటీ ఏర్పరచారు. సంతకాలు సేకరించి ప్రధాన మంత్రికి సమర్పించారు. పీపుల్స్ యూనియన్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్ అనే పౌర హక్కుల సంస్థ, ఇనిస్టిట్యూట్స్ ఫర్ స్టడీ ఆఫ్ సొసైటీ అండ్ కల్చర్ వారు ఈ మైనింగ్ ప్రభావం గూర్చి విస్తృతంగా వ్రాశారు.

ప్రభుత్వంలో ఉన్న శాస్త్రవేత్తలు ముఖ్యంగా రాష్ట్ర కాలుష్య బోర్డు అధ్యక్షుడు డాక్టర్ యం. కె. రాత్ ఎటువంటి ప్రమాదం లేదని ప్రకటించడం ప్రారంభించారు.

ఒరిస్సా శాసనసభ స్పీకర్ ఆర్. కె. దాస్ అధ్యక్షతన 11 మంది సభ్యులు గంధమాదనం సందర్శించి ఒక నివేదిక ప్రభుత్వానికి సమర్పించారు. ఆ నివేదికను వారు రహస్యంగా ఉంచినప్పటికీ, ఆందోళనకారులతో తాము ఆందోళనను బలపరుస్తున్నట్లు చెప్పారు.

1986 లో కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ, అటవీ పరిరక్షణ చట్టం 1980 ప్రకారం అడవులను నరికివేసి గనుల తవ్వకాన్ని అనుమతించేది లేదని ప్రకటించింది.

మైనింగ్ అధికారులు వేరే ఎత్తుగడలు పన్నడం ప్రారంభించారు. వారు డా. బి. డి. నాగచౌదరి అధ్యక్షతన ఒక నిపుణుల సంఘాన్ని నియమించారు వారి రిపోర్టు కంపెనీకి అనుకూలంగా ఉన్నట్లు తెలిసింది. ఈ తవ్వకం ప్రారంభించాలనే పట్టుదల వారిలో బలంగా ఉంది. ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ప్రధాన మంత్రి చేతిలో ఉంది.

ప్రజలు మాత్రం పోరాటం వదలరు. మా వీపున కొట్టండి - కాని మా పొట్ట మీద కొట్టవద్దని వారు నినాదాలు ఇస్తున్నారు. బాల్కో వెళ్ళిపోవాలనేదే వారి నిర్ణయం.

బ్యూరో ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ వారు నిర్వాసితులయ్యే కుటుంబంలో ఒక్కరికన్నా స్వయం ఉపాధి చూపనవసిందిగా పంపిన సర్క్యులర్ ఉపసంహరించుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఇలా షరతు విధించినట్లయితే కేంద్ర ప్రభుత్వం గాని. రాష్ట్ర ప్రభుత్వం గాని ఉపాధి చూపించలేదని ఏ ప్రాజెక్టు ఒక్క అడుగు ముందుకు వేయలేదని భావించింది.

నాల్కో కంపెనీకి దామన్‌జోడీలో రిఫైనరీ ప్లాంటును, ఢింకనాల్ జిల్లాలోని అంగూల్‌లో స్మెల్టర్, థర్మల్ కేంద్రాలను స్థాపించడంలో సమస్యలు ఎదురైనప్పటికి దామన్‌జోడీలో స్వల్ప మొత్తాలను గిరిజనులకు పడేసి భూములు స్వాధీనం చేసుకో గలిగింది. నిర్వాసితుల ఆందోళనవల్ల అంగూల్‌లో పని సాగడంలేదు.

నిర్వాసితుడైన ఒక గిరిజన యువకుడు అంగూల్‌లో జిల్లా కలెక్టర్ ముందే, జిల్లా మెజిస్ట్రేట్ గోపబంధు పట్నాయక్‌ను కత్తితో పొడిచి చంపాడు. అతడు నాల్కోలో ఉద్యోగం వస్తుందని ఆశించాడు. సంవత్సరాలు తిరిగి నిరాశతో విసిగిపోయి ఈ చర్యకు దిగాడు.

ఫ్యాక్టరీ ఆలోచన వచ్చిన తొలిదశలో రాజకీయ నాయకులందరు దాంట్లో స్థానికులకు బాగా ఉద్యోగాలు దొరుకుతాయని ప్రచారం చేశారు. ఈ ఫ్యాక్టరీలో అంతగా మనుషులతో పనిలేదు. అధునాతన యంత్ర సామగ్రితో పనిచేసే ఈ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు చాలా కొద్ది.

బాల్కో కంపెనీ మధ్యప్రదేశ్ లోని కోర్బాలో అమరకంటక్ అడవులనుండి సంవత్సరానికి లక్ష టన్నుల అల్యూమినా లోహం తీయగలనని ప్రారంభించింది. కాని అంత లోహం అక్కడ లేదు. ఉన్నది కూడా నాసిరకం. అందుకని ఇలా ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ లోని బాక్సైట్ నిక్షేపాలు గల అడవులవెంట పడ్డది.

1988 లో కేంద్ర ప్రభుత్వం ఉక్కు గనుల మంత్రి యం.యల్. పాతేదార్ నాయకత్వంలో ఈ సమస్యను క్షుణ్ణంగా పరిశీలించవలసిందిగా ఒక కమిటీ వేసింది.

***

## విశాఖ జిల్లా చింతపల్లి అడవులలో అల్యూమినా ఫ్యాక్టరీ ప్రతిపాదనలు

తూర్పు గోదావరి జిల్లా ఒరిస్సా (దామన్‌జోడి, గంధమాదనం) లలో దేశంలో బాక్సైట్ నిక్షేపాలలో 30 శాతం ఉన్నాయి. 700 మిలియన్ టన్నుల బాక్సైట్ దొరుకుతుందని అంచనా.

ఈ ఖనిజం విశాఖ జిల్లా అనంతగిరి, కిన్నెర్లు, సప్పర్లు, యస్. రాయవరం, సుఖమామిడి, సత్యవరంలలో ఈ నిక్షేపాలున్నట్లు కనుగొన్నారు. పైన పేర్కొన్న వివిధ స్థలాల్లో నిక్షేపాలు సుమారు 125 కి మీ పొడవున 125 కి మీ వెడల్పున విస్తరించి ఉన్నాయి.

ప్రస్తుతం నాల్కో కంపెనీ విశాఖ జిల్లాలో చేపట్టిన పథకం వివరాలు ఇవి,

విశాఖ ప్రాంతంలో బాక్సైనైట్ నిక్షేపం అంచనా :
370 మిలియన్ టన్నులు.

ప్రస్తుతం ప్రతి సంవత్సరం తీయగలిగింది :
6 లక్షల టన్నులు. దీంట్లో 4 లక్షల టన్నుల ఎగుమతి,
2 లక్షల టన్నులు అల్యూమినియం తయారీ.

ప్రస్తుతం మైనింగ్‌కు గుర్తించిన స్థలం :
జర్రిల, చింతపల్లి మండలంలో రివిన్యూ భూమి 1913 హెక్టార్లు.
రిజర్వ్ ఫారెస్టు 2,000 హెక్టార్లు.

మైనింగ్ వల్ల దెబ్బతినే మండలాలు, గ్రామాలు :
1) చింతపల్లి, గూడెం, కొయ్యూరు మండలాలలో, 2) శరభన్న పాలెం, 3) బాతుమెట్ట, 4) కంపరేవుల, 5) రావణాపల్లి, 6) కట్టుపల్లి, 7) పెంటపాడు, 8) పెద్దకొత్తూరు, 9) వంచుల, 10) కొత్తపాలెం, 11) జర్రిల.

ఫ్యాక్టరీకి ఎంపిక చేసిన స్థలం :
కృష్ణదేవి పేట వద్ద గొలుగొండ.

## ఫ్యాక్టరీ నిర్మాణం అంచనాలు; అవసరాలు

30 మెగావాట్ల విద్యుత్కేంద్రం
70 కోట్ల రూపాయల ఖర్చుతో, విశాఖపట్నానికి -
ఒరిస్సాలో దామన్‌జోడి, అంగూల్‌లకు రైల్వేలైను.
రోప్‌ద్వారా 1,650,000 టన్నుల బాక్సైనైట్ రవాణాలు,

3,00,000 టన్నుల బొగ్గు రైలు రవాణా

1,30,000 కాస్టిక్ సోడా

1,600 యం జడ్ నీరు - ఒక గంటకు

18,000 టన్నులు సున్నం

కావలసిన విద్యుత్తు 240 106 కిలోవాట్లు.

ఇతర పదార్థాలు 86,000 టన్నులు రోడ్డు రైలు రవాణాద్వారా

మొత్తం పెట్టుబడి 2,163 మిలియను రూపాయలు 216.30 కోట్ల రూపాయలు.

దీంట్లో షేర్లు 76.50 కోట్ల రూపాయలు.

మైనింగ్ కొనసాగేకాలం సుమారు 25 సంవత్సరాలు.

ఉపాధి కల్పన :-

కార్యనిర్వహణాధికారులు – 250 మంది

గుమాస్తాలు వగైరా - 1950 మాత్రమే

ఈ ప్లాంట్ పరిణామాలు -

ఈ ప్లాంట్ తలపెట్టిన అడవుల ప్రాముఖ్యం

ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిన సహజారణ్యాలు కేవలం తూర్పు గోదావరి, విశాఖ జిల్లా, చింతపల్లి మధ్యలో మాత్రమే ఉన్నాయి. తాండవ రిజర్వాయర్‌కు ఆధారమైన కాలవలు చింతపల్లి అడవులలో పుడుతున్నాయి. గోదావరి నదిలో కలిసే ప్రధానమైన కొండవాగులు పాములేరు, సోకిలేరు మొదలైన జలధారలన్నీ దుమ్ముకొండ నుండి ప్రవహిస్తున్నాయి. కొన్ని వేల వాగులకు ఈ అడవి జన్మస్థానం. ఈ ప్రాంతాలలో అడవి దున్నలకు - గార్ అడవులకు ప్రఖ్యాతి పొందింది. దీన్ని వన్యప్రాణుల శాంక్చుయరీ (గూడెం, మర్రిపాకల)

గా రూపొందించాలని చిరకాలంగా ఉన్న ప్రతిపాదనలు. ఈ మైనింగ్ ఆలోచన వల్ల శాశ్వతంగా మరుగున పడిపోయాయి. అనంతగిరి అడవుల్లో పుట్టే శారదానది. మేఘాద్రి గడ్డలు యలమంచిలి - చోడవరం మండలాలకు సాగునీరు విశాఖ నగరానికి త్రాగునీరు అందిస్తున్నాయి.

పాడేరు – అరకులలో అడవి ధ్వంసమై కొండచరియలు కూలి పడుతున్నాయి. జలవిద్యుత్ పథకాలు కుంటుపడుతున్నాయి. ఈ మైనింగ్ ప్రభావం వలన పెరిగే జనసమర్ధం అడవుల మీాద వత్తిడి నీటి వనరులు ఇంకిపోవడం - శాశ్వతంగా డెల్టాను ఎడారిగా మార్చగలవు కొత్తగూడెం నుండి అదిలాబాదు దాకా బొగ్గుగనులు విస్తరించినట్లు - ఈ బాక్సైట్ గనుల తవ్వకం - విస్తరిస్తూ పోగలదు. ఇది ప్రస్తుతం చూపిస్తున్న అంకెలకు పరిమితమై ఉండబోదు.

అడివి నశించినందువల్ల మట్టి కరిగి కొట్టుకుపోయి - సాగరాంధ్రం సమాధి అవుతుంది.

ఈప్రాంతంలో గల గిరిజనుల ఐక్యంచేసి వారి భాగస్వామ్యంతో ఈ అడవులను వృద్ధి పరచడం - జలవనరులను వృద్ధిచేయడం తక్షణం అవసరం - ఈ ప్రాంతం అవసరం పర్యావరణ పరిరక్షణ గాని ప్రాజెక్టులు ఫ్యాక్టరీలు కావు.

*　　　*　　　*

ఒకప్పుడు అర్జెంటీనా వ్యవసాయం, పశుపోషణ రంగంలో ప్రపంచంలోనే ముందంజ వేసింది. కాని పరిశ్రమలకు ప్రాధాన్యమిచ్చి క్రమంగా దివాలా తీసింది. అటువంటి ఉదాహరణల నుండి భారతదేశం నేర్చుకో వలసినది ఎంతో ఉంది.

శ్రీమతి మేనకా గాంధీ

—o—

# సాగరాల శ్రీకాకుళంలో తాగు నీటికి కటకటే.

శ్రీకాకుళం, పర్లాకిమిడి గంజాం జిల్లాలలో ఎన్నో ప్రాచీన కాలవు చెరువులు స్వాతంత్ర్యానంతరం ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల పూర్తిగా పాడై పోయాయి.

మెళియాపుట్టి మండలంలో రాధసాగరం ఒరిస్సాలోని మహేంద్ర కొండల్లో పుట్టి ఆంధ్రప్రాంతంలో పారుతోంది. ఆనాటి జమీందారులు ఈ సాగరానికి ఆనకట్ట నిర్మించారు. ఈ ఆనకట్టలు పాడయినా ఆయకట్టుదారులుమాత్రం నీటిపన్ను చెల్లిస్తూనే ఉన్నారు. ఈ ఒక్క మండలంలోనే ఉమ్మడి రాష్ట్రాల ప్రాజెక్టులు ఎనిమిది ఉన్నాయి. నిర్వహణ ఖర్చులు చెల్లించనందున ఎగువన ఒరిస్సా ప్రభుత్వం వీటికి మరమ్మతులు చేపట్టడంలేదు. పాతపట్నం మండలం పెదమల్లిపురం గ్రామంలో 15 చెరువులున్నాయి. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత మన ప్రభుత్వం ఈ చెరువులపట్ల శ్రద్ధవహించలేదు.

పర్లాకిమిడి తాలూకాలో రామసాగరం 1500 ఎకరాలకు సాగునీరు అందించేది. అలాగే సీతాసాగరం, కృష్ణసాగరం నిర్వహణ లోపించి - సాగరగర్భం పూడిక వేసి దాంట్లో చాలామంది ఆక్రమణదారులు వ్యవసాయం మొదలెట్టారు. కొన్నిచోట్ల సామాజిక అడవుల పథకం కింద తుమ్మచెట్లు పెంచి ఈ పూడిక తీసే అవకాశాన్ని అటవీ శాఖ శాశ్వతంగా తుడిచిపెట్టింది. వసుంధర ఫిర్కాలోని ధారసాగరం, రణంకిని చెరువు బాలాడగ్రామంలో పద్మనాభసాగరం సారవకొండ మండలంలో రంగసాగరం, మెళియాపుట్టి మండలంలో శేఖరాపురం సాగరం భగడసాగరం. ముకుందసాగరం, నేలబొంతుసాగరం, ధరణి కోటసాగరం భావనాపురం గిరిజన గ్రామంవద్ద గజపతిసాగరం మర్రిపాడు గ్రామందగ్గర టేలర్ చెరువు, డేగలరాయుడు ఆనకట్ట, కృష్ణసాగరం ఇవన్నీ శిథిలమైపోతున్నాయి. పద్మనాభ సాగరానికి మరమ్మ

తులు చేపడితే కళింగదళ ప్రాజెక్ట్‌ను మించిన ఆయకట్టు తడుస్తుందని రైతులు అంటున్నారు.

కృష్ణసాగరాన్ని చేపల పెంపకానికి లీజుకు ఇవ్వడంతో కాంట్రాక్టర్లు నీటిని విడిచిపెడుతున్నారు. ఈ కారణంగా ఆయకట్టుదారుల నోట మట్టికొట్టినట్లే అవుతున్నది. సాగరం కింద ఆంధ్రలో 850 ఎకరాలు సాగౌతుంది. ఈ సాగరం నిర్వహణకు ఆంధ్రప్రభుత్వం ఒరిస్సాకు 11, 37, 110 రూపాయలు బాకీపడి ఉంది.

పాతపట్నంలో 15 లక్షల వ్యయంతో వ్యవసాయ గిడ్డంగులు నిర్మించినా 15,000 రూపాయల వ్యాపారం కూడా చేయడంలేదు. సుమారు 2000 మంది రైతులు నాలుగుఏేల ఎకరాల విస్తీర్ణంలో యాతంతో నీరుతోడి కూరగాయలు పండిస్తున్నారు. కూరగాయలకు ఆంధ్రప్రాంతంలో గిరాకీ లేక పర్లాకిమిడిలో వర్తకులు అయినకాడికి అమ్ముతున్నారు.

కరవు పరిస్థితివల్ల రైతుపరిస్థితి ఎంతో దిగజారింది. గ్రామస్థులు 20 ఎకరాల స్థిరాస్తి వున్న రైతుకుమారునికి పిల్లనివ్వ నిరాకరించి ఓ ప్రభుత్వ కార్యాలయంలో అటెండరుకు పిల్లనివ్వడానికి సుముఖత వ్యక్తపరుస్తున్నారు.

పర్లాకిమిడి తాలూకాలో కాశీనగరం సమితిలో సెలకలగూడ వద్ద 27 ఇళ్ళున్న గిరిజనులు రెండుమైళ్ళదూరంలోని కృష్ణసాగరంలోని కంపునీరు తాగుతున్నారు. వీరికి కనీసం ఓట్లుకూడా లేవు, ఏ పంచాయితీకి చెందినవారో తెలియదు. మహేంద్రతనయ నదీగర్భంలో 80 అడుగులబోర్ వేసినా నీరు పడటంలేదు. బట్టలుతికేందుకు నీరులేక రజకులు పస్తులుంటున్నారు. ఇస్త్రీపెట్టెలు గిన్నెలు, చెంబులు తనఖా పెట్టుకుంటున్నారు.

అడవుల్లో వాగులు, చెరువులు, కొలనులు పూడుకుపోవడం, ఎండిపోవడంవల్ల ఏనుగులు బహిరంగ ప్రదేశాల్లో చెరువులకు రావడం

- పంటపొలాలు నాశనంచేయడం జరుగుతున్నది. ఏనుగుల ప్రధాన ఆహారమయిన పేముకర్రలను దూరప్రాంతాలకు రవాణాచేస్తున్నారు. అందమయిన పక్షుల నిలయమయిన గజపతిసాగరంలో పక్షులను వేటాడి అమ్ముకునేవారి సంఖ్య పెరిగిపోతుంది. హోరెత్తించి భయంగొలిపే గండాహతి జలపాతం వద్ద బండరాళ్ళే కనిపిస్తున్నాయి.

కోట్లరూపాయల ఖరీదు చేసే ఎర్రచందనం చిత్తూరుజిల్లాలోనే కాదు పర్లాకిమిడితాలూకా గుసానిసమితిలో 12 హెక్టార్లలో ఉన్నాయి. వీటిని 1920లో నాటారు. అయితే ఈ చెట్లుకొండాన్ని స్మగ్లర్లు తరలించుకుపోగా కొమ్మలను స్థానికులు వంటచెరకుగా ఉపయోగించుకుంటున్నారు. చెట్టుమోడులను బండి యిరుసుగా వాడుకుంటున్నారు.

కలప స్మగ్లర్ల మాఫియా, రామగిరి నియోజకవర్గ రాజకీయాలను శాసించగలశక్తి సంపాదించుకుంది. లేఖరి అడవులను ఏనుగుల సంరక్షణ కేంద్రంగా అభివృద్ధిచేయడానికి ప్రపంచబ్యాంకు సాయంతో పదికోట్లరూపాయల వ్యయంకాగల ఒక పథకాన్ని కేంద్రప్రభుత్వం రూపొందించింది. అయితే ఈ అడవి స్మగ్లర్ల కేంద్రంగా మారినందువల్ల ఈ పథకం మరోరాష్ట్రానికి తరలింది.

దోనుబాయి దగ్గర పుబ్బాష 'అమ్మవారి' మీద భయభక్తులతో కొంతమేరకు చెట్లు నరకకుండా ఉంచారు. ఈ ప్రాంతంలోనే గిరిజనులు ఎంతో అభిమానించే సాల్ చెట్లు కొన్ని మిగిలిఉన్నాయి. దక్షిణాదిన సాల్ వృక్షాలకిదే సరిహద్దు. పాపికొండలలో ఒకప్పుడున్న సాల్ చెట్లు అంతరించాయి. మధ్యప్రదేశ్ లో ఇంకా ఉన్నాయి. కోరాపుట్ లో అంతరిస్తున్నాయి.

పాతపట్నం, హీరమండలం మండలాల సరిహద్దులోగల రుగడ గ్రామానికి చెందిన కత్తిక త్రినాథ్ అనే హరిజనుడు రెండెకరాల విస్తీర్ణంలో అయిదొందల టేకు మొక్కలు నాటి, అద్భుతంగా పెంచుతున్నాడు. ఇంకా ఎందరో హరిజనులు ప్రభుత్వంసాయంలేకుండానే అటవీ

శాఖకుచెందిన స్థలంలోనే మొక్కలు పెంచారు. వారందరూ ఇప్పుడు చెట్ల పట్టా అడుగుతున్నారు.

పర్లాకిమిడి తాలూకా రామగిరి, మోహన అడవులోని గిరిజనులు 150 సంవత్సరాల నుండి కమలా, నారింజతోటలను పెంచుతున్నారు. కాని ఈ ఫలసాయం దళారీలు దోచుకుంటున్నారు. గుమ్మడికాయలు రామగిరి సంతలో కారుచౌకగా కొనుగోలుచేస్తున్నందున గిరిజనులకు మోతకూలి గిట్టుబాటుకాదు. పోడువ్యవసాయం మాని పళ్ళచెట్లు పెంచి దళారీలను పోషిస్తున్నామని వారు వాపోతున్నారు. అరటిపండ్లు ముగ్గినవెంటనే కుళ్ళిపోతాయి. అస్సాంలో 'మాల్ఛోగ్' అనేజాతి అరటి, పండిన వారం పదిరోజులవరకు నిలువ ఉంటుంది. అది పెంచడం మేలని ఆనాటి గవర్నర్ బి. యన్. పాండే అధికారులకు చెప్పారు. ఆయన సలహా పట్టించుకొన్నవాడు లేడు.

ఇంతకుముందు ఆర్. కొమనాపల్లిలో రెండుసార్లు ప్రభుత్వం నిర్మించిన 85 ఇళ్లు కూలిపోయాయి. కాంప్రెహెన్సివ్ సర్వీస్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ ఈ గ్రామంలో 185 ఇళ్ళు నిర్మించడానికి ముందుకు వచ్చింది. అయితే 80 ఇళ్ళ నిర్మాణానికి మాత్రమే సరిపడే భూమిని ప్రభుత్వం కేటాయించింది. ప్రజలు స్థలాలు కష్టపడి కొనుగోలుచేసి ప్రభుత్వానికి అప్పగించినప్పటికీ, కేటాయింపు జరగలేదు. మామూలు ఇస్తేనేకాని ఇళ్ళస్థలం కేటాయింపు జరగడంలేదన్న విమర్శ వినవస్తున్నది.

కోదుకోల్లిగ్రామం గిరిజనులు అప్పుచేసి కాలనీ నిర్మించుకున్నారు. కాని ప్రభుత్వం వారికివ్వవలసిన రెండువేల రూపాయలు ఇవ్వకపోవడంతో వారు చేసుకున్న అప్పులపై వడ్డీలుపెరుగుతున్నాయి. ఎక్కువమందికి కట్టెలుకొట్టుకోవడమే ప్రధానవృత్తి. వేలాదిమంది గిరిజనులు పనులులేక పంట దెబ్బతిని అస్సాం వలసపోయారు. పాత పట్నం తిడ్డిమిరోడ్ పాయింట్‌నుండి సవరతిడ్డిమి వరకు నాలుగు కిలో

మీటర్ల రోడ్డు నిర్మిస్తే-కట్టెలమ్మి జీవించే ఈ గిరిజనులు నిజంగా 21వ శతాబ్దిలోనికి వెళ్ళినట్లే.

మెళియాపుట్టి సీతంపేట, తరువాత పాతపట్నం మండలంలో గిరిజనుల జనాభా అధికం. ఈ మండలాధ్యక్షపదవి గిరిజనులకు రిజర్వ్ చేసినప్పటికీ కోర్టుఉత్తర్వులవల్ల అది రద్దయింది.

(శ్రీ) గిడుగు సీతాపతి ఆనాడు పర్లాకిమిడి జమీందారుల పట్టువిడిపించి పాతపట్నతాలూకాను ఆంధ్రప్రదేశ్ లో కలిపించారు. కాని మన ప్రభుత్వ నిర్వాకంతో ఒక్క ఉమ్మడిప్రాజెక్టులు సాధించుకోలేక పోయాం. సాగరాల మరమ్మతులు కాగితాలకే పరిమితమయ్యాయి. మనం సాధించిందేమంటే కొన్ని స్కూళ్ళకు భవనాలు - కొన్ని ఇళ్ళ కాలనీలు ఏటాదుర్భిక్షం - మంచినీటికరవు - ఉపాధికోసం వలసలు.

— రామరాజు (సి. యస్. యస్.) పంపిన పత్రికలనుండి

.....♦.....

# కమ్ముతున్న ఎడారులు - ముంచుకొస్తున్న వరదలు

సైక్లోన్ వార్నింగ్ సెంటర్; విశాఖపట్టణం డైరెక్టర్ యం. సి. పంత్ ఉత్తరాంధ్ర, నీటి వనరులను నింపుకోడానికి తుఫానుల మీద ఆధారపడి ఉందని తెలిపారు. అక్టోబర్‌లో తుఫానుకు 13,500 మిలియన్ క్యూబిక్ మీటర్ల వర్షపాతం నవంబరులో 10,000 మిలియన్ క్యూబిక్ మీటర్ల వర్షపాతం వస్తుందని మామూలు వర్షాలవల్ల, కేవలం మూడవ వంతు వర్షపాతం మాత్రమే లభిస్తుందని వారి విశ్లేషణ. వారి అధ్యయనం ప్రకారం 1891 నుండి 1982 మధ్యలో ఉత్తరాంధ్రలో ఒకటి రెండు తుఫాన్లు ప్రతియేట వస్తూనే ఉన్నాయి. ఈ తుఫాన్లు లేకపోయినప్పుడు కరువు పరిస్థితులకు దారితీసిన సందర్భాలు ప్రదేశాలను వారు నమోదు చేయనున్నారు.

ఒరిస్సాలో 1951 నుండి వర్షపాతం తగ్గుతూ వస్తూందని ప్రొఫెసర్ రాధామోహన్ అంటున్నారు. వర్షపాతం తగ్గినప్పటికి వరద ప్రమాదానికి గురి అయ్యే ప్రదేశాలు 25 మిలియన్ల హెక్టార్ల నుండి 40 మిలియను హెక్టార్లకు పెరిగింది. వర్షపాతం తగ్గినప్పటికీ ముంపు ప్రమాదం పెరిగిన పరిస్థితులను పరిశీలిస్తూ - వరద ప్రమాదం పెరగడానికి కారణం అడవుల నరికివేతవల్ల మట్టికొట్టుకొని వచ్చి రిజర్వాయర్లు పూడికపడి, నీరు పొంగి పొరలి ప్రవహించడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. హీరాకుడ్ డామ్ రిజర్వాయర్‌లో మూడవ వంతు పూడిక పడిన వార్త వారి అభిప్రాయాన్ని బలపరుస్తుంది, గతంలో వలె వర్షాలు సమానంగా కురవకుండా అతివృష్టి, అనావృష్టిగా పడుతున్నాయి. దీనివల్ల ఒరిస్సాలో చాలా ప్రాంతాలు ఎడారులుగా మారుతాయని బొలంగిర్ జిల్లాలో 2,000 సంవత్సరానికి వర్షపాతం 500 మి మీ తగ్గిపోతుందని హీరాకుడ్ డామ్ నుండి వచ్చే పంట కాలువలకు అటూ ఇటూ తప్ప వరి పంట విషయం మరిచిపోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

టిట్లాఘర్, బాగుముండా, సింఘికేల, కోలన్, రాంపూర్. ఝూరియల్ ప్రాంతాలు ఎడారులుగా మారుతున్నాయని టిట్లాఘర్‌లో ఉష్ణోగ్రత 48° కు పెరిగిందని వారు చెప్పారు.

మనకున్న జనాభాకు పని చెప్పి నీటి వనరులను బాగుచేయాలని వర్షపాతం భూమిలోకి ఇంకి భూగర్భజలాలు చెట్టు చేమ పెరగడానికి సహకరించేలా గట్లు పోయాలని భూసార పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెట్లు విస్తారంగా పెంచాలని, తక్కువైన వర్షపాతానికి తగిన పంటలు మార్చుకోవాలని ఆయన సూచించారు.

# విజయనగరం జిల్లా షెడ్యూల్డు గ్రామాల్లో భూమి వివరాలు

ఆధారం : భూబదలాయింపు నిరోధ చట్టం 1959)
క్రింద విచారణ గూర్చిన వివరాలు.
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రిపోర్టు ది 31-7-1988.

జిల్లాలో మొత్తం షెడ్యూల్డు గ్రామాలు : 297.

| | సంఖ్య | విస్తీర్ణం. (ఎ.) |
|---|---|---|
| గిరిజనేతరుల ఆక్రమణలో ఉన్నట్లు గుర్తించిన కేసులు | 1006 | 6136.95 |
| విచారణ పూర్తిచేసిన కేసులు | 987 | 6118.41 |
| మిగిలినవి | 19 | 20.54 |
| గిరిజనునికి అనుకూలంగా ఇచ్చిన తీర్పులు | 808 | 5094.51 |
| గిరిజనుడికి భూమి అప్పజెప్పినది | 768 | 4814.14 |
| గిరిజనేతరుల నుండి స్వాధీనం చేసుకోలేకపోయిన కేసులు | 40 | 280.37 |

పెండింగ్‌లో ఉన్న కేసులు :

| | | |
|---|---|---|
| హైకోర్టులో | 3 | 50.35 |
| కలెక్టరు కోర్టులో | 2 | 45.15 |
| కమీషనర్ సర్వే సెటిల్మెంట్ కోర్టులో | 8 | 73.55 |
| డైరెక్టర్ ,, | 2 | 36.95 |
| గుమ్మలక్ష్మీపురం యం ఆర్ ఓ అమలు పరచవలసిన ఉత్తర్వులు | 23 | 49.22 |
| | 40 | 280.37 |

శ్రీకాకుళం జిల్లాలో :

| | రెగ్యులేషన్ 1/59 కింద | విస్తీర్ణం | రెగ్యులేషన్ 2/70 | విస్తీర్ణం | మొత్తం |
|---|---|---|---|---|---|
| పెండింగ్ కేసులు | | | | | |
| హైకోర్టులో | 6 | 136.19 | 1 | 16.96 | 153.15 |
| C M A | 5 | 58.08 | | | 58.08 |
| కమీషనర్ సర్వే సెటిల్ మెంట్ | | | 10 | 113.87 | 113.87 |
| డైరక్టర్ ,, | | | 18 | 159.49 | 159.49 |
| కలెక్టర్ రిమాండ్ చేసిన కేసులు | 19 | 20.54 | 6 | 120.50 | 141.04 |

అప్పుల క్రమబద్దీకరణ చట్టంకింద (1960) చేపట్టిన కేసులు (విజయనగరం జిల్లా)

| | కేసుల సంఖ్య | సొమ్ము |
|---|---|---|
| చేపట్టిన కేసులు | 1784 | రు. 4,04,010 |
| శిక్షించినవి | 327 | 1,50;296 |
| డిస్మిస్ చేసినవి | 1221 | 2.53,714 |
| **శ్రీకాకుళం జిల్లా :** | | |
| మొత్తం కేసులు | 1747 | 4‹32,351 |
| శిక్షించినవి | 210 | 49.996 |
| డిస్మిస్ చేసినవి | 1537 | 3,92,355 |

* * *

శ్రీకాకుళం పోరాటం తరువాత ఆ జిల్లాలో మొదటిసారిగా గిరిజన సహకార సంస్థను ఏర్పరచి ప్రభుత్వం కొంత మేలు చేయడానికి ప్రయత్నించింది. కాని అప్పుల ఫిర్యాదులను పరిష్కరించింది.

కాని భూసమస్యలు పట్టించుకోకుండా, తరువాత కాలంలో మండలాల ఏర్పాటులో గిరిజన గ్రామాలను చీలదీసి గిరిజనులను శాశ్వతంగా ప్రభుత్వం దగా చేసింది.

# ఎందుకీ మన్యప్రాంత చైతన్య యాత్ర

* సహజారణ్యాలకు ప్రతీకలైన సాల్ చెట్లు శ్రీకాకుళం, కోరాపుట్, పాపికొండలలో ఈనాడు కనబడవు.
* గోదావరి లోయ నుండి మామిడిచెట్లు వెదురు పొదలు త్వరితగతిన తరలిపోతున్నాయి.
* కోరాపుట్ జిల్లాలో పరిశ్రమలు పెరిగి 1970 - 80 మధ్య గిరిజనేతరుల జనాభా 30 శాతం పెరిగింది.

  అక్కడ అడవులు ఎడారులుగా మారుతున్నాయి. ఆకలి చావుల వార్తలు ప్రతిరోజు వినవస్తున్నాయి.
* హీరాకుద్, బలిమెల, మాచ్ ఖండ్, దిగువ సీలేరు, ఎగువ సీలేరుల కింద నిర్వాసితులైన గిరిజనులు పోడు వ్యవసాయం ముమ్మరం చేశారు.
* భూములు కోల్పోయినందువల్ల అటవీ ఫలసాయం తగ్గినందువల్ల కట్టెలు కొట్టడం, కూలీ పనులు గిరిజనులకు ప్రధాన జీవనాధారమైనాయి.
* అభివృద్ధి కోసం గిరిజన ప్రాంతా లంతటా కల్పించిన సౌకర్యాలు – అక్కడి సంపదను తరలించడంలో, గిరిజనులను దోచుకోవడంలో ఎక్కువ ఉపయోగ పడుతున్నాయి. గిరిజనులు శ్రీకాకుళం జిల్లాలో చింతపల్లి అడవులలో గోదావరి లోయలో దోపిడికి - అణచివేతకు వ్యతిరేకంగా వందల సంవత్సరాలుగా తిరగబడుతున్నారని ఈనాడు అందరికీ తెలుసు.
* ఎప్పుడు భారీ వర్షాలు పడినా - కొండచరియలు కూలిపడడం సాధారణ మైపోయింది. పూడిక పెరిగిన రిజర్వాయర్ల వల్ల డెల్టాకు వరద ప్రమాదం పెరిగింది.

  తుని నుండి గంజాం మధ్య ఎక్కడైనా జాతీయ రహదారిపైన ఒక్క క్షణం ఆగి చుట్టూ చూడండి.

  ఎదుట మట్టి పెళ్లలు విరిగి పడితేచాలు పడి దొర్లుకొచ్చే కొండరాళ్లు, నేల మీద చూస్తే పొలాలనిండా ఇసుకమేటలు.

  ఈ డెల్టా భవిష్యత్తుకు ప్రమాదం మూడిందని స్పష్టమౌతుంది.

ఎవరు దీనికి బాధ్యులు ప్రజలా? ప్రణాళికలా?

మనం వేసుకున్న సంక్షేమ పథకాల వైఫల్యం. అడవి నీటి వనరులను సరిగా ఉపయోగించుకోలేనందున ప్రకృతి వికటించడం;

మన వస్తు వ్యామోహాన్ని సొమ్ము చేసుకొనే పోటీలో సహజ వనరులను హద్దుమీరి దోచుకొనే విచ్చలవిడి వ్యాపారాలు.

## మరి ఏమిటి - ప్రస్తుతం ప్రభుత్వం ప్రజలు కోరుతున్న ప్రభుత్వం చేపట్టిన పరిష్కారాలు

1. గోదావరి, కృష్ణా డెల్టాలో నీటి పారుదల సౌకర్యాలకు మరమ్మత్తులు.
2. పోలవరంలో ఒక భారీ ఆనకట్ట, మరింత విద్యుచ్ఛక్తి —
   మరింత నీటి పారుదల సౌకర్యం —
3. చింతపల్లి అడవులలో అల్యూమినియం ఫ్యాక్టరీ.
4. పోడు వ్యవసాయం నుండి గిరిజనులను మళ్లించేందుకు అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి సంస్థ పదేళ్ల ఋణం.
5. మారుమూల గిరిజన ప్రాంతాలను కలుపుతూ ముమ్మర కార్యాచరణ ప్రణాళిక.
6. అంతరిస్తున్న అడవుల స్థానంలో మళ్ళీ మొక్కలు - భూసార పరిరక్షణ.

ఈ పరిష్కారాల గూర్చి ప్రజలేమనుకుంటున్నారు?

గడచిన 7 పంచవర్ష ప్రణాళికల్లో వాళ్ళ అనుభవా లేమిటి?

వాళ్ళ దృక్పథం - వాళ్ళ అవసరం - వాళ్ళ ఆశలు - వీటిని సంపాదించుకోవడంలో ఎదురయ్యే సవాళ్లు?

మన్య ప్రాంతంలో గిరిజనుల నుండి ఈ సమస్యలను గూర్చి మరింత వినాలని - ఈ పరిష్కారాల గూర్చి వాళ్లేమంటారో తెలుసుకోవాలని తెలియ జెప్పాలని—

ఈ ఏడు జిల్లాల కొండప్రాంతాలమధ్య; ఈ కొండప్రాంతాల వనరులమీద ఆధారపడిన డెల్టాలో పరస్పరం చైతన్యం కలిగించే ప్రయత్నం—

70 స్వచ్ఛంద సంస్థలు 7 జిల్లాలలో 1100 కి. మీ. 50 రోజులు జరిపే ఈ పాదయాత్ర.

—o—